# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 260 | ఆదివారం 15 -09 -2025 | పేజీలు : 12 | వెల-3




# తీరు మారాలి!

**నివేదికలు, లెక్కలు, సమీక్షలతోనే కలెక్టర్లు కుస్తీ**

**ప్రభుత్వ ఆదేశాలతో వారంలో ఎక్కువ టైం వీటికే**

**ప్రజాక్షేత్రంలో కనిపించని అభివృద్ధి ముద్ర**

**ఇంకా మిధ్యగానే భూ సమస్యల పరిష్కారం**

**క్షేత్రస్థాయి సిబ్బందికి దశ, దిశ కరువు**

**పల్లె ముఖమే చూడని జిల్లా బాస్‌లు ఎందరో**

**ప్రభుత్వం తీరు మారాలంటున్న నిపుణులు**


**ప్రజాక్షేత్రంలో మమేకం కావడంతో పాటు**

**పల్లెలు, పట్టణాల అభివృద్ధిపై దృష్టి అవసరం**

**నేడు, రేపు జిల్లా కలెక్టర్ల సమావేశం**

2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ పాలనాధిపతి అయితే... జిల్లాకు కలెక్టర్ సర్వోన్నతాధికారి. ముఖ్యమంత్రి రోజులో కనీసం నాలుగైదు సమావేశాలు-సమీక్షలు చేస్తున్నారు. వీలు చూసుకొని జిల్లాల పర్యటనలకు వెళ్లి నేరుగా ప్రజలను కలుస్తున్నారు. మరి 35-40 మండలాలుండే ఓ జిల్లా కలెక్టర్ పరిస్థితి ఎలా ఉందంటే.. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌లపై రోజువారీగా రివ్యూ మీటింగ్‌లు.. శాఖల వారీగా ప్రభుత్వానికి కలర్‌ఫుల్ పీపీటీలు, అభివ ృద్ధి లెక్కలు పంపించడం.. ఇంకా జీవీఏ లెక్కలు తయారు చేసి నివేదించడం.. జిల్లాలకు వీఐపీలు, ప్రభుత్వ పెద్దలు వస్తే వారికి ప్రొటోకాల్ చూడటం! దాదాపు చాలా జిల్లాల కలెక్టర్ల పరిస్థితి ఇంతే. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర శాఖల కార్యదర్శుల కార్యాలయాలకు నివేదికలు పంపించడమే వారికి ప్రధాన పనిగా ఉంటోంది. ప్రజాక్షేత్రంలోకి వెళ్లడం, సామాన్య, పేద ప్రజలతో మమేకం కావడం, పల్లెనిద్ర చేయడం, సంక్షేమ హాస్టళ్ల సందర్శన, గ్రామీణ ప్రగతిపై స్వీయపర్యవేక్షణ చేయడం అనేది చాలా మంది కలెక్టర్లకు సాధ్యపడటం లేదు. సమయం చాలడం లేదు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు కలెక్టరేట్ తప్ప పల్లెముఖం చూడని అధికారులు కూడా కొందరున్నారు. ఇలాగైతే ప్రజాజీవితంలో, గ్రామాలు, పట్టణాల అభివ ృద్ధిలో మార్పులు తీసుకొచ్చేదెలా? ప్రతిభావంతులైన కలెక్టర్ల పనితీరు ఎలా బయటకు వస్తుంది? ప్రజలతో మమేకం కాని కలెక్టర్లు, అధికారులతో అభివ ృద్ధి ఎలా పరుగులు తీస్తుంది?




**ఫీజు బకాయిలు చెల్లించాలని కళాశాలల సమ్మెబాట**

**నేటి నుంచి 21వ తేదీ వరకు తొలి దఫా మూసివేత**

**ఈలోగా చెల్లించకుంటే కళాశాలల నిరవధిక సమ్మె**

**నాలుగేళ్లుగా పేరుకుపోయిన రీయింబర్స్‌మెంట్ బిల్లులు**

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో రూ.570కోట్ల బకాయిలు**

**టోకెన్లు ఇచ్చినా విడుదల కాని నిధులు**

**పలుకుబడి ఉన్న కాలేజీ యాజమాన్యాలకే చెల్లింపులు**

**మనుగడ కష్టంగా మారిన చిన్న కాలేజీలు**

2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు ఆందోళనబాట పట్టడంతో విద్యార్థుల భవిష్యత్తుపై అయోమయం నెలకొన్నది. ఈనెల 15 సోమవారం నుంచి 21వ తేదీ వరకు మొదటిదఫాగా విద్యాసంస్థల బంద్ పాటించాలని ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో నిర?యించారు. ఈలోగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలిన ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. ఒక వేళ చెల్లించకుంటే 21వ తేదీ నుంచి నిరవధికంగా కళాశాలలను బంద్ పెట్టాలని నిర?యం తీసుకున్నది. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.సుందర్‌రాజుతోపాటు పలు ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

# సీఎం పేరు వాడేస్తున్నారు



**'పీఎం-సూర్యఘర్'లో కంపెనీల దొడ్డిదారి ప్రమోషన్**

**చంద్రబాబుతో పాటు లోకేశ్ పేరూ**

**ఎమ్మెల్యేలకు కంపెనీ ప్రతినిధుల ఫోన్లు**

**ఎమ్మెల్యేల ఆఫీసు నుంచి అంటూ లబ్ధిదారులకు**

**వంత పాడుతున్న కొందరు మెప్మా అధికారులు**

**పెద్దల రెఫరెన్స్ ఉందని తప్పుడు ప్రచారం**

2లో

# ఇక్కడా.. ఆకాశహర్మ్యాలు

**ప్రస్తుతం ఐదంతస్తులే..**

**18మీటర్లకే అనుమతి**

**ఇక ఏడంతస్తుల మేడలు..**


**అన్నీ హైరైజ్ భవనాలే**

**త్వరలో శాసనసభలో చర్చ**

**పట్టణాభివృద్ధికి దోహదం**

జిల్లాలోని పట్టణాల్లోభవనాల ఎత్తు పెరగనుంది.

2లో



# బాలికలు భారం కాదు.. ఆస్తి

**పిల్లల మధ్య లింగభేదాలు చూపించొద్దు**

**టీనేజర్లకు పోక్సో, ఇతర చట్టాలపై అవగాహన కల్పించాలి**

2లో






# బీజేపీలో జోష్

**రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ 'సారథ్యం యాత్ర' ముగింపు సభ సూపర్ సక్సెస్**

**హాజరైన జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు**

**రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్నదన్న నడ్డా**

**గ్రామీణ ప్రజలకు పార్టీని చేరువచేయాలని మాధవ్ పిలుపు**

**గత వైసీపీ పాలనపై బీజేపీ నేతల తీవ్ర విమర్శలు**

**పార్టీ శ్రేణులతో కిటకిటలాడిన రైల్వే మైదానం**

వివరాలు 12 లో

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... స్వయంగా రంగంలోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి



**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం**

12 లో

**కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలకు ఆదేశం**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన**

**అభ్యర్థి ఎంపికను ఏఐసీసీ చూసుకుంటుందని స్పష్టం చేసిన సీఎం**

**బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం**

**సమావేశంలో పాల్గొన్న మంత్రులు, పీసీసీ చీఫ్, ముఖ్య నేతలు**

జూబ్లీహిల్స్‌అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిషా'త్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, పార్టీ గెలుపు వ్యూహాలపై ద ృష్టి సారించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

# కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ కు వంతపాడింది: ప్రధాని మోదీ

**కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ప్రధాని మోదీ**

**జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి పాకిస్థాన్‌కు మద్దతిచ్చిందన్న ప్రధాని**

**ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని ఆరోపణ**

12 లో

**అసోంలో చొరబాటుదారులకు ఆ పార్టీయే రక్షణ కల్పించిందని విమర్శ**



కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ భద్రతను పణంగా పెట్టి, జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసి కాంగ్రెస్

# తీరు మారాలి!

ఆశించిన ఫలితాలు ఎలా వస్తాయి? ఇన్ని ప్రశ్నల నేప?థ్యంలో కూటమి సర్కారు నాలుగో విడత కలెక్టర్ల సమావేశాలను సోమవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహించేందుకు సన్నద్ధమైంది.

**ముఖ్యమంత్రి ఆదేశించినా..** గత సమావేశంలో కలెక్టర్లకు ప్రభుత్వం ఇచ్చిన టాస్క్‌లు, వాటి ఫలితాలపై చర్చతో పాటు రానున్న రోజుల్లో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తాజా సమావేశంలో చర్చించనున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన మూడు కలెక్టర్ల సమావేశాల్లో ముఖ్యమంత్రిచంద్రబాబు అనేక ఆదేశాలు ఇచ్చారు. పలు కీలక నిర?యాలు తీసుకొని వాటిని అమలు చేయాలని ఆదేశించారు. అందులో అత్యంత కీలకమైనవే అమలు కాలేదు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపడానికి ప్రధాన కారణాల్లో భూ సమస్య ఒకటి. రీ సర్వే సంబంధిత సమస్యలు రావడం, పాస్‌పుస్తకాలపై జగన్ బొమ్మలేసి తప్పులతడక సమాచారం ఇవ్వడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రభుత్వం మారి 15 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కారం కాలేదు. రైతులకు రాష్ట్ర అధికార చిహ్నంతో కూడిన పాస్‌పుస్తకాలు అందలేదు. భూమి కొలతల సమస్యలు తీరలేదు. సర్వే, సబ్‌డివిజన్ సమస్యలేవీ పరిష్కారం కాలేదు. ఈ విషయాలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటన చేసి, రైతులను కలిసి మాట్లాడిన సందరాలే మచ్చుకు ఒక్కటి కూడా లేవు. భూ అక్రమాలపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం తొలి సమావేశంలోనే ఆదేశించారు. రెండో సమావేశంలో మరోసారి గుర్తుచేశారు. ప్రస్తుతం నాలుగో సమావేశం జరగబోతోంది. అయినా ఈ విషయంలో ఇటు రెవెన్యూ, అటు ప్రభుత్వంలో ఇసుమంతైనా కదలిక లేదు.

**నివేదికలు, గణాంకాలతో కుస్తీలు** ముఖ్యమంత్రి, ఆయన కార్యాలయం, ప్రభుత్వ విభాగాలు కలెక్టర్ల నుంచి ఇబ్బడిముబ్బడిగా నివేదికలు కోరుతున్నారు. వీటిని తయారు చేయించే పనిలో కలెక్టర్లు, అధికారులు నిమగ్నమైపోతున్నారు. ప్రభుత్వం దృష్టికి ఏదైనా సమస్య వచ్చిందంటే చాలు వెంటనే కలెక్టర్ నుంచి నివేదిక కోరుతున్నారు. ఆ నివేదిక రూపొందించడం కోసం కలెక్టర్లు తమ జిల్లా పరిధిలోని అధికారులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు ఇదే అంశంపై సంబంధిత విభాగం కార్యదర్శి లేదా విభాగాధిపతి తమకు మరో నివేదిక పంపించాలని కలెక్టర్లను కోరుతున్నారు. అటు ప్రభుత్వానికి, ఇటు సంబంధిత విభాగానికి కలర్ ఫుల్ రిపోర్టు పంపగానే.. ప్రభుత్వం మరి కొన్ని అంశాలపై నివేదికలు కోరుతోంది. దీంతో కలెక్టర్లు వాటిపైనే చాలావరకు దృష్టి కేంద్రీకరించాల్సి వస్తోంది. ఇలా వారంలో ఏడు రోజులూ నివేదికలు, గణాంకాలతో కుస్తీలు పట్టడంతోనే కలెక్టర్లకు సరిపోతోంది. కలెక్టర్లు కోరిన డేటా ఇవ్వడం, నివేదికలు తయారు చేసి అందించడంలోనే జిల్లా స్థాయి అధికారుల పుణ్యకాలం గడిచిపోతుంది. ఇక వారు గ్రామ, పట్టణ ప్రాంతాల సందర్శనకు వెళ్లడం, అక్కడి ప్రజలతో మమేకమవడం, స్థానిక సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపడం అనేది ఓ మిథ్యగానే ఉంటోంది. ఓ జిల్లా కలెక్టర్ సమయం చూసుకొని ఏదో ఒక పల్లెకు రాత్రి నిద్రకు వెళ్లి, అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారా అంటే.. లేదనే సమాధానం వస్తోంది. నిజానికి జీవీఏ లెక్కలు అనేవి రొటీన్‌గా తయారయ్యేవి. ఆ లెక్కలే గ్రామాలు, పట్టణాల అభివృద్ధిని సూ చించలేవు. పేదరిక నిర్మూలన, సంక్షేమం, గ్రామ, పట్టణ ఆర్థిక, సామాజిక అభివృద్ధి అసలైన కొలమానాలు. కానీ ప్రభుత్వం జీవీఏ లెక్కలపైనే ఎక్కువ ఫోకస్ పెడుతోంది. దీంతో కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు వీటిపైనే దృష్టిపెడుతున్నారు. వాస్తవానికి జిల్లాకు కలెక్టర్ సర్వోన్నతాధికారి. ప్రభుత్వానికి జవాబుదారీగా ఉంటూనే సొంతంగా ఆలోచించి పనిచేయగలగాలి. కానీ ప్రభుత్వం నుం చి వస్తున్న ఒత్తిళ్లు, నివేదికల టార్గెట్‌లు కొందరు కలెక్టర్లకు శక్తికి మించిన భారంగా ఉంటోంది. రోజులో ఎక్కువ సమయం దీనికే కేటాయించాల్సి వస్తో ంది. దీంతో జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బందికి దశ, దిశ చేయలేకపోతున్నారని ఓ సీనియర్ ఐఏఎస్ అభిప్రాయపడ్డారు.

**కలెక్టర్లు ప్రజల్లోకి వెళ్లాలి** కలెక్టర్లు ఎక్కువగా ప్రజాక్షేత్రంలో ఉండాలి. ప్రజల దగ్గరకు వెళ్లి, వారితో కలిసి పనిచేయాలి. ఆఫీసులకు తక్కువగా పరిమితం కావాలి. నిజమైన సమీక్షలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధిని రియల్‌టైమ్‌లో చూపించాలి. అంతేకానీ నిరంతరం మారే జీవీఏ లెక్కల ఆధారంగా నివేదికలతో కుస్తీ పట్లు పట్టమని చెప్పరాదు. అలాంటి వాటిపై దృష్టి పెట్టి విలువైన సమయాన్ని వృథా చేయరాదు. పల్లెలు, పట్టణాల సందర్శన, ప్రజలతో మమేకం కావడం, ప్రజా సమస్యల పరిష్కారం, పల్లెనిద్ర, సంక్షేమ హాస్టళ్ల సందర్శన వంటి వాటిపై కలెక్టర్లకు టాస్క్‌లు ఇవ్వాలి. అభివృద్ధిలో స్పష్టమైన టార్గెట్‌లు ఇవ్వాలి. తనను కలెక్టర్ గమనిస్తున్నారని గ్రామ, మండల స్థాయి అధికారికి భయం ఉండాలి. అలాగే, తనను ప్రభుత్వం వాచ్ చేస్తోందని కలెక్టర్‌కు భయం ఉండాలి. కొందరు కలెక్టర్లు సూపర్ బాస్‌లుగా, తాము జిల్లాకు సీఎం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

**– మానవ వనరుల అభివృద్ధి సంస్థ**

**రిటైర్డ్ అధికారి సుబ్బారావు ఇదీ సమావేశం షెడ్యూల్**

సోమవారం ఉదయం 10 గంటలకు సచివాలయంలో కలెక్టర్ల సమావేశం ప్రారంభం కానుంది. ఈసారి 12 మంది కొత్త కలెక్టర్లు సమావేశాలకు రాబోతున్నారు. సీసీఎల్‌ఏ జి.జయలక్ష్మి తొలిమాటతో సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడనున్నారు. కలెక్టర్లను ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడనున్నారు. అనంతరం సీఎంచంద్రబాబు కలెక్టర్లకు ప్రభుత్వ ప్రాధాన్యతలపై దిశానిర్దేశం చేయనున్నారు.

**ఏడుగురు నోడల్ అధికారులు**

కలెక్టర్ల సమావేశం నిర్వహణ కోసం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ముఖ్యకార్యదర్శి ర్యాంకు అధికారులు ఏడుగురిని అంశాల వారీగా నోడల్ అధికారులుగా నియమించారు. జీఎస్‌డీపీకి ఆర్థికశాఖ అధికారి పీయూష్ కుమార్, సంక్షేమం, సాధికారతకు ఎంఎంనాయక్, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలకు ఎంటీ కృష?బాబు, స్వఛ్ఛభారత్, సర్క్యులర్ ఎకనామీకి శశిభూషణ్‌కుమార్, హెచ్‌ఆర్‌డీ, హెల్త్ సెక్టార్‌కు సౌరభ్‌గౌర్, ఐటీ సర్వీసెసకు కాటమనేని భాస్కర్, ఆదాయార్జన శాఖలకు జి.జయలక్ష్మి నోడల్ అధికారులుగా వ్యవహరించనున్నారు. నోడల్ విభాగాలు, అధికా రుల నియామకం ద్వారా కలెక్టర్ల సమావేశంలో తక్కువ సమయంలో ఎక్కువ చర్చ జరిగేలా తొలిసారిగా నోడల్ విధానం తీసుకొచ్చారు. సగటున గ్రూప్‌లోని ఒక్కో శాఖ తన కార్యకలాపాల పై 5 స్లైడ్‌లకు మించని పీపీటీని ప్రదర్శించాల్సి ఉంటుంది. తద్వారా ప్రజెంటేషన్‌ల పేరిట కాలయాపన తగ్గించాలన్నది అసలు లక్ష్యంగా ఉంది.

**జీఎస్‌డీపీతో చర్చ ఆరంభం** తొలిరోజు సమావేశంలో సీఎం ప్రసంగం తర్వాత ఆర్థిక అంశాలపై చర్చ జరగనుంది. ఆర్థి క శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ రా ష్ట్ర, జాతీయ స్థూల ఉత్పత్తి, ప్రైమరీ, సెకండరీ సెక్టార్, సర్వీసెస్ వంటి కీలక రంగాలపై ప్రజెంటేషన్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2:30 గంటలకు సంక్షేమం, సాధికారతపై చర్చ జరగనుంది.

సాయంత్రం 4:15 గంటలకు లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ జరగనుంది. 5:45 గంటలకు స్వఛ్ఛభారత్, సర్క్యులర్ ఎకాన మీపై అధికారులు ప్రజెంటేషన్‌లు ఇవ్వనున్నారు.

# బాలికలు భారం కాదు.. ఆస్తి

బాలికలు భారమనే ఆలోచన నుంచి తల్లిదండ్రులు బయటకు రావాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ అన్నారు. ఆడపిల్లలు భారం కాదని, వారు మన ఆస్తి అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల బాగోగులు చూసుకునే విషయంలో మగపిల్లల కంటే ఆడపిల్లలే మరింత మెరుగ్గా ఉన్నారని తెలిపారు. పిల్లల మధ్య తల్లిదండ్రులు ఎలాంటి లింగభేదాన్ని చూపించకుండా సమానత్వం చూపించాలని, ఆడ, మగ సమానమనే భావన ఉండాలని అన్నారు. బాలికల సంరక్షణకు సంబంధించిన చట్టాలపై టీనేజ్ యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. పోక్సో, ఇతర చట్టాలపై అవగాహన లేక యుక్త వయసులో చేసిన తప్పులకు వారు భవిష్యత్ కోల్పోతున్నారని చెప్పారు. విజయవాడ తమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా బాలికల సంరక్షణ అంశంపై రాష్ట్రంలోని వివిధ రంగాల భాగస్వాములతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ(జేజేసీ) ఆదివారం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించింది. జస్టిస్ ఠాకూర్ ముఖ్య అతి?థిగా హాజరయ్యారు. ముందుగా ఆయన, ప్రత్యేక అతిథిగా హాజరైన జస్టిస్ రేవతి మోహితి దరే, జేజేసీ ఛైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హరీ, సభ్యులు జస్టిస్ వి.సుజాత, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ కిరణ్మయి మండవ, జస్టిస్ చల్లా గుణరంజన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అంతకుముందు బెథనీ చిల్డ్రన్ హోమ్ బాలికలు సీజే, జస్టిస్ రేవతి మోహితి దరే, జేజేసీ ఛైర్మన్, సభ్యులకు మొక్కలు బహూకరించారు. ఈ సందరరేగా సీజే మాట్లాడారు. 'రాష్ట్రంలో బాలికలు, బాలుర అక్షరాస్యత విషయంలో వ్యత్యాసం కొనసాగుతోంది. గణాంకాలు పరిశీలిస్తే బాలుర అక్షరాస్యత 73 శాతం ఉంటే, బాలికలది 59 శాతంగానే ఉంది. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలతో జూనియర్ సివిల్ జడ్జి నియామకాల్లో ఇటీవల మహిళా న్యాయాధికారుల సంఖ్య పెరిగింది. ఆడబిడ్డ భారం కాదు.. ఆస్తి అని తల్లిదండ్రులు గుర్తించిన కారణంగానే ఈ మార్పు సాధ్యమైంది. క్రైం బ్యూరో రిపోర్ట్‌ను పరిశీలిస్తే.. కుటుంబ సభ్యులకు బాగా సన్నిహితంగా మెలిగేవారే బాలికలపై అకృత్యాలకు పాల్పడుతున్నారని స్పష్టమవుతోంది. బయటివారి నుంచే కాకుండా వక్ర బుద్ధితో ఉన్న సన్నిహితుల నుంచీ వారిని కాపాడుకోవలసిన అవసరం ఉంది' అని తెలిపారు. చిన్నారుల రక్షణ విషయంలో ఉన్న టోల్ ఫ్రీ నంబర్ 1098 పనితీరును ఆయన ప్రశంసించారు. సదస్సులో పలువురు న్యాయమూర్తులు, న్యాయాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# సీఎం పేరు వాడేస్తున్నారు

'మేం ఇంటిపై సోలార్ ప్యానళ్లు పెడతాం. అత్యంత నాణ్యమైన, వైవిధ్యమైన సోలార్ ప్యానల్ మాది. పీఎం-సూర్యఘర్ కింద మా కంపెనీ ప్యానల్‌నే తీసుకోండి'.. అంటూ ఓ కంపెనీ ప్రచారం చేస్తే ఎలా ఉంటుంది? బహుశా ఆ కంపెనీని ఎవరూ పట్టించుకోకపోవచ్చు! అదే.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, మరో ఇద్దరు సీనియర్ మంత్రుల అండదండలున్నాయని, వారి ఆశీస్సులతోనే పీఎం-సూర్యఘర్ ప్రాజెక్టు చేస్తున్నామని ప్రచారం చేస్తే.. ఆ కంపెనీ సోలార్ ప్యానళ్లకు మంచి డిమాండ్ ఉంటుంది. ఊరువాడా వాటినే తీసుకుంటారు. సోలార్ ప్యానళ్ల వ్యాపారం కోసం కొన్ని ప్రైవేటు కంపెనీలు ఇదే చేస్తున్నాయి. ఏకంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పేర్లను వాడుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రెఫరెన్స్‌తో వచ్చామని, మంత్రి లోకేశ్ ఆశీస్సులు ఉన్నాయని చెప్పుకొంటున్నాయి. తమ కంపెనీ ప్రమోషన్ కోసం చంద్రబాబు, లోకేశ్ పేర్లు చెప్పి ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యేల పేరు వాడుకుని లబ్ధిదారులకు ఫోన్లు చేస్తున్నారు. ఇందుకు కొందరు అధికారులు కూడా సహకరిస్తున్నారు. మెప్మా అధికారులు వీడియో కానరేన్స్, టెలికానరేన్స్, వాట్సాప్ గ్రూపుల ద్వారా కంపెనీలను ప్రమోట్ చేస్తున్నారు. అందులో ఎల్విన్ ఇండస్ట్రీస్ అనే కంపెనీ కూడా ఉంది. గతంలో ఈ కంపెనీకి ప్రచార బాధ్యతలు మాత్రమే ఇచ్చామని నెడ్ క్యాప్ ఎండీ చెప్పగా.. తాము ఎవరినీ ప్రమోట్ చేయడం లేదని మెప్మా మిషన్ డైరెక్టర్ ప్రకటించారు. 'ఆంధ్రజ్యోతి' నిరాధార వార్తలు రాసిందని అక్కసు వెళ్లగక్కారు తప్ప నిజాలను దాచలేకపోయారు. ఇప్పుడు పక్కా ప్రణాళికతో ఎల్విన్ కంపెనీకి నియోజకవర్గాల వారీగా సోలార్ ప్యానల్ బిజినెస్ కల్పించేందుకు మెప్మా అధికారులు అష్టకష్టాలు పడుతున్నారు.

**ప్రైవేటు కంపెనీకి కొమ్ము** దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజల ఇళ్లపై సోలార్ విద్యుదుత్పత్తి సాధనాలు ఏర్పాటు చేసేందుకు కేంద్రం పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీమ్‌ను ప్రవేశపెట్టింది. దీని కింద రాష్ట్రంలో 17.50 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని కేంద్రం టార్గెట్ పెట్టింది. ఈ స్కీమ్‌పై నెడ్‌క్యాపతో పాటు మెప్మా వంటి ప్రభుత్వ సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. ప్రజలు స్వఛ్ఛందంగా ముందుకొచ్చి సోలార్ విద్యుదుత్పత్తి ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడమే వీరి పని. అంతే తప్ప ఫలానా కంపెనీ సోలార్ ప్యానళ్లు తీసుకోండని ప్రచారం చేయకూడదు. కానీ అధికారులు జిల్లా స్థాయిలో అదే పనిచేస్తున్నారు. ఎల్విన్ గ్రూప్‌ను ఊరూవాడా ప్రమోట్ చేస్తున్నారు. ఆ కంపెనీతో కలిసి పనిచేయాలని నెడ్‌క్యాప్ ఆగస్టు 28న మెప్మాకు లేఖ రాసింది. ఈ లేఖ ఆధారంగా ముందుకు వెళ్లాలని కోట్ చేస్తూ మెప్మా డైరెక్టర్ 30వ తేదీన జిల్లా పీడీలకు లేఖలు రాశారు. ఈ విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చిన తర్వాత మెప్మా డైరెక్టర్ ఈ నెల 6న మరో లేఖ విడుదల చేశారు. పీఎం-సూర్యఘర్ ప్రచారమే చేయాలని, మహిళలకు ఈ స్కీమ్ ప్రయోజనాలే వివరించాలని పేర్కొన్నారు. కానీ ఆచరణలో జరుగుతున్నది వేరు. ఆగస్టు 30న జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లకు మెప్మా నుంచి వె ళ్లిన లేఖను వెనక్కి తీసుకోలేదు. ఈ లేఖను పరిగణనలోకి తీసుకోవద్దన్న ఎలాంటి ఆదేశాలూ జిల్లాలకు వెళ్లలేదు.

**బాబు, లోకేశ్ పేర్లు చెప్పి..** కోస్తాంధ్రలో ప్రమోషన్ కోసం కొన్ని ప్రైవేటు కంపెనీలు తమకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రెఫరెన్స్ ఉందని చెప్పుకొంటున్నాయి. పీఎం-సూర్యఘర్ స్కీమ్‌లో జరుగుతున్న గూడుపుఠాణిపై ఈ నెల 6, 7 తేదీల్లో 'ఆంధ్రజ్యోతి' వార్తలను ప్రచురించింది. ఎల్విన్ అనే ఓ ప్రైవేటు సంస్థతో కలిసి పనిచేయాలన్న ఆయా విభాగాల ఉత్తర్వులను వెలుగులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ పెద్దలు స్పందించి రెండు శాఖల నుంచి వాస్తవిక నివేదికలు తెప్పించుకున్నారు. ఆ రెండు విభాగాలు తమ తప్పేమీలేదని తప్పించుకున్నాయి. దీంతో ఎలాగైనా ఆ కంపెనికీ మేలు చేయాలనుకున్న అధికారులు కొందరు మరో మాస్టర్ ప్లాన్ వేశారు. నేరుగా జిల్లాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలతో ఆ కంపెనీ ప్రతినిధితో భేటీలు ఏర్పాటు చేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రెఫరెన్స్‌తో వచ్చారని, కంపెనీకి మంత్రి లోకేశ్ ఆశీస్సులు ఉన్నాయని అధికారులే పరిచయ కార్యక్రమం చేస్తున్నారు. పెద్దల రెఫరెన్స్ ఉందనడంతో ఎమ్మెల్యేలు సైతం మిన్నకుండిపోతున్నారు. ఆ కంపెనీకే సహకరిస్తామని చెబుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు గురించి అవగాహన ఉన్న కొందరు ఎమ్మెల్యేలు ఓ ముఖ్య అధికారికి ఫోన్ చేసి ఇది నిజమేనా? పెద్ద సార్ ఈ కంపెనీకి రెఫరెన్స్ ఇస్తున్నారా? అని ఆరా తీస్తున్నారు. ఆ అధికారి కూడా అవుననే వారికి చెబుతున్నట్లు తెలిసింది. నిజానికి ఈ ముఖ్య అధికారి అండతోనే అధికారులు ప్రైవేటు కంపెనీకి వత్తాసు పలుకున్నారని తెలిసింది.

**ఎమ్మెల్యే ఆఫీసుల నుంచి ఫోన్లు** గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, నెల్లూరు జిల్లాల పరిధిలో లబ్ధిదారులను ప్రసన్నం చేసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యేల ఆఫీసుల నుంచి ఫోన్లు చేసినట్లు తెలిసింది. కంపెనీల ప్రతినిధులకు కొందరు అధికారులు కూడా సహకరిస్తున్నారు. "ఎమ్మెల్యే ఆఫీసు నుంచి మాట్లాడుతున్నాం. ఆ కంపెనీ సోలార్ ప్యానళ్లు తీసుకోండి. ఎమ్మెల్యేగారు అందరికీ చెప్పమన్నారు" అంటూ లబ్ధిదారులను ఓ కంపెనీకి అనుకూలంగా మారుస్తున్నట్లుగా ఫిర్యాదులు అందాయి. పల్నాడుకు చెందిన ఓ కీలక నేతతో సీనియర్ మంత్రి ఆఫీసు నుంచి ఫోన్ చేస్తున్నట్లుగా మాట్లాడారు. కంపెనీల ప్రతినిధులు తాము ఎమ్మెల్యే ఆఫీసు నుంచి ఫోన్లు చేస్తున్నామని లబ్ధిదారులు నమ్మేలా ప్రమోషన్ చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో ఓ వ్యక్తి ఫోన్ చేస్తే, ఎమ్మెల్యే ఆఫీసు నుంచి వచ్చినట్లుగా ట్రూ కాలర్‌లో చూపిస్తోందని ఫిర్యాదుదారులు చెబుతున్నారు.

# ఇక్కడా.. ఆకాశహర్మ్యాలు

అవసరమైతే ఎత్తు పెంచుకునేలా, కొత్తవి మరింత ఎత్తులో నిర్మించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించనుంది. రాష్ట్రంలో భవనాల గరిష' ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్ల పెంచనున్నట్లు రాష్ట్ర హౌసింగ్, ఐ అండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి ఇటీవల ప్రకటించారు. దీనిపై అసెంబ్లీలో ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వ నిర?యంతో పెరుగుతున్న జనాభా అవసరాలు, పట్టణాభివృద్ధి దృష్ట్యా ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఇక అపార్ట్‌మెంట్లు.. ఆకాశహర్మ్యాలు కానున్నాయి.

**ఐదు కాదు.. ఏడంతస్తులు** విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాల్లో ఇప్పటికే ఆకాశహర్మ్యాలు నిర్మించారు. 150 మీటర్ల ఎత్తు వరకూ అనుమతి ఇస్తున్నారు. 35నుంచి 40 అంతస్తులు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. మన ప్రాంతాల్లో అంత ఎత్తులో భవనాలు నిర్మించడానికి అనుమతులు లేవు. సాధారణ అపార్ట్‌మెంట్లను ఐదంతస్తుల వరకే పరిమితం చేశారు. అంటే 18మీటర్ల కంటే ఎత్తుదాటి అపార్టుమెంట్లు, ఇతర భవనాలు నిర్మించకూడదు. 18 మీటర్ల ఎత్తు దాటితే వాటిని హైరైజ్డ్ భవనాలు కింద పరిగణిస్తారు. వాటి నిబంధనలను కూటమి ప్రభుత్వం ఈ నిబంధన సడలించనుంది. సాధారణ అపార్ట్‌మెంట్ల ఎత్తు 24 మీటర్ల వరకూ పెంచనుంది. సాధారణ అపార్ట్‌మెంట్లను ఏడంతస్తుల వరకూ నిర్మించుకునే అవకాశం కల్పించనుంది. ఈ మేరకు త్వరలో ఉత్తర్వులు విడుదల చేయనుంది. భూమి విలువ పెరగడం వల్ల హైరైజ్డ్ భవన నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. దీంతో తక్కువ భూమిలో ఎక్కువ మంది నివసించే అపార్టుమెంట్ కల్చర్ మరింత పెరగనుంది. ఇంతవరకు సుమారు 400 గజాల్లో నాలుగంతస్తులు, 600గజాల్లో ఐదంతస్తులు కట్టుకునేందుకు అనుమతి ఉంది. భవనాల ఎత్తును 24 మీటర్లకు పెంచడం వల్ల ఏడంతస్తులు కట్టుకోవచ్చు. స్థలం ఎక్కువ ఉంటే హైరైజ్డ్ భవనాలు నిర్మించుకోవచ్చు. హైరైజ్డ్ నిర్మాణాలకు అదనంగా సిటీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలు, రేలా అనుమతులతోపాటు ఎయిర్‌పోర్టు, ఫైర్ డిపార్ట్‌మెంట్ల అనుమతులు తీసుకోవాలి.

**కీలక మలుపు...** భవనాల గరిష' ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచే నిర?యం.. రాష్ట్ర పట్టణాభివృద్ధిలో కీలక మలుపుగా భావించవచ్చు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం కార్పొరేషన్‌తోపాటు ఇచ్ఛాపురం, పలాస కాశీబుగ్గ, ఆమదాలవలస, పాలకొండ, రాజాం మునిసిపాల్టీలు ఉన్నాయి. తాజా నిర?యంతో పట్టణాల్లో మౌలిక వసతుల విస్తరణతో పాటు నివాస, వాణిజ్య అవసరాలకు సమతుల్యత కలుగుతుంది. బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన వెంటనే రాష్ట్రనిర్మాణ రంగం కొత్త దిశగా పయనించే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.

శ్రీకాకుళం నగరంలో ఇప్పటివరకు ఐదంతస్తుల భవనాలే ఎక్కువగా నిర్మించారు. ఇకపై ఏడంతస్తుల భవనాలు వచ్చే అవకాశాలున్నాయి. ఎత్తు మార్పు నిర?యం వల్ల కార్పొరేషన్‌తోపాటు.. మునిసిపాలిటీల్లో పట్టణ ప్రణాళికలో మార్పులు తప్పనిసరి కానున్నాయి. భవన సముదాయాల ఎత్తు పెరగనుండడంతో ట్రాఫిక్, పార్కింగ్‌తోపాటు నీరు, విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల పెంపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కొత్త ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

# 'ఫీ' ఫైర్!

**రూ.570కోట్ల బకాయిలు** ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ ప్రైవేటు కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెద్ద ఎత్తున పేరుకుపోతున్నాయి. ప్రైవేటు యాజమాన్యాల కింద నడుస్తున్న ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, బీఈడీ, ఎంఈడీ, డిగ్రీ, జూనియర్ కాలేజీలకు స్కాలర్‌షిప్పులతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. సంక్షేమ శాఖలు రీయింబర్స్‌మెంట్ బిల్లులను ఎప్పటికప్పుడు తయారు చేసి ట్రెజరీలకు సమర్పిస్తున్నాయి. ట్రెజరీల్లో చెల్లింపుల కోసం ఆర్థిక శాఖ సైతం టోకెన్లు జారీ చేసినా ప్రయోజనం లేకుం డా పోతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన బకాయిలు రూ.570కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ మొత్తంలో 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి రూ.170కోట్లు, 2023-24కు సంబంధించి రూ.170కోట్లు, 2024-25 సంవత్సరం బకాయిలు రూ.170కోట్లు, 2025-26 విద్యా సంవత్సరం మార్చితో ముగియనున్నది. ఈ బకాయిలు కూడా కలుపుకుంటే మొత్తం బకాయిలు రూ.680 కోట్లకు చేరుకుంటుంది. ట్రెజరీలో బిల్లులు చెల్లించిన తర్వాత బకాయిలు చెల్లించడానికి టోకెనుగా ఇచ్చిన మొత్తం రూ.50 కోట్ల వరకు ఉన్నాయి. ఎక్కువ మొత్తం బకాయిలు హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని కాలేజీలకు రావలసినవే. సుమారు లక్షమంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్నారు. వీరిలో 50శాతం మంది బీసీ విద్యార్థులే కావడం గమనార్హం. ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతానికి చెందినవారు. ఎప్పుడో 2019 సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు.. అది కూడా కొద్ది మొత్తం ఇటీవలే విడుదలయ్యాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం ఫీజు కడుతుందికదా అన్న ధీమాతో ప్రైవేటు కళాశాలల్లో చేరిన పేద విద్యార్థుల కష్టాలు ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేయవచ్చు. కష్టపడి చదువు పూర్తిచేసినా ఫీజు కట్టనందుకు కళాశాలల నుంచి ఫైనల్ సర్టిఫికెట్లు పొందలేని దౌర్భాగ్య స్థితివారిది.

**మూడేళ్ల నుంచి..** ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజుల చెల్లింపు ఇప్పటి వరకు జరగలేదు. మార్చివస్తే 2025-26 విద్యా సంవత్సరం బకాయిలు కూడా తోడవుతాయి. ఒక్కో కాలేజీకి విద్యార్థుల సంఖ్యను బట్టి గరిష్టంగా రూ.10కోట్ల నుంచి రూ.25కోట్ల వరకు బకాయిలు రావలసి ఉంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 397 ఉన్నత విద్యా కళాశాలలు ఉన్నాయి. 8 ఇంజనీరింగ్ కాలేజీలు, 24 ఫార్మసీ కాలేజీలు, 8 నర్సింగ్ కాలేజీలు, 20 బీఈడీ కాలేజీలు, మూడు అగ్రికల్చరల్ కాలేజీలు, 2 హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలు, 332, ఇంటర్, డిగ్రీ కాలేజీలు నడుస్తున్నాయి. ఒక్క హనుమకొండ జిల్లాలోనే 282 కాలేజీలు ఉన్నాయి. వీటిలో ఇంజనీరింగ్ కళాశాలల రీయింబర్స్‌మెంట్ ఫీజు రూ.35వేలు. మిగతావాటివి రూ.25వేల లోపే. ఒకప్పుడు 27 ఇంజనీరింగ్ కాలేజీలు ఉండేవి. నిర్వహణ భారం వల్ల వీటిలో చాలా వరకు మూతపడ్డాయి.

**టోకెన్లు ఇచ్చినా..** ఫీజు రీయింబర్స్ బకాయిల బిల్లుల దరఖాస్తులను ఆయా ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల్లో ఎప్పటికప్పుడు సమర్పిస్తున్నాయి. వీటికి ఆ కార్యాలయాలు టోకెన్లయితే ఇస్తున్నారు కానీ.. చెల్లింపులు జరగడం లేదని కళాశాలల నిర్వాహకులు వాపోతున్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన దరఖాస్తులను గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలల్లోనే సమర్పించారు. వీటికి టోకెన్లు ఇవ్వగానే ఇక చెల్లింపులు జరుగుతాయని కళాశాలల యజమానులు ఆశపడ్డారు. కానీ ఇప్పటి వరకు ఒక్కపైసా కూడా ఇవ్వకపోవడంతో వారు నిరాశకు లోనవుతున్నారు. నిధుల ఫ్రీజింగ్ వల్ల ప్రతీనెల ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ నిధులను మాత్రమే పరిష్కరిస్తున్నామని, మిగతా ఎలాంటి బిల్లులకు ఆమోదం లభించడం లేదని సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు. మూడేళ్లుగా ఫీజులు విడుదల కాకపోవడంతో కళాశాలలను నడపడం కష్టంగా ఉందని యజమాన్యాలు వాపోతున్నాయి.

**సర్టిఫికెట్లు ఇవ్వక..** ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో యజమాన్యాలు చదువు పూర్తిచేసిన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. పైచదువుల కోసం వేరే కాలేజీలో ప్రవేశం తీసుకోవాలనుకుంటున్న విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు లేక నష్టపోతున్నారు. దీనితో మరోదారి లేక పేద, మధ్య తరగతి విద్యార్థులు అప్పులు చేసి ఫీజు బకాయిలు చెల్లించి సర్టిఫికెట్లను తీసుకోవలసి వస్తోంది.

**పలుకుబడి ఉంటేనే..** అధికార పార్టీ అండదండలు, పలుకుబడి ఉన్న ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మాత్రం వెంట వెంటనే చెల్లింపులు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. పేరున్న విద్యాసంస్థల యాజమాన్యాలు తమ పలుకుబడిని ఉపయోగించి, ప్రభుత్వం నుంచి ఒత్తిడి తెచ్చి ఎలాగోలా బకాయిలను క్లియర్ చేయించుకుంటున్నాయి. కానీ పలుకుబడి, రాజకీయ నేపథ్యం లేని చిన్న కాలేజీలు మాత్రం బకాయిల కోసం ఏళ్ల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. బిల్లుల చెల్లింపుల కోసం అధికారుల చుట్టూ ఎంత తిరిగినా ఫలితం ఉండడం లేదు. ఫీజులు రాకపోవడంతో వాటి మనుగడ కష్టమవుతోంది.

**పరీక్షల కేంద్రాల మార్పు** సెప్టెంబరు 15 నుంచి ప్రైవేట్ కళాశాలలు బంద్ కానున్న నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు ప్రైవేట్ కళాశాలల్లో నిర్వహిస్తున్న పరీక్షల కేంద్రాలను మార్చుతూ నిర?యం తీసుకున్నారు. 15న మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హంటర్‌రోడ్డులోని అల్లూరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ కళాశాలలో జరగాల్సిన ఎల్ఎల్‌బీ 5 ఏళ్ల 6వ సెమిస్టర్ పరీక్షను సుబేదారిలోని యూనివర్సిటీ మహిళ కళాశాలకు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సెప్టెంబరు 15, 17, 19వ తేదీల్లో జరగాల్సిన ఫార్మాడీ మొదటి ఏడాది పరీక్షల కేంద్రాలను ప్రైవేట్ కళాశాలల నుంచి మార్చినట్లు ప్రకటించారు. విద్యార్థులు తమ పరీక్షల కేంద్రాన్ని వర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని కోరారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వెంటనే చెల్లించాలి** సంగంరెడ్డి సుందర్ రాజు యాదవ్, డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉన్నత విద్యా సంస్థలకు మూడేళ్లుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. ఈనెల 15 నుంచి 21వరకు ఉన్నత విద్యా సంస్థలు బంద్ పాటిస్తాయి. అప్పటికీ ప్రభుత్వం స్పందించపోతే నిరవధిక బంద్ పాటిస్తాయి. రాష్ట్రంలో 25లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి తమ ఉన్నత చదువులను కొనసాగిస్తున్నారు.

# గుంటూరులో రెండు గంటల పాటు కుంభవృష్టి

గుంటూరు నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునగడంతో జనజీవనం స్తంభించిపోయింది. నగరవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆదివారం మధ్యాహ్నం కురిసిన కుంభవృష్టికి నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. కాలువలు పొంగిపొర్లడంతో మురుగునీరు, వాననీరు రోడ్లపైకి చేరింది. దీంతో బ్రాడీపేట్, అరండల్ పేట్, శ్రీనగర్, బొంగరలాబీడు వంటి వాణిజ్య, నివాస ప్రాంతాల్లోని రోడ్లు చెరువులను తలపించాయి. అనేక చోట్ల వాహనాలు మోకాళ్ల లోతు నీటిలో చిక్కుకుపోయాయి. ముఖ్యంగా కంకరగుంట రోడ్ అండర్ బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచిపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ప్రధాన కూడళ్లలో వరద నీటి కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లేవారు, ఇతర పనులపై బయటకు వచ్చినవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు రంగంలోకి దిగారు. నీటిని తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారు. రానున్న గంటల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అనవసరంగా బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.



# పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత





## తహసీల్దార్ కె. ఆంజనేయులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:** పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని కల్లూరు తహసీల్దార్ కె. ఆంజనేయులు అన్నారు. ఆదివారం నాడు కల్లూరులోని 35వ వార్డు, పందిపాడు ఇందిరమ్మ కాలనీలో ఆర్.జి.ఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎ.పి.ఎస్.పి రెండవ బెటాలియన్ డి.ఎస్.పి మహబూబ్ బాషా సహకారం అందించారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి. ఆజాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అడ్వకేట్ రామాంజనేయులు కూడా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా, తహసీల్దార్ కె. ఆంజనేయులు స్థానికులకు మొక్కలను పంపిణీ చేయడంతో పాటు, కాలనీలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ఆయన ఈ సందరరేగా తెలియజేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం, ఆర్.జి.ఎన్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ మరియు ఇందిరమ్మ కాలనీ కమిటీలు కలిసి తహసీల్దార్‌ను శాలువా, పూలకుండీతో సత్కరించి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా కాలనీ సభ్యుడు నాగేంద్ర మాట్లాడుతూ, ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, కాలువలు, తాగునీరు వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. రాత్రి సమయాల్లో మద్యం సేవించే వారి వల్ల మహిళలు బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యల పరిష్కారానికి తమ వంతు క ృషి చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నీలం సత్యనారాయణ, విజయ్ కుమార్, నాగేంద్రుడు, రామాంజనేయులు, నాగరాజు, కాలనీ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, అన్వర్ భాష, మౌలాలి, నాగరాజు, షేక్షావలి, కాశమ్మతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఆదోని పట్టణంలో జి.వి. షాపింగ్ మాల్ ను ప్రారంభించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 14** ఆదోని పట్టణం నందు జి వి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాల్ ప్రారంభోత్సవంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సందడి చేశారు. ఎంపీ బస్తి పార్టీ నాగరాజు మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ మాల్ ఆదోని ప్రజలకు మరింత ఆకర్షణగా నిలుస్తుందనీ, ఆదోని నిరుద్యోగ యువతకు దాదాపు 250 మందికి ఉపాధి కల్పించడమే కాక ఆదోని పట్టణ ప్రజలకు చౌక, సరసమైన ధరలకు, అన్ని సామాన్య, ఉన్నత మధ్య తరగతి వారికి అందుబాటు ధరల్లో ఉండేందుకుగాను మరియు,ఇతర పట్టణాలకు వెళ్లకుండా వివాహాది కార్యక్రమాలకు పట్టణాలకు వెళ్లకుండా,మన ఆదోనికి ఇటువంటి షాపింగ్ మాల్ రావడం వల్ల ఉపాధి కల్పించడమే కాక, ప్రజలకు ఖర్చులు భారాన్ని తగ్గించినట్లు బస్తిపాటి నాగరాజు తెలిపారు.ఈ జీవి మాల్‌లో షాపింగే కాక ఎంటర్‌టైన్‌మెంట్, ఫుడ్ కోర్ట్ వంటి విభాగాలు ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలు భారీగా తరలి వచ్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ షాపింగ్ మాల్ యాజమాన్యం ఆదోని ప్రజలకు సరసమైన ధరలకు ఇచ్చి మరిన్ని ఉద్యోగ అవకాశాలు మా ప్రజలకు కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక కమిటీ డైరెక్టర్, బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ చాగి.మల్లికార్జున రెడ్డి, జిల్లా కురవ సంఘం అధ్యక్షులు25 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వ్యాపారవేత్త బెల్లం నాగరాజు,నాగేంద్ర, రామానాయుడు, దేవ శంకర్, చంద్రశేఖర్,ఎండి ఎల్ సర్పంచ్ సుధాకర్, కమ్మరిచేడు బసవరాజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుపెద్దన్న పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాకు నూతన ఎస్పీగా నియమితులైన శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఈయన పార్వతీపురం అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించారు. అనంతరం గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీగా నియామకం కావడం జరిగిందని తెలిపారు.నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్న సందరరేగా జిల్లా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించి అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలతో నంద్యాల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ కి క ృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించడంతోపాటు ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించడం జరగదని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు, చిన్నపిల్లల భద్రతకు ప్రత్యేక ద ృష్టి ఉంచడం జరుగుతుందని అన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకం పెంచేలా సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలు న్యాయం పొందేందుకు పోలీస్ స్టేషన్ లలో నిరరేయంగా ఫిర్యాదు చేసే వాతావరణం సృష్టించటం జరుగుతుందన్నారు.



## నంద్యాల జిల్లా నూతన ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ కి అభినందనలు తెలియజేసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది.





**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నేడు నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా నియామకం కాబడిన సునీల్ షెరాన్ ఐపీఎస్ నేడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ అభినందనలు తెలియజేశారు. ఈ సందరరేగా నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు , నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం. జావళి ఆలోన్స్ ఐపీఎస్, జిల్లా సాయుధ బలగాల అదనపు ఎస్పి కె ఎస్ ఎస్ శ్రీనివాసులు ఆళ్లగడ్డ డి.ఎస్.పి కే. ప్రమోద్ , ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ , ఎ వి క ృషా?రెడ్డి, ఎ ఎ ఒ మరియు డి పి ఓ సిబ్బంది ,ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు జిల్లా ఎస్పీ కి మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చములతో అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## ఈ నెల 17న రాష్ట్రవ్యాప్త నిరుద్యోగి ఆవేదన సదస్సు ఏఐవైఎఫ్.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై విజయవాడలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్ర వ్యాప్త సదస్సులు జయప్రదం చేయాలని నంద్యాల లో సదస్సును జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు,ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నంద్యాల సిపిఐ కార్యాలయం నందు ఈనెల 17న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరగబోయేటువంటి నిరుద్యోగి ఆవేదన సదస్సును జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ఎన్నికల హామీలలో భాగంగా ఉద్యోగాలు ఇవ్వనటువంటి పక్షంలో నిరుద్యోగ భ ృతి 3000 తక్షణమే చెల్లించాలని, అమరావతి రాజధాని ప్రాంతాన్ని తక్షణమే ఫ్రీజోన్ గా ప్రకటించాలని, స్థానికంగా మరియు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేటటువంటి పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు 70% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ లెక్చరర్ టీచింగ్ నాన్ టీచింగ్ మరియు లైబ్రరీలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లో భర్తీ చేయాలని, వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని వాలంటీర్లలో విద్యార్హత ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీకి అవకాశం కల్పించాలని అన్నారు. పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిలను అందుబాటులోకి తెచ్చి ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేసి వారి భవిష్యత్తు గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేస్తూ పై డిమాండ్ల సాధన కోసం విజయవాడలో ఈ నెల 17న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరగబోయేటువంటి సదస్సును వేలాదిగా నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మధు,పాములేటి,అంజి, శంకర్ రమణ పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం యూరియా అందించకుండా రైతుల జీవితాలతో ఆటలాడుతుందా?

### సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) నంద్యాల జిల్లా.



**పల్లె వెలుగు నంద్యాల.** కూటమి ప్రభుత్వం యూరియా అందించకుండా రైతుల జీవితాలతో ఆట్లాడుకుంటుందని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నిర్వహించిన సమావేశంలో తెలిపారు. ఈ సందరరేగా నంద్యాల జిల్లా కమిటీ నాయకులు మరియు రైతు నాయకులు ఇస్మాయిల్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులు యూరియా లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పంట పెరుగుతున్న దశలో పంటకు సరిపడా ఎరువులు చల్లవలసిన సమయం ఇది దానికి యూరియా పొలాలకు ఎంతో అవసరము, కానీ యూరియా ఇప్పుడు లభించడం లేదని అన్నారు. నాయకులు యూరియా పుష్కలంగా ఉంది అని చెప్పి ప్రగలాలు పలుకుతున్నారు, కానీ ఎక్కడ యూరియా లభించడం లేదని అన్నారు. దీనిని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఎస్ డి పి ఐ, తీవ్రంగా ఖండించారు . దీని తక్షణ పరిష్కారం కోసము అధికారులు, నాయకులు త్వరగా స్పందించి యూరియా లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో నంద్యాల అసెంబ్లీ నాయకులు ఈశ్వర్ రెడ్డి,అక్తర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## నంద్యాల గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ మెడికల్ కాలేజీ సెక్యూరిటీ గార్డ్స్ ఏఐటియుసి లో చేరిక.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వేణుగోపాల్ రెడ్డి, పద్మా లక్ష్మి కి సెక్యూరిటీ గార్డ్స్ అలాగే మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న బాలు సెక్యూరిటీ గార్డ్స్ 30 మంది ఏఐటియుసి లో చేరడం జరిగిందని ఏఐటియుసి నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ ఏఐటీయూసీ నాయకులు మురళి తెలిపారు. ఆదివారం నంద్యాల కార్మిక భవన్ ఏఐటియుసి కార్యాలయం నందు 30 మంది సెక్యూరిటీ గార్డ్స్ ను ఏఐటియుసి కండువా వేసి మురళీధర్ శ్రీనివాసులు సుశీలమ్మ ఆధ్వర్యంలో ఏఐటియుసి లో చేర్చుకోవడం జరిగింది . ఈ సందరరేగా ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి వేతనాలు పెంపులో కానీ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయుటకు పిఎఫ్ ఈఎస్ఐ గ్రా డ్యూటీ సెలవులు ఇవ్వడానికి ప్రభుత్వంతో పోరాటం చేసి కార్మిక హక్కులు సాధించిన చరిత్ర ఒక్క ఏఐటియుసి కి మాత్రమే ఆ ఘనత ఉందని, మెడికల్ రంగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ శానిటేషన్ వర్కర్స్ ల్యాబ్ ఎక్రే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరూ ఏఐటియుసి కార్మిక సంఘం ద్వారానే న్యాయం జరుగుతుందని ఇది కార్మికులందరూ గమనించాలని ఏఐటీయూసీలో చేరాలని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. మెడికల్ రంగంలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులు చేరి తమ హక్కులు సాధించుకోవాలని ఈ సందరరేగా కోరారు.



# సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభలను జయప్రదం చేయండి. సిపిఐ.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజకీయ ఉద్దండులు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభ సెప్టెంబరు 17వ తేదీ. ఎన్జీవో కాలనీ ఉన్న నేషనల్ పీజీ కళాశాల డోన్ పట్టణంలో జరుగు సంస్కరణ సభను జయప్రదం చేయాలని, ఈ సభకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు , డోన్ పట్టణంలో 19వ తేదీ జరుగు సంస్కరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు .అని వామపక్ష రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూజాతీయ అంతర్జాతీయ స్థాయి రాజకీయాలలో అనర్గళంగా విశ్లేషించి ప్రభుత్వాలకు విన్నవించే నాయకుడు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండు సార్లు పార్లమెంటు సభ్యులు గా ఎన్నికయి ప్రజా సమస్యలపై గల మెత్తి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పార్లమెంటులో చర్చించే వారు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ని కొనియాడారు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆగస్టు 22వ తేదీ అనారోగ్య కారణాలవల్ల ఆకస్మికంగా అమరులు కావడం జరిగిందని తెలిపారు . ఆయన నంద్యాల, డోన్ ప్రాంతాలకు సుపరిచితులని తన ఇద్దరి కుమారులను నంద్యాల పట్టణంలోని పుల్లో జి రావు సైనిక స్కూలు నందు చేర్పించి పలు దఫాలుగా నంద్యాల ప్రాంతంలో సందర్శించడం ఈ ప్రాంత ప్రజలతో సన్నిహితంగా ఉండడం, డోన్ నియోజకవర్గం లో జరిగిన ఎన్నికలలో అప్పటి ముఖ్య మంత్రి




కోట్ల విజయభాస్కర్ రెడ్డి తో పోటీ చేసి 30,000 ఓట్లు సాధించుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు . ఆయన నంద్యాల డోన్ ప్రాంత ప్రజలతో సన్నిహిత సంబంధాలు మరుపురాని దని, సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం ఎన్జీవోస్ కాలనీలో ఉన్న నేషనల్ పీజీ కళాశాలలో సంస్కరణ సభ డోన్ పట్టణంలో సెప్టెంబర్ 19 వ తేది శుక్రవారం జరిగే సంస్కరణ సభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు.

# సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన జె. మల్లికార్జునయ్య.



**పల్లె వెలుగు నంద్యాల.** సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా జె. మల్లికార్జునయ్య ఆదివారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ కర్నూలు సహాయ సంచాలకులుగా పదోన్నతి పొందడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు నంద్యాల డిఐపిఆర్ఓగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్త ృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివ ృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందరరేగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వో జె.మల్లికార్జునయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హరిత రాయబారి అవతారం ఎత్తిన సవాలు దారుడు

## పందుల సంచారం పై చర్యలేవి?

**బండి ఆత్మకూరు పల్లి వెలుగు సెప్టెంబర్ 14:** బండి ఆత్మకూరులో ఓ సవాలు దారుడు హరిత రాయబారి అవతారమెత్తాడు. సంత మార్కెట్లో చెత్తాచెదారాన్ని ఊడ్చే పనికి పూనుకున్నాడు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే బండి ఆత్మకూరులో సంత మార్కెట్ కు సంబంధించి ముల్లా అయూబ్ అనే వ్యక్తి గ్రామ పంచాయతీ ఈ ఏడాది నిర్వహించిన వేలం పాటల్లో అయూబ్ 50 వేల రూపాయలకు సొంత మార్కెట్ ను వేలంపాటలు దక్కించుకున్నాడు. ప్రతి ఆదివారం బండి ఆత్మకూరులో జరిగే సంతలో గేట్లు వసూలు చేసుకుంటూ ఉంటాడు. అయితే మార్కెట్ కు సంబంధించి స్థలం అపరిశుభ్రంగా తయారవడంతో ఇతర గ్రామాల నుండి మార్కెట్ కు వచ్చే వ్యాపారస్తులు సవాలు దారుడిపై దుమ్మెత్తి పోస్తున్నారు. మార్కెట్ను పరిశుభ్రంగా తయారు చేయాలని సవాలు దారుడు అయూబ్ పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో తానే రంగంలోకి దిగి హరిత రాయబారి అవతారం ఎత్తాడు. మార్కెట్ దర్గా ప్రాంతాలలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రం చేశాడు. దీనికి తోడు ఆ ప్రాంతంలో పందులు అధికంగా సంచరిస్తూ ఉండడంతో సంత మార్కెట్ కు వచ్చిపోయే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనావాసాలు తిరిగే ప్రాంతంలో పందులు సంచరిస్తూ ఉంటే పంచాయతీ అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజలతో పాటు మహిళలు సైతం దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రస్తుతం గ్రామాలలో సీజనల్ వ్యాధులు వస్తున్నాయని, దీనికి తోడు పందుల సంచారం అధికం కావడం వల్ల పసి పిల్లలకు మెదడువాపు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **జీతాల చెల్లింపులో జాప్యం** బండి ఆత్మకూరు మండలంలో హరిత రాయబారులకు జీతాలు చెల్లించే విషయంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 9 నెలల కాలం నుండి తాము పనిచేస్తున్నప్పటికీ ఇంతవరకు పంచాయతీ అధికారులు ఏ గ్రామంలో కూడా హరిత రాయబారులకు చెల్లించకపోవడంలో ఆంతరం ఏమిటో అర్థం కావడం లేదని హరిత రాయబారులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి నిధులు పంచాయతీ లలో జమైనప్పటికీ జీతాలు ఎందుకు చెల్లించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.



# షాపింగ్ మాల్ ను ప్రారంభించిన సినీనటి అనసూయ

### అనసూయని చూడడానికి భారీగా తరలివచ్చిన ప్రజలు

### పాటలు డాన్స్ తో సందడి చేసిన నటి అనసూయ



**ఆదోని అర్బన్ పల్లి వెలుగు సెప్టెంబర్ 14** ఆదోనిలో ఆదివారం నూతనంగా ప్రారంభమైన జీవి మాల్ షాపింగ్ మాల్ ను సినీనటి అనసూయ ప్రారంభించారు ఆమె రాకతో అభిమానులు ప్రజలు భారీగా తరలివచ్చి సందడి చేశారు. అనసూయ ప్రజలకు ఆదరణకు క ృతజ్ఞతలు తెలిపారు . జీవి షాపింగ్ మాల్ ఆదరణ ప్రజల అవసరాలను తీరుస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు


# చింతరాయిపల్లె ఉపాధ్యాయుడికి పాన్ ఇండియా ఐకానిక్ 2025 టీచర్స్ అవార్డు



**కొలిమిగుండ్ల పల్లెవెలుగు సెప్టెంబర్14:**-పాన్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డ్స్ 2025 లో భాగంగా కొలిమిగుండ్ల మండలం చింతరాయిపల్లె గ్రామానికి చెందిన తోళ్లమడుగు పెద్ద సుబ్బరాయుడు, రామసుబ్బమ్మ దంపతుల కుమారుడు తోళ్లమడుగు నాగరాజు ఉత్తమ ఉపాధ్యాయుడిగా (గణిత శాస్రంలో) గుంటూరు పట్టణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. తోళ్లమడుగు నాగరాజు గత 25 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ వందలాది మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేసేందుకు తనవంతు క ృషి చేశారని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కార్యక్రమ నిర్వాహకులు తెలుపుతూ అవార్డు గ్రహీతను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. చింతరాయిపల్లె గ్రామ నాయిబ్రాహ్మణ ఆసోశేషన్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ తమ గ్రామానికి చెంది, తాడిపత్రి పట్టణంలోని టార్గెట్ ప్రయివేట్ ఉన్నత పాఠశాలలో గణితశాస్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న తోళ్లమడుగు నాగరాజు 2025 పాన్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డు సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను పలువురు పాఠశాల సహా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

# పశుపోషకుల జీవితాలతో ఆటాడుకుంటున్న కడప జిల్లా పశు వైద్యులు.

**కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** బద్వేల్ మండలం పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బి లక్ష్మీదేవి తను పెంచుకుంటున్న ఒంగోలు జాతి ఆవు ఎదకు వచ్చిన సమయంలో తిరువెంగళాపురం గ్రామంలో ఉండే పశు వైద్యశాలకు వెళ్లి పశుసంవర్ధక శాఖ అధికారుల మీద నమ్మకంతో నా ఆవు ఎదకు వచ్చిందని డాక్టర్ హేమలత గారికి చెప్పడం జరిగినది కానీ డాక్టర్ నిర్లక్ష్యంతో ప్రభుత్వ స్టాండర్డ్స్ ప్రకారం ఒంగోలు జాతి ఎదయొక్కతల్లి మొదటి ఈతలో 1100 లీటర్లు రెండవ ఈత తర్వాత 1600 లీటర్లు వీర్యము సేకరించే ఎద్దు యొక్క తల్లి పాల దిగుబడి ఉండాలి కానీ బి. లక్ష్మీదేవి ఆవుకు కేవలం 750 లీటర్లు పాలు ఇచ్చిన ఆవుకి పుట్టిన ఎద్దు యొక్క వీర్యాన్ని ఆవుకి 05/05/2025 వేసి రసీదు ఇవ్వడం జరిగినది ఇది పాలసార లేనటువంటి ఎద్దువీర్యమని ఆమె గ్రహించి డాక్టర్ గారిని సంప్రదించగా ఇది నాకు సంబంధం లేదు జిల్లా జెడి గారు మరియు డి ఎల్ డి ఏ డాక్టర్ శివరాం రెడ్డి ఏ పీ ఎల్ డి ఏ సీఈవో దానికి బాధ్యులు అని తప్పించుకొని తిరుగుచున్నది నాకు జరిగిన అన్యాయం గురించి పలుసార్లు డాక్టర్ గారిని సంప్రదించగా నాకు సంబంధం లేదు నన్ను మీరు అడగవద్దు




అని చెప్తున్నది ప్రస్తుతము ఆ ఆవు చూడి తో ఉన్నది దానికి పెయ్య దూడ జన్మిస్తే అది పెరిగి పెద్దదై ఈన తర్వాత పూర్తిగా పాల దిగుబడి తగ్గిపోతుంది మా జీవనాధారం పశుపోషణ మీదనే దాని జీవితకాలంలో దాదాపుగా 12 లక్షల రూపాయలు నష్టపోతాము అని దానికి సంబంధించిన అధికారులు అందరికీ విన్నవించుకున్నాము కానీ ప్రతిఫలం లేదు ఇలా కాదని మేము దానికి సంబంధించిన అధికారులు అందరి మీద. 16/07/2025 నాడు గోపవరం ఎస్సై గారికి నాకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదు చేయడం జరిగినది కానీ ఎస్సై గారు నాకు ఎటువంటి న్యాయం చేయలేదు అంతేకాకుండా తన సంబంధించిన డాక్టర్లు రాజకీయ నాయకుల ద్వారా బెదిరింపులకు దిగుతున్నారు నువ్వు కేసు విత్ డ్రా చేసుకుంటావా లేదా నిన్ను అంతు తెలుస్తాము అని బెదిరిస్తున్నారు ఈ విషయాన్ని కడప జిల్లా ఒంగోలు మరియు పుంగనూరు

గో జాతి అభివ ృద్ధి సేవా సంఘం అధ్యక్షుడిని సంప్రదించగా వారు 24/07/2024 నాడు నాసిరకం వీర్యం జిల్లా అంతటసరఫరా చేస్తున్నారు పశుపోషకులు అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి, జిల్లా కలెక్టర్ గారికి, ఏపీ ఎల్ డి ఏ సిఈఓ గారికి మా సంఘం తెలియజేయడం జరిగినది కానీ ఎటువంటి చర్యలు లేవు అని సంఘం వారు నాకు చెప్పినారు దీనికి సంబంధించిన అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా వీధిలో నిర్లక్ష్యం పశు పోషకులను ఆర్థికంగా నష్టపరచడం దేశ సంపదను నాశనం చేయడం మొదలగు చర్యలకు వీరు కారకులు అవుతున్నారని బి .లక్ష్మీదేవి ఆరోపిస్తున్నారు వెంటనే జిల్లా అధికారులు స్పందించి నాకు న్యాయం చేయండి అని ఆమె వేడుకుంటున్నారు

# వరి పైరు ధ్వంశం చర్యలకు డిమాండ్

### మూగ యువతి పొలాన్ని కబ్జా చేసే కుట్ర : రజక సంఘం

**సిరివెళ్ల (పల్లెవెలుగు సెప్టెంబర్ 14)** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన చాకలి రాజమ్మ అను మూగ యువతికి చెందిన పొలాన్ని బడ బాబులు కబ్జా చేసేందుకు దౌర్జన్యం చేస్తున్నారని రాయలసీమ జిల్లాల రజక సంఘం నేత నాగేంద్ర పేర్కొన్నారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల చాకలి లింగమ్మ నివాసంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా నాగేంద్ర మాట్లాడుతూ మాటలు రాని మూగ యువతికి సంబంధించిన 948 సర్వే నెంబర్ లో 4 ఎకరాల 2 సెంట్ల పొలం గోస్పాడు మండలం యాలూరు గ్రామ పరిధిలో ఉన్నదని తెలిపారు.రజకులకు సంబంధించిన పొలం రిజిస్టర్ దస్తావేజులు పొలం పాస్ బుక్కులు బ్యాంకు ఆయకం రిజిస్టర్ విడుదల తదితర రికార్డులు కలిగి ఉన్నప్పటికీ నాలుగు ఎకరాలకు పైగా విస్తీర?ంలో వరినాట్లు వేసి సాగు చేసుకుంటున్న సందరరేలో ట్రాక్టర్ ద్వారా ధ్వంసం చేశారని రజక సంఘం నేత నాగేంద్ర పేర్కొన్నారు. సదరు వరిపంట ధ్వంసమైన సమాచారాన్ని గోస్పాడు పోలీస్స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుంటి, గుడ్డి, మూగ, చెవిటి వంటి దివ్యాంగులకు సంబంధించిన పొలాన్ని కబ్జా చేయరాదని ఆక్రమణకు గురి కాకూడదని చట్టం ఒకవైపు చెబుతున్నప్పటికీ యాలూరు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా పొలంలో దిగి వరి పైరును పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. సుమారు రెండు కోట్ల విలువ చేసే పొలాన్ని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలన్న దురుద్దేశంతో సాగుచేసిన వరి పొలం ట్రాక్టర్ తో దున్ని నష్టం కలిగించారని బాధితులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని పలుమార్లు గోస్పాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. గోస్పాడు రెవెన్యూ కార్యాలయంలో చాకలి రాజమ్మ పొలాన్ని ఎలా ఆన్లైన్ చేశారో వివరణ ఇవ్వాలని కోరగా దాటవేత ధోరణిలో ప్రవర్తిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు. మూగ యువతి యొక్క పొలాన్ని కబ్జా చేసేందుకు కౌలు రైతు సాగుచేసిన వరి పంటను ధ్వంసం చేసిన సంఘటనపై న్యాయం జరిగేంత వరకు విడతల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలుడు, ఓబులంపల్లె ఆది నరసింహుడు, కానాల మహేష్, ఓబులంపల్లె మహేష్, చింతకుంట్ల వెంకటాద్రి, కొత్తూరు పుల్లయ్య, కోటపాడు లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఆరోగ్యం క్లినిక్ ఉచిత వైద్య శిబిరం



**పోరమామిళ్ల సెప్టెంబర్ 14 (పల్లె వెలుగు )** పోరుమామిళ్ల మండలం రాజాసాహెబ్ పేట లోని కొత్త తిరువెంగళాపురం మరియు కొత్త వెంకటాపురం నందు ఈరోజు ఉచిత వైద్య శిబిరం నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఆరోగ్యం క్లినిక్ డాక్టర్ సుజిత్ కుమార్.బి ఆధ్వర్యంలో దాదాపు 300 మందికి ఉచిత వైద్య శిబిరం ద్వారా అన్ని రకాల జబ్బులకు మరియు బీపీ షుగర్ వైద్యం చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అన్ని రకాల జబ్బులకు ప్రతివారం రోజు ఒక గ్రామంలో ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు జబ్బులకు గురికాకుండా వైద్యం చేయడం జరుగుతుందని డాక్టర్ సుజిత్ కుమార్ బి. %దీూమీ% తెలియజేయడం జరిగినది ప్రజలందరూ ఆరోగ్యం క్లినిక్ ద్వారా జబ్బులకు సంబంధించిన వైద్యం కొరకు సంప్రదించవలసినదిగా కోరుకుంటున్నాం. డాక్టర్ బి సుజిత్ కుమార్ బి ఏ. ఎంఎస్ నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు.

# అధ్వానంగా ఈర్నపాడు రహదారులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 14** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర?పాడు గ్రామంలోని ప్రధాన రహదారులు అద్వానంగా తయారయ్యారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని తెలుగుపేట మెయిన్ బజార్ విధులు నిత్యం బురదతో ఉండటంవల్ల నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ఈర్న పాడు బస్టాండ్ నుండి సింగవరం గ్రామానికి వెళ్లే రాస్తా మార్గం చెరువును తలపింప చేసే విధంగా ఉందని అంటున్నారు. అదేవిధంగా ఈడిగె రమణ గౌడ్ ఇంటి నుండి సచివాలయం వరకు ఉన్న రస్తా మరీ అధ్వానంగా తయారైందని ఈ ప్రాంతం నుండి హైస్కూల్ కు వెళ్లాలంటే పిల్లలు సైతం ఇబ్బందులు పడుతూ ఉన్నారని ఈ విషయం గురించి పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు విచారణ వ్యక్తం చేస్తున్నారు

# ఆంధ్రప్రదేశ్ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**బద్వేల్ సెప్టెంబర్ 14(: పల్లె వెలుగు)** ఆంధ్రప్రదేశ్ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఏర్పాటైన సందరరేగా ఉమ్మడి కడప జిల్లా కు సంబంధించి బద్వేల్ పట్టణంలో బద్వేల్ పట్టణంలో ఆవిరావే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరాన్నే పురస్కరించుకొని ఈరోజు బద్వేల్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పేదలకు వ ృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఉపాధ్యక్షులు కొండపల్లి దేవి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, అపోహ ప్రెసిడెంట్ రెడ్డయ్య, కొండపల్లి సుభాష్ కుమార్, తల్లం సుధాకర్ విచ్చేసి వారి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు మనసారా కోరుకున్నారు ప్రతినిత్యము నాయకులతో అధికారులతో ప్రజలతో మమేకమవుతూ ముందుకు వెళుతూ ఉండడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలను చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

# నాణ్యమైన జర్నలిజంతోనే మెరుగైన సమాజం



### - జర్నలిజం చాలా గొప్పది
### - కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు
### - ముగిసిన జర్నలిస్టుల శిక్షణ తరగతులు

**కర్నూలు. సెప్టెంబర్ 14 .పల్లి వెలుగు** నాణ్యమైన జర్నలిజంతోనే మెరుగైన సమాజం సాధ్యమౌతుందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్నారు. ఈ మేరకు కర్నూలు జిల్లా కేంద్రంలోని మౌర్య ఇన్ హోటల్ లోని పరిణయ ఫంక్షన్ హాలులో సీఆర్ మీడియా సహకారంతో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన జర్నలిస్టుల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కర్నూలు ఎంపీ జర్నలిస్టులనుద్దేశించి మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు రక్షణ లేదని, విమర్శనాత్మక వార్తలు రాసేందుకు భయపడేవారన్నారు. అంటే గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఏ పాటి రక్షణ ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. జర్నలిజం చాలా గొప్పదని, ప్రతిరోజు జర్నలిస్టులతోనే నా జర్నీ ఉంటుందని గుర్తు చేశారు. భవిష్యత్ లో శాంకేతికతను ఉపయోగించుకుని పారదర్శకంగా వార్తలు రాయాలని ఆకాంక్షించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ తరగతులు**

**- ఆలపాటి సురేష్ కుమార్, ఏపీ సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్** జర్నలిస్టులకు జర్నలిజంలో వ ృత్తి నైపుణ్యంలో మెళకువలు నేర్పేందుకు ఏపీ మీడియా క ృషి చేస్తుందని మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ఇప్పటి వరకు తెనాలి, మార్కాపురం, కర్నూలు ప్రాంతాల్లో ఈ శిక్షణ తరగతులు దిగ్విజయంగా జరిగాయన్నారు. జాతియోధ్యమ కాలం నాటి జర్నలిజానికి, ప్రస్తుత జర్నలిజానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కథనాలు రాసి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

**మార్పుతో కూడిన జర్నలిజం అవసరం**

**- కర్నూలు అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా** ప్రస్తుత సమాజంలో మార్పుతో కూడిన జర్నలిజం అవసరమని కర్నూలు అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా అన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా జర్నలిస్టులు వార్తలు రాసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

**ప్రతి జర్నలిస్టు పుస్తకాలతో స్నేహం చేయాలి**

**- ఐజేయూ జాతీయ ప్రధాన సెక్రటరీ సోమసుందర్** ప్రతి జర్నలిస్టు పుస్తకాలతో స్నేహం చేసినప్పుడే జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని ఐజేయూ జనరల్ సెక్రటరీ సోమసుందర్ అన్నారు. గ్రామీణ వార్తలు-కథనాలు అంశం గురించి జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. మనకంటూ ప్రత్యేక శైలి ఉంటేనే సమాజంలో మనకు గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి జర్నలిస్టు నిత్యం సమాజాన్ని అధ్యయనం చేసినప్పుడే మరింత నైపుణ్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందుతు న్నాయా ?, లేదా ? అనే కోణంలో కథనాలు రాసినప్పుడే మన వ ృత్తికి న్యాయం చేసిన వరమౌతామని చెప్పారు. ఆ దిశగా ప్రతి జర్నలిస్టు తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది ఏపీ, తెలంగాణలో మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని, అలాగే సెమినార్లు, ప్రసంగాలు.. ఇలా పలు అంశాలపై మేఫీ శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర?యం తీసుకుందని తెలిపారు.

**పాఠకుడిని చదివించేలా వార్తలు రాయాలి**

**- ఐవీ. సుబ్బారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు**

సోషల్ మీడియా విస్తరించిన నేపథ్యంలో పాఠకుడిని చదివించేలా రాజకీయ, నేర వార్తలు రాయాలని ఏపయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ. సుబ్బారావు అన్నారు. ఒక నేర ఘటన జరిగిన తీరును అందరు రాస్తారు. కానీ ఘటనకు గల కారణాలను మానవీయ కోణంలో రాస్తేనే పాఠకులు చదివేందుకు ఆసక్తి చూపుతారు. మనం కక్ష పూరిత వార్తలు రాయడం వ ృత్తి ధర్మం కాదన్నారు. లీగల్ వార్తలను చాలా జాగ్రత్తగా రాయాలని సూచించారు. పత్రికలకు చెడ్డపేరు తెచ్చే వార్తలను దూరంగా ఉంచాలి. భవిష్యత్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే క ృషి చేస్తుందని భరోసా కల్పించారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు అందేలా ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తామన్నారు. అందుకు అసెంబ్లీ సమావేశాల సందరరేగా ముఖ్యమంత్రి, మంత్రుల ద ృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. అలాగే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గ ృహాలకు సంబంధించిన అంశాల గురించి ముఖ్యమంత్రికి తెలియజేస్తామని తెలిపారు.

**జర్నలిజంలో మార్పుతోనే మనుగడ**

**- ఉమా మహేశ్వర రావు, సీనియర్ జర్నలిస్ట్** మార్పుతో కూడిన జర్నలిజంతోనే జర్నలిస్టులకు మనుగడ ఉంటుందని సీనియర్ జర్నలిస్ట్ ఉమా మహేశ్వర రావు అన్నారు. కోవిడ్ తర్వాత జర్నలిజం తన పరిణామ క్రమాన్ని మార్చుకుంద న్నారు. వాటి మార్పులకు అనుగుణంగా జర్నలిస్టులు మారాలన్నారు. సమాజంలో జరిగే ఆసక్తి గల వార్తలను ఫీచర్ గా రాస్తే పాఠకులు బాగా ఆదరిస్తారన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాలు ఫీచర్లకు ఖజానాలు అని కొనియాడారు.



ప్రస్తుత సోషల్ మీడియా వ్యాప్తి నేపథ్యంలో జర్నలిస్టులు ఎప్పటికప్పుడు అప్ డేట్ కావాలన్నారు. ప్రతి జర్నలిస్ట్ మార్పు చెందకుంటే మనుగడ లేదన్నారు. సాంస్క ృతికపరమైన అంశాలు, ఉత్సవాలు, కళాకారుల జీవిత చరిత్రలు, జానపదం, పండుగల నేపథ్యాలు, గ్రామీణ ప్రాంత ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు.. ఇలా చాలా వాటి గురించి ఫీచర్ కథనాలు రాయొచ్చన్నారు. అలాగే ప్రజల అలవాట్లకు అనుగుణంగా వార్తలు రాసేలా మార్పు చెందాలన్నారు. అంతిమంగా గ్రామీణ జర్నలిస్టులు ఎలాంటి వార్తలను ఫీచర్లుగా మలుచు కోవచ్చో అవగాహన కల్పించారు.

**ప్రాణాలకు తెగించి చేసే జాబ్.. జర్నలిజం**

**- సీనియర్ జర్నలిస్ట్ శంకర్ నారాయణ** ప్రాణాలకు తెగించి చేసే జాబ్ ఒక్క జర్నలిజమేనని సీనియర్ జర్నలిస్ట్ శంకర్ నారాయణ అన్నారు. ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ల గురించి ప్రాసలతో వివరించి అందరిని హాస్య లోకంలోకి తీసుకెళ్లారు. గతంలో ఏమోగానే ప్రస్తుతం జర్నలిస్టులు డబ్బులు తీసుకుంటున్నారని అంటున్నారు గానీ నిజానికి జర్నలిస్టులు దెబ్బలు తింటున్నారన్నారు. అలాగే సుత్తి మన జీవితంలో వ ృత్తి అయిందని, వార్తలు సాగు చేయాలి గానీ సాగదీయొద్దని, డెస్క్ తో బాగుండాలని, రిస్క్ తో జాగ్రత్తగా ఉండాలంటూ ప్రాసలతో అలరించారు.

**అలరించిన శంకర్ మిమిక్రి** సీఆర్ అకాడమీ సహకారంతో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన జర్నలిస్టుల శిక్షణ తరగతుల్లో జర్నలిస్ట్ శంకర్ ప్రదర్శించిన మిమిక్రి, పాటలు, మ్యాజిక్ షో పలువురిని ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వక్తలు, ఎంపీ బస్తపాటి నాగరాజుకు, జిల్లా అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, ఐ అండ్ పఆర్ డీడీ జయమ్మ లకు శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లు మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ. నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు వెంకట సుబ్బయ్య, నాగరాజు, గౌరవ సలహాదారు వైవీ క ృషా?రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# 32 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఎర్రగుంట్ల సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** ఎర్రగుంట్ల జడ్పీపిహెచ్ పాఠశాలలో 1993-94 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులను 16 మందిని పిలిచి ,32 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు ఇప్పుడు కలవడం, వారి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం గొప్ప విషయం చెప్పారు. పాఠశాలకు ఇన్వేటర్, బ్యాటరీ తో పాటు , మరికొన్ని వస్తువులను బహుకరించడం జరిగింది. అలాగే భవిష్యత్తులో కూడా పాఠశాలకు తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ముని రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, సంగిరెడ్డి, మైసురయ్య, మనోహర్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, పుల్లమ్మ, శివ ప్రభాకర్ రెడ్డి, చంద్రఓబుల రెడ్డి, నాగేంద్ర రావు, నారాయణ దాసు, సరళ దేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# 28న ఒంగోలులో గిరిజన ప్రజా చైతన్య యాత్ర

### -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ సిరిజనులకు పిలుపు



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 14 .పల్లె వెలుగు** :గిరిజన ప్రజా చైతన్య యాత్ర ఈనెల సెప్టెంబర్ 28వ తేదీన ఆదివారం ఒంగోలు జిల్లాలో అన్ని గిరిజన సంఘాల నాయకులతో కలిసి జిపిఎస్ జిపిఎస్ సంగం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.ఆదివారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయంలో ఆయన మీడియా ద్వారా మాట్లాడారు.ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులు మేధావులు, టీచర్లు కర్షకులు ఉద్యమకారులు పాల్గొని చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఈ యాత్ర మొదలుపెట్టి మూడు జిల్లాలు పూర్తిచేసుకుని నాలుగో జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన గిరిజన బ్రతుకులు ఏమాత్రం మారలేదని, మన దేశ సంస్కృతిని నాగరికతను నేటికీ కాపాడుకుంటూ ఆ మహోన్నత సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి సాటుతున్న ఏకైకజాతి గిరిజన జాతి అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు మన జాతి పెంపొందించేందుకు అందరం ఏకమై సంకటితం కావడానికి మేధావులతో అభిప్రాయ సేకరణ భవిష్యత్ కార్యాచరణ కొరకై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి పార్టీతో సంబంధం లేకుండా, సంఘాలకు అతీతంగా అందరు పాల్గొని గిరిజన హక్కులను కాపాడుకొని భవిష్యత్తు తరానికి భావితరాలకు ఉపయోగపడేలా ఉద్యమించాలని కోరారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### శాసనసభ్యుడు నంధ్యాల వరదరాజులరెడ్డి కి వినతిపత్రం సమర్పించిన ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి ని ఆయన కార్యాలయంలో కలిసి ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించి 12వ వేతనసవరణ సంఘం పిఆర్సీని వెంటనే నియమించాలని, పెండింగ్ లో వున్న నాలుగు విడతల డిఎలను వెంటనే ప్రకటించాలని,30 శాతము మధ్యంతర బ ృతిని చెల్లించాలని,అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, సిపియస్ విధానాన్ని రద్దుచేసి ,పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,మెమో 57 ప్రకారం 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని,టీచర్లను బోధనేతర పనులనుంచి మినహాయించాలని కోరుతూ సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికీ తీసుకుపోవాలని వినతిపత్రం సమర్పించామన్నారు. శాసనసభ్యుడు నంధ్యాల వరదరాజులరెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికి,విధ్యాశాఖ మంత్రి ద ృష్టికి తీసుకొని పోయి పరిష్కారానికి తప్పకుండా క ృషి చేస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వజిల్లాప్రధానకార్యదర్శి క్రిషా?రెడ్డి,జిల్లాకార్యదర్శి రమేష్ రెడ్డి,పట్టణశాఖఅధ్యక్షుడు ఈశ్వరరెడ్డీ,ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి,రాజుపాళెం మండల అధ్యక్ష,కార్యదర్సులు నరసింహకుమార్ ,రామదస్తగిరి రెడ్డి,జిల్లాకౌన్సిలర్లు సుబ్బయ్య ,జాన్ సురేష్ ,నారాయణరెడ్డీ,రమణారెడ్డి,గురివిరెడ్డి తదితరులు

# ఉద్యోగ ఉపాధ్యాయులకు కరువు భత్యం వెంటనే ప్రకటించాలి ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు టీ ఖాదర్బాషా

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** ఏపీటీఎఫ్ పోరువామిళ్ళ రీజియన్ ప్రాంతీయ కార్యాలయం నందు కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో జిల్లా అధ్యక్షుడు టీ ఖాదర్బాషా గారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన కరువు బత్యం నాలుగు విడుదల డిఏ 30% అయ్యార్ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది బి భాస్కర్ రెడ్డి జిల్లా కార్యదర్శి గారు మాట్లాడుతూ పి ఆర్ సి కమిటీ చైర్మన్ ను వెంటనే ప్రకటించాలని కోరడమైనది పెన్షన్లకు ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని అబ్దుల్ సత్తార్ రీజినల్ కన్వీనర్ గారు కోరడమైనది బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి అని మూల్యాంకన విధానంలో మార్పు చేసి ఉపాధ్యాయుల బోధనను సరళతరం చేయాలని ఈ ఆనంద్ బి కోడు అధ్యక్షుడు ప్రభుత్వాన్ని కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎస్ భాస్కర్ రెడ్డి జె సుబ్బయ్య ఎస్ అన్వర్ భాష బి సురేంద్రనాథ్ రెడ్డి బి రామక ృషా?రెడ్డి వి వెంకటరామిరెడ్డి బి ఆదిశేషారెడ్డి సీతారామిరెడ్డి కె రామ్మోహన్ రెడ్డి కే క ృషా?రెడ్డి కే గురివిరెడ్డి నాగ సుబ్బారెడ్డి మొదల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజలకు ప్రయోజనం అందించేలా జర్నలిజం ఉండాలి





### సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ వాస్తవాలతో జర్నలిజం కొనసాగించాలి కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తి పాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజలకు ప్రయోజనం అందించేలా జర్నలిజం ఉండాలని, విలేకరులు జర్నలిజం గౌరవాన్ని కాపాడాలని సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సాయంకాలం మౌర్య హోటల్ పరిణయ హాల్లో రెండవ రోజు విలేకరుల పునఃశ్చరణ ముగింపు సమావేశంలో చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ... 1996లో స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ 2014లో సి ఆర్ మీడియా అకాడమీగా పేరు మార్చడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రయోజనాల కొరకు ఉపయోగపడేది వార్త అని తెలుపుతూ ఈరోజు ఏడు మంది మీడియా నిపుణులతో శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణను వినియోగించుకొని జర్నలిజం గౌరవాన్ని తగ్గించకుండా ప్రజలతో, వ్యవస్థలతో వ్యవహారం మంచిగా ఉంచుకొని చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని విలేకరులను కోరారు. ఆత్మ విమర్శ చేసుకుని జర్నలిజం చేయాలని విలేకరులకు ఈ సందరరేగా సూచించారు. ఈ శిక్షణ ముగింపు సమావేశాన్ని ఉద్దేశించి పార్లమెంట్ సభ్యులు బస్తి పాటి నాగరాజు మాట్లాడుతూ... జర్నలిజం చాలా గొప్పదని తెలిపారు. నా దినచర్య పత్రికలతో మొదలవుతుందని నా ఎంపీ పరిధిలో ఉన్న ఏడు శాసనసభ స్థానాల్లో జరుగుతున్న విశేషాలను పత్రికల ద్వారా నేను తెలుసుకొని వాటిపై చర్యలు తీసుకుంటూ ఉంటానని తెలియజేశారు. నా జర్నీ జర్నలిస్టులతోనే అని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని విషయాలను అవగతం చేశారని, విలేకరులు వాస్తవాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని ఉన్నది ఉన్నట్టుగా వాస్తవాలను రాయాలని మరియు చూపించాలని ఆ విధంగా చేసి 2047 కి ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కోరిక మేరకు దేశంలోని అగ్రగామిగా నిలిపే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ... మీకు ఇచ్చిన ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మీరు పనిచేస్తున్న వార్తా సంస్థ మరియు దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. ఇప్పుడున్న సోషల్ మీడియా యుగంలో సమాచారం సంక్షిప్తంగా సూటిగా ఉండేలాగా నైపుణ్యం ప్రదర్శించి, ఈ శిక్షణ ను సద్వినియోగం చేసుకుని వ ృద్ధి లో కి రావాలని కోరారు.ఈ సందరరేగా అతిథులు శిక్షణ పొందిన విలేకరులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ సమావేశానికి కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు ,కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా,సి ఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ మణిరామ్ , సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, రిసోర్స్ పర్సన్లు సోమ సుందరం, శంకర నారాయణ, ఉమా మహేశ్వర రావు, ఐ.వి.సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, ఏపీయూడబ్ల్యూజె జిల్లా ప్రతినిధులు కొండప్ప, రాజు, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### న్యూస్ పేపర్ చదివిన తరవాతే తన దినచర్య మొదలవుతుంది.. ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రతి రోజు న్యూస్ పేపర్ చదివిన తరువాతనే తన దినచర్య మొదలవుతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ లో గల పరిణయ ఫంక్షన్ హాల్ లో సీ.ఆర్ అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు గ్రామీణ విలేకరులకు నిర్వహించిన పునశ్చరణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పునశ్చరణ తరగతుల్లో పాల్గొన్న విలేకరులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్లను అందజేశారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాటుడుతూ ఉదయం లేవగానే న్యూస్ పేపర్లను చదువుతానని, వాటిలో వచ్చే ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తానన్నారు... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారదులాంటి వారన్ని ..తమ వార్తల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చెర వేయడంలో, అలాగే ప్రజల సమస్యలను ప్రభుత్వం ద ృష్టి కి తీసుకుపోవడంలో జర్నలిస్టుల క ృషి వెలకట్టలేనిదన్నారు... నిజ నిజాలు తెలుసుకున్న తరవాతే వార్తలను ప్రచురించాలన్న ఆయన...జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని



తెలిపారు...ఈ కార్యాక్రమంలో సీ.ఆర్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏఎస్పీ హుస్సేన్ పీరా , సమాచార శాఖ డీ.డీ జయమ్మ, ఐజేయూ జాతీయ సభ్యుడు నాగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు గోరంట్ల కొండప్ప మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు...

# ఎస్సీ హాస్టల్ బాలురు, బాలికలు హాస్టల్లను, తనిఖీ చేసిన జై భీమ్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య





ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 14 ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు టౌన్ నందు గత 15 సంవత్సరముల నుంచి ఎస్సీ బాలురు, బాలికల హాస్టళ్లు పడిపోవడంతో వేలాది మంది చదువుకు దూరమై వలసలు వెలుతున్నారు. అది గమనించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు 13 -8- 2025వ తేదీన సాంఘిక సంక్షేమ డైరెక్టర్ కి ఎమ్మిగనూరులో ఉన్న బాలురు, బాలికల పడిపోయిన ఎస్సి హాస్టళ్ళు కట్టించాలని అర్జీ ఇవ్వగా వెంటనే కర్నూలు జిల్లా కలెక్టర్ కి అర్జీ వస్తే జిల్లా కలెక్టర్ సాంఘిక డిడికి పంపించగా సాంఘిక డిడి ఎమ్మిగనూరు తహసీల్దారు కి ఏ.ఎస్.డబ్ల్యు గారికి తనిఖీ చేసి నివేదిక పంపించాలని లెటర్ రావడంతో నేడు జై భీమ్ ఎంఆర్పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, బాలికల బాలుర హాస్టళ్లు తనిఖీ చేస్తుండగా ఆ హాస్టల్లో సాంఘిక కార్యక్రమాలు అపరిశుభ్రత ఉండడంవల్ల మనసు చలించిపోయి బ్లాక్ డేగా గుర్తించడం జరిగింది. నిజంగా చెప్పాలంటే గత ప్రభుత్వంలో దళితులను కేవలం జండాలు మోసే వారికగా ఓట్లు వేయుంచుకొనే వారిగా మాత్రమే పనిచేపించుకొని బానిసలుగా చూసి అణిచివేత గురి చేయడం తప్ప దళిత గిరిజనులకు అభివృద్ధి చేసింది శూన్యం. కూటమి ప్రభుత్వం గెలిచిన తర్వాత దళిత గిరిజనుల సమస్యను పరిస్కారం చేయాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి గారు 12-02- 2025వ తేదీన బాలుర, బాలిక ఎస్సీ హాస్టలు నిర్మించాలని ప్రపోజల్ పంపించడం అభినందనీయం. ఎస్సీ హాస్టళ్ళు పడిపోతే అద్దె భవనం తీసుకోకుండా నిర్లక్ష్యమే చేశారు. అదే పక్కన బీసీ హాస్టల్స్ పడిపోతే అద్దె భవనం తీసుకొని బీసీ విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పుడైనా పాలకవర్గాల దగ్గర ఉన్న దళిత నాయకుల తెలుసుకొని రాజకీయ పార్టీలకు అతీతంగా దళిత గిరిజన హక్కులు, సంక్షేమం,అభివ ృద్ధికి తోడ్పడాలి తప్ప విమర్శలకు కాదు అని మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు టౌన్ లో బాలుర, బాలిక ఎస్సీ హాస్టల్ ను నిర్మించి కమాటి, వాచ్మెన్ లలో మనుషులను ఏర్పాటు చేపించేంతవరకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం పోరాడుతుందని మాట్లాడం జరిగింది. కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు సంధ్యపోగు ఎర్రన్న మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జిబాబు మాదిగ జై భీమ్ఆర్పిఎఫ్ ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అబ్రాహాము మాదిగ, టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరిపోట పద్మక్క ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు ఆదామ్ మాదిగ మరియు బండారి మనోహర్, బజారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రోటో కాల్ పాటించని పోలీసు అధికారుల

## ప్రజా ప్రతినిధికి ప్రోటోకాల్ ఇవ్వని పోలీసు అధికారులు.

**జీవి మాల్ ఓపెనింగ్ లో లోపించిన రోటోకాల్.**

**కర్నూల్ ఎంపీ బస్తీపాటి నాగరాజుకి ప్రోటోకాల్ ఇవ్వని ఆదోని పోలీసులు.**

**సినీ తర అనసూయతో మంత్రముగ్ధులైన పోలీసు అధికారులు.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 14ఆదోని పట్నంలో ఆదివారం జీవి మాల్ ఓపెనింగ్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు చుక్కెదురు అయింది పోలీసులు మాత్రం సినీ తారాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు కానీ, ప్రజా ప్రతినిధులకు పోలీసులు ప్రోటోకాల్ పద్ధతులు పాటించలేదు సాక్షాత్తుగా కర్నూలు పార్లమెంటు సభ్యులు ప్రజలు చేత ప్రజల క్షేమం కోసం ప్రజల అభివ ృద్ధి కోసం పరిధి నుంచి ప్రజా నాయకులను విస్మరించిన ఇటువంటి అధికారులు ప్రజాస్వామ్యంలో ఉన్న ఒక ప్రజా ప్రతినిధులకు పోలీసు వాళ్ళు ఎందుకు ప్రోటోకాల్ పాటించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు అందుకోసమేమో ఎంపీ బస్తిపాటి నాగరాజ్ మధ్యలోనే వెళ్లిపోవడం ఆదోని ప్రజానీకానికి చర్చి నీయంగా మారింది ఈ విషయంపై ఉన్నత అధికారులు మీ చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి

## విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం.

రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసి మెడికల్ విద్యను మాఫియాగా కూటమి ప్రభుత్వం చేస్తుందని, విద్యార్థి విద్య వ్యతిరేక విధానాలను కూటమీ ప్రభుత్వం అవలంబిస్తే సహించేది లేదని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కే భాస్కర్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ లు హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పి డి ఎస్ యు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు జునిత్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ లు హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తుగా మారి నేడు ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం సరికాదని పేర్కొన్నారు. ఫీజు రిబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు పెండింగ్ లో ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ను దూరం చేసే జీవో 77 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాడు యువగలం పాదయాత్రలో మెడికల్ కళాశాలలో ప్రైవేట్ భాగస్వామ్య 107,108 జీవోలను రద్దు చేస్తామని ఇచ్చిన హామీ నేడు ఏమైందని వారు ప్రశ్నించారు. నేడు పిపిపి విధానం తీసుకొచ్చి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని చేయడం కలపడం పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమేనని వారు మండిపడ్డారు.

## దువ్వూరు మండలం నీలాపురం రైతుసేవ కేంద్రానికి యూరియా పంపించండి అని అధికారులను వేడుకుంటున్నరైతులు

దువ్వూరు మండలం సెప్టెంబర్ 14 పల్లె వెలుగు దాదాపు రెండు నెలలుగా యూరియా జాడ మా రైతు సేవా కేంద్రం లో లేదని వాపోతున్న దువ్వూరు మండల పరిధిలోని నీలాపురం రైతు సేవా కేంద్ర పరిధిలోని రైతులు నీలాపురం రైతు సేవ కేంద్రం పరిధిలో దాదాపు 7 గ్రామాలు నీలాపురం, దాసరి పల్లె, సుగాలి తండా, గరుగులు ఘనులు, మూడిళ్లపల్లె, చిన్న బాకరాపురం, రామ్ సాయి నగర్ మొదలగు గ్రామాలుఈ రైతు సేవా కేంద్రం కు సంబంధించి దాదాపు రెండు నెలల క్రింద ఏడు గ్రామాల రైతులకు ఇప్పటి వరకు కేవలం 444 బస్తాలు మాత్రమే పంపిణీఅంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో తెలుస్తుంది యూరియా కోసం తిప్పలు పడుతున్నామని ఆవేదనదాసరి పల్లె,రామ్ సాయి నగర్ గ్రామాలలో విస్తారంగా వరి సాగుదాసరిపల్లె లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా తమకు యూరియా రాలేదు కావాలని మండల వ్యవసాయ అధికారిని అడిగిన రైతులు ఆర్డర్ పెట్టాము వస్తుందని మండల వ్యవసాయ అధికారి చెప్పిన కూడా ఇప్పటివరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు మండలంలోని ఇతర రైతు సేవా కేంద్రాలకు మరియు ప్రైవేట్ డీలర్లకు వస్తున్న యూరియా తమకు ఎందుకు రావడం లేదని రైతులు అడుగుతున్నారు.వెంటనే ఉన్నత అధికారులు స్పందించి తమకు యూరియా వచ్చేలా చూడాలని వేడుకుంటున్న రైతులు.

## ఎమ్మెల్యే ఆదేశాల తో సీసీ రోడ్డు పనులు వేగవంతం.



బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 14 పల్లె వెలుగు బ్రహ్మం గారి మఠం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ చీకటివారిపల్లె నందు ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో టీడీపీ మండల యువ నాయకులు కానాల మల్లి కార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించారు. దశాబ్దాలుగా తమ గ్రామంలో ఏ అభివ ృద్ధి పని జరగలేదని ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్ చొరవతో తమ గ్రామం అభివ ృద్ధి చెందుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు గ్రామస్తులు క ృతజ్ఞతలు తెలిపారు.

## వారం ముందే దసరా వెలుగులు

### 20 స్తంభాలకు పైగా విద్యుత్ బల్బులు:

### గ్రామ సర్పంచ్ హుస్సేన్ బి -డి గురప్ప:



శిరివెళ్ళ : పల్లె వెలుగు-మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప అదివారం విద్యుత్ మరమ్మత్తు పనులను ముమ్మరంగా చేపించారు. గ్రామపంచాయతీ లోని పలు వార్డులలో వీధులలో విద్యుత్ బల్బులు కేబుల్ తదితర మరమ్మత్తు సమస్యలు ఎదురు కావడంతో విజయదశమి పండుగను ద ృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు వారం రోజులు ముందే విద్యుత్ వెలుగులు గ్రామంలో విరజిం మేళ తక్షణ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ డి గుర్రప్ప పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నిధులు రావడానికి ఆలస్యం అయినప్పటికీ సొంత నిధులతో గ్రామ ప్రజల శ్రేయస్సును ద ృష్టిలో పెట్టుకుని విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందరరేగా డి హుస్సేన్ బి గుర్రప్ప మాట్లాడుతూ విజయ దశమి పండుగ సందరరేగా గ్రామంలోని ప్రతి వాడ ప్రతి వీధిలో చివరి గడప వరకు విద్యుత్ వెలుగులు విరజిమ్మేళ తక్షణ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్.పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమై వాతావరణంలో మార్పు సంబంధించినందున క్రిమి కీటకాలు విషసర్పాల సంచారం అధికంగా ఉంటుందని గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి చెత్తాచెదారం నివాస ప్రాంతాల్లో నిలువ ఉండకుండా అప్రమత్తంగా జాగ్రత్తగా ఉంటూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య మెలకువలను పాటించాలని సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం మనోహర్ సీనియర్ నేత వంకదార పెద్ద సుబ్బు సత్యనారాయణ ఇతర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్న



**విషయాన్ని తెలుసుకొని ప్రతిపక్ష హోదాలో కూటమి ప్రభుత్వాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ప్రశ్నిస్తే**

**ఈ విషయం మీకు మింగుడు పడక అబద్ధాలు మాట్లాడడం సరికాదు**

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 100 పడకల హాస్పిటల్ పూర్తి చేస్తే**

**మీ ప్రభుత్వం పేరు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు తెలుసు**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 14 జగనన్న ప్రాణవాయువు కింద 25 లక్షలు తో ఆక్సిజన్ మిషన్ ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వంలో అది నిరుపయోగంగా ఉండిపోయింది బుట్టా రేణుక ప్రతిపక్ష హోదాలో ప్రశ్నిస్తే ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి అత్యవసరంగా హాస్పిటల్స్ సిబ్బందితో మున్సిపల్ అధికారులతోనూ సమస్యలపై మాట్లాడడం నిజం కాదా,ప్రజలకు ఓపి తీసుకోవడానికి ఇబ్బందిగా ఉంది అని చెప్పడం వల్ల తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేయడం ఇది నిజం కాదా బుట్టా రేణుక కి సలహాలు ఇచ్చే వాళ్ళు ఎవరూ లేరు ఇప్పుడున్న మీ కూటమి ప్రభుత్వంలో సరిగా లేక ఒక వ్యక్తి గురించి టిడిపి నాయకులు పలు విధాలుగా మాట్లాడుకుంటున్నారని అది తెలుసుకోవాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి పై నిన్నటి దినమున పెట్టిన ప్రెస్ మీట్ పై మండిపడ్డారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, మాజీ కౌన్సిలర్ మధుబాబు,చేనేత మల్లి, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 2003 సంవత్సరంలోశంకుస్థాపన చేసి శిల ఫలకాలకే పరిమితం చేసి వదిలేసి మరి 2019 కు ముందు మరొకసారి శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి వదిలేసిన ఘనత మీకు దక్కుతుందని, మా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గారు ఏఐఐబి నిధులు ద్వారా 12.60 కోట్లు మంజూరు చేయించి ఐదు సంవత్సరాల కాల పరిమితిలోనే పూర్తి చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కె దక్కుతుందని,ఈ విషయాన్ని తెలుసుకోకుండా టిడిపి ప్రభుత్వం పూర్తి చేసింది అనడం ఎంతవరకు సమంజసం అని, బుట్టా రేణుక ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించి అక్కడే ఉన్న సూపరిండెంట్ తో మాట్లాడి హాస్పిటల్లో ఉన్న మౌలిక వసతులు,సిబ్బంది కొరత గురించి తెలుసుకొని మాట్లాడిందని, మీ మాదిరిగా ఇంట్లో ఆర్.సి బిల్డింగ్ కింద కూర్చొని ప్రెస్ మీట్ పెట్టలేదని, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి మాట్లాడితే మీకు మింగుడు పడడం లేదని,ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గురించి ప్రజలను అడిగితే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ మీ పేరే చెబుతారని మీరు తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో జ్వరాలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ ద్వారా వర్షాలు పడి ఎమ్మిగనూరు పట్టణంలో గుంతలలో నీళ్లు ఆగి దోమలు ఎక్కువగా ఉండటంవల్ల దోమల కాటుకు గుర్రై ప్రజలకు మలేరియా డెంగు వ్యాధులు ప్రభలుతాయని ప్రజలను ద ృష్టిలో పెట్టుకొని మీరు శానిటరీ ఎక్కువగా చేయించాలని మాట్లాడితే మీరు ఎమ్మెల్యేగా ఉండి శానిటరింగ్ చేయించకుండా కల్లుబొల్లిమాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివ ృద్ధికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని బుట్టా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చిన ప్రజలకు కూర్చోవడానికి ఇబ్బందికరంగా ఉండడం వల్ల దాదాపు 300 కుర్చీలు, దుప్పట్లు పంపిణీ చేశామని, అత్యధిక విద్యార్థులు ఉన్న మాచాని సోమప్ప బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై బుట్టా ఫౌండేషన్ ద్వారా పనులు చేయిస్తామంటే కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుందని, బుట్టా రేణుక నియోజకవర్గ అభివ ృద్ధికి ఎల్లవేళల ముందుంటుందని, బుట్టా రేణుకు కి అవగాహన లేకుండా మాట్లాడటం అని అనడం ఎమ్మెల్యేకి ఎంతవరకు సమంజసమని, ఆమె ఐదు సంవత్సరాలుగా యం పి గా చేసిందని,ఆమె చేసే వ్యాపారాలలో దాదాపుగా 2000 మందికి ఉపాధి కల్పిస్తుందని, డీఎస్సీ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు భోజన వసతులు కల్పించిందని, నియోజకవర్గంలో నీటీ సమస్యలు తీర్చడానికి ఒక వాటర్ ట్యాంక్ అందుబాటులో పెట్టారని,ఎంతోమంది పేద విద్యార్థులకు చదువుకోడానికి ఆర్థిక సాయం చేస్తుందని, ఆమె గురించి మాట్లాడేటప్పుడు అన్ని తెలుసుకుని మాట్లాడాలని బి వి అంటే కేరాఫ్ అబద్దాలోని మండిపడ్డారు. ఒక డాక్టర్ గా చదివి క్రిటికల్ కేర్ యూనిట్ గురించి అవగాహన ఉండి దీనిపై ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని, ఒకసారి నేషనల్ హైవే ఉండాలని, మరోసారి నేషనల్ హైవేకు ప్రతిపాదన పెట్టానని అనడం సమంజసం కాదని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయ బజారి, పాల శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యూకే రాజశేఖర్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,నియోజకవర్గం అధ్యక్షులు నాగేంద్ర, పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు,ఎమ్మిగనూరు మండల యూత్ అధ్యక్షులు బసిరెడ్డి, కొనేండ్ల మండలం యూత్ అధ్యక్షులు జహంగీర్ భాష,జిల్లా బి సి సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాముడు, 18 వ వార్డు ఇంచార్జ్ సోమేష్, పట్టణ బీసీ సెల్ కార్యదర్శి మంజునాథ్, కనకవీడు చంద్రశేఖర్ ఆచారి, కార్యకర్తలు పాల్గొన్నారు




## కర్నూలు నగరంలో సహకార సంఘాల చైర్మన్ల సమావేశం

**జిల్లా సహకార చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని లిమర్యాదపూర్వకంగా కలసి:**

**పుష్పగుచ్చం అందిస్తున్న:**

**సహకార సంఘం అధ్యక్షురాలు కాటంరెడ్డి అరుణ**

శిరివెళ్ళ: పల్లె వెలుగు- కోయిలగుంట్ల గ్రామం ఆదివారం నాడు కర్నూలు నగరంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార సంఘం బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా సహకార సంఘం చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి అధ్యక్షతన సహకార సంఘం చైర్మన్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బోయల కుంట్ల గ్రామ సహకార సొసైటీ అధ్యక్షురాలు కాటంరెడ్డి అరుణ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆమె జిల్లా సహకార చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విష?వర్ధన్ రెడ్డి నూతనంగా బోయలకుంట్ల గ్రామ సొసైటీ చైర్మన్గా ఎన్నికైన అరుణ కు అభినందనలు తెలిపారు.ఈ సందరరేగా జిల్లా సహకార చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకులో అన్ని విధాల అభివ ృద్ధి సాధించేందుకు జిల్లా స్థాయిలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల స్థాయిలో సహకార చైర్మన్లు రైతులందరినీ ద ృష్టిలో ఉంచుకొని సమన్వయంతో, పారదర్శకంగా సేవలు అందించాలని ఆయన సూచించారు ప్రభుత్వం సహకార సంఘాల బ్యాంక్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలుసంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను కూడా ఆయన వివరించారు.



# ప్రజలతో పాటు జర్నలిస్టుల ఆరోగ్యం కోసం కృషి చేస్తాం





**- ముగిసిన సుంకిరెడ్డి**
**- మొబైల్ హెల్త్ క్యాంప్**
**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కటాస్క్ సి వో వో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి - జర్నలిస్టుల ఆరోగ్యం కోసం ఆలోచించిన నాయకుడు సుంకిరెడ్డి -**

## నియోజకవర్గ జర్నలిస్టులు

కల్వకుర్తి సెప్టెంబర్ 16, ( పల్లె వెలుగు ) నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ,చారకొండ మండలాల పాత్రికేయులకు కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సుంకిరెడ్డి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు విజయవంతంగా ముగిసాయి. హెల్త్ క్యాంపు లో 130 మందికి పైగా జర్నలిస్ట్ లు వారి కుటుంబసభ్యులకు ఆరోగ్య పరీక్షలు పూర్తి చేశామని సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, సమాజానికి అద్దం పట్టే వృత్తి చేస్తున్నారని,వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడానికి ఎక్కువ సమయం దొరకడం లేదని,ఈ నేపధ్యంలో జర్నలిస్టులు వారి కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, **ఈ క్యాంప్ లో..** సాధారణ ఆరోగ్య పరీక్షలు డయాగ్నొస్టిక్ టెస్టులతో వారి రిపోర్ట్ మేరకు పముఖ డాక్టర్లచే సలహాలు,సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది.240 మందికి పైగా జర్నలిస్ట్ సోదరులకు మా సేవలు అందాయని,మా ఆరోగ్య శిబిరం సేవలు ఉపయోగించుకొని, విజయవంతం చేసిన మీడియా మిత్రులందరికీ సుంకిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మీడియా మిత్రులతో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,రఘు,యాదయ్య, రమేష్ నాయక్,కొండల్ యాదవ్,శ్రీపతి,శేఖర్,శ్రీను,నాగిళ్ల శివ,మహేష్,కళ్యాణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్యమే జగమంత రక్ష..
## టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి. రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి సెప్టెంబర్ 14 పల్లె వెలుగు దినపత్రిక: కల్వకుర్తి లో గల ఐక్యత పౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి, వెల్దండ, చారగొండ మండలాల పాత్రికేయ మిత్రులకు ఉచిత ఆరోగ్య సేవలు , ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంపుకు వివిధ మండలాల నుంచి సుమారుగా 240 మందికి పైగా జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య సేవలు అందించామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులు సమాజానికి నిత్యం నిజాన్ని నిరంతరంగా అందించడానికి పరితపిస్తూ వారి ఆరోగ్యాలను లెక్క చేయకుండా కష్టపడుతున్నారు.నిత్యం ఒత్తిడితో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తుంటారు.వారి ఆరోగ్యాన్ని నావంతుగా కాపాడటానికి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆయన అన్నారు. సి బి పి, బైలు రూబిన్, క్రియాటిన్, కొలెస్ట్రాల్, కాల్షియం మొదలగు పరీక్షలు చేసి డయాగ్నొస్టిక్ టెస్ట్ రిపోర్ట్ లతో ప్రముఖ డాక్టర్లచే సలహాలు సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పాత్రికేయులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, రమేష్ నాయక్, కొండల్ యాదవ్, శ్రీపతి, శేఖర్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వివేక్‌వంశీకృష్ణ కృషి , రైల్వే సౌకర్యాల అభివృద్ధి.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 14, పల్లె వెలుగు డా. వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో, తెలంగాణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలన్న దృఢ సంకల్పంతో అనేక కొత్త రైళ్లు ప్రారంభం అయ్యేలా కృషి చేశారు. కొత్త రైలు సేవలు, కొత్త స్టాపులు కల్పించడం ద్వారా ప్రజల రోజువారీ ప్రయాణం మరింత సులభతరం అయ్యింది.

ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ, నేడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష? ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ కల్పించగలిగారు. ఇది మంచిర్యాల ప్రాంత ప్రజలకు చారిత్రాత్మకమైన, అత్యంత అవసరమైన సౌకర్యంగా నిలుస్తుంది.వివేక్ ప్రారంభించిన రైల్వే అభివృద్ధి యాత్రను వంశీ మరింత ముందుకు తీసుకెళ్లుతూ, ప్రాంతీయ అభివృద్ధి పట్ల తమ అంకితభావాన్ని మరోసారి రుజువు చేశారు పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గల ప్రజలు కితాభిస్తున్నారు.

**ఆహ్వానం** రేపు (సోమవారం) మంచిర్యాలలో తొలిసారిగా జరుగుతున్న వందే భారత్ రైలు హాల్టింగ్ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష? గారు, మంత్రి డా. వివేక్ వెంకటస్వామి గారు హాజరవుతున్నారు. మన మంచిర్యాల జిల్లా నుండి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రాత్మక వేడుకను ఘనవిజయవంతం చేయగలరని మనవి.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రకాష్ రితిన్స్ అకాడమీ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్

పల్లెవెలుగు/ జహీరాబాద్: నారాయణఖేడ్ నియోజకవర్గం చాప్ట ఖదీం గ్రామంలో డా.గడ్డం సాయిబాబా గారి కుమారుని జన్మదిన వేడుకలలో పాల్గొన్న రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారు మరియు మిత్ర బృందం కలిసి ఆ కుమారుని ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో బొంపల్లి శేకప్ప,ప్రభాకర్,అభిషేక్,ప్రశాంత్, షేతు,మార్టిన్ జాయ్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 2,737 కేసుల పరిష్కారం

## వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడి



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 14, ( పల్లె వెలుగు ) వనపర్తి జిల్లా పరిధిలోని వివిధ పోలీస్టేషన్లలో నమోదయి కోర్టు విచారణలో ఉన్న ఐపీసీ కేసులు 171 డ్రంక్ అండ్ డ్రైవ్ ఎం వి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 514 ఈ పెట్టి కేసులు 2007సైబర్ క్రైమ్ 45 కేసులలో 15,10,698 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం జరిగింది. సంబంధిత బాధితులకు సత్వర జరిగిందని ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి వనపర్తి జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 2,737 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టు కానిస్టేబుల్ ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్పై త్వరలో రివార్డ్స్ అందజేస్తామని ఎస్పీ తెలిపారు.

## మున్సిపాలిటీల పరిధిలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 14, పల్లె వెలుగు జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపల్ అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకులు, ఇతర పనులను వేగవంతం చేయాలని, మున్సిపల్ పరిధిలో పారిశుద్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి ఇంటికి నిరంతరంగా త్రాగునీటిని సరఫరా చేసేలా పనులను పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వార్డులలో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాయలింగు, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కంకర పరిచారు .. తారు మరిచారు దారి ఇలా.. ప్రయాణం ఎలా?



వెల్దండ సెప్టెంబర్ 14 పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని కొట్ర గేట్ నుండి తిమ్మినోనిపల్లి కి వెళ్ళే రహదారి గ్రామ ప్రజలు, వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.వర్షాలు పడిన ప్రతీసారీ రోడ్డు పై గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారయిందని,ప్రమాదాలకు నిలయంగా మారుతోందని, చిన్న వాహనాలతో పాటు పెద్ద వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి అన్నారు.విద్యార్థులు ప్రతీరోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బీటీ రోడ్డు మంజూరయినా పనులు నత్తనడకన సాగుతున్నాయి అంటూ గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.రోడ్డు పై కంకర పరిచారు తారు మరిచారు.ఇప్పటికైనా రోడ్డు మరియు భవనాల శాఖ అధికారులు స్పందించి తొందరగా రోడ్డు పనులు చేపట్టి ప్రయాణికుల అవస్థలు తప్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు.



మంచిర్యాల బ్యూరో , సెప్టెంబర్ 14, . పల్లె వెలుగు అర్హత గల జర్నలిస్టులు అందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగ%శీ% చేసుకోవాలని టి డబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, కార్యదర్శి సత్య గౌడ్ లు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో సభ్యులను ఉద్దేశించి వారు మాట్లాడారు.“మన వృత్తి ప్రజాసేవతో ముడిపడి ఉంది. అయితే మనలో చాలా మంది ఆర్థికంగా బలహీన వర్గానికి చెందినవారమే. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను కూడా అందరికీ చేరేలా చేయడానికి మనం కృషి చేయాలి” అని వారు పేర్కొన్నారు. , జర్నలిస్టులు కేవలం వార్తా సేకరణలోనే కాకుండా, సంఘటిత శక్తిని వినియోగించి అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలను సంప్రదించి జర్నలిస్టుల గృహావసరాల డిమాండ్‌ను సమర్పించాలని సభ్యులకు సూచించారు. జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు. మన సమస్యలను పరిష్కరించుకోవడానికి కూడా అదే ధోరణిలో ముందుకు సాగాలని,సంఘటిత కృషితోనే మన గృహావసర సమస్యలు పరిష్కారమవుతాయి” అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శానగొండ శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శి సందీప్ , వీరస్వామి,ఈసీ మెంబర్లు వేణుగోపాల్ ,సతీష్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### దర్శించుకున్న డిఎస్పి వెంకట్ రెడ్డి , మాజీ పాలకమండలి చైర్మన్ రాజశేఖర్ రెడ్డి



కల్వకుర్తి సెప్టెంబర్ 14, ( పల్లె వెలుగు ) ఉర్కొండ మండలంలోని ఊరుకొండ పేట శ్రీ అభయ ఆంజనేయస్వామిని ఆదివారం రోజు కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి ,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బేక్కెర రాజశేఖర్ రెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాలకమండలి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బంగారయ్య, రమేష్, అర్చకులు ఎక్స్ అఫీషియ నెంబర్ మహేష్ , అర్చకులు దత్తాత్రేయ శర్మ, ప్రవీణ్ శర్మ ,ఊరుకొండ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ లచ్చు నాయక్, కానిస్టేబుల్ హర్ష ,దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు వెంకట్ రామ్ రెడ్డి



కోయిలకొండ సెప్టెంబర్ 14 పల్లె వెలుగు తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు గార్లపాడు వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన టిడిపి, టిఆర్ఎస్, పార్టీలు స్వార్థ రాజకీయాల కోసం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించలేకపోయారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కరా?టక, మహారాష్ట్రలోని కొన్ని జిల్లాల్లో సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వస్తే, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం రావడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17 అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, మనోహర్, భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు చీకటితో ప్రమాదాల ముప్పు

### వాహనదారుల ఇబ్బందులు లైట్లు వెలగక పోవడం వల్ల సమస్యలు



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 14, ( పల్లె వెలుగు ) షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధిస్తున్నా, కేశంపేట బైపాస్ రోడ్డు మాత్రం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పగటి వేళల్లోనే వాహనదారులు రోడ్డు దాటడంలో కష్టాలు ఎదుర్కొంటున్న ఈ బైపాస్, రాత్రివేళల్లో లైట్లు వెలగకపోవడంతో మరింత ప్రమాదకరంగా మారుతోంది.స్థానికులు చెబుతున్నట్లుగా, సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు చాలా కాలంగా వెలగకపోవడంతో బైపాస్ రోడ్డుపై చీకటి అలుముకుంటోంది. దీంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోజూ చిన్న పెద్ద యాక్సిడెంట్లు జరుగుతుండగా, కొందరు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్ర గాయాలు పొందడం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత ఇండియన్ సడక్ అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాత్రివేళల్లో రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే వెంటనే ఐమాక్స్ లైట్లు వెలిగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్ మా కంపెనీలో ఒక్కసారైనా అడుగుపెట్టండి. కార్మికులు

## సంబంధిత అధికారుల నిర్లక్ష్యాలు మాకు ఇక చావే నా? మేనేజ్మెంట్ చేసే లోపాలు మా జీవితాలు బుగ్గిపాలేనా??? మిషన్ లో చేతిపడి నాలుగు వేలు పోయిన పట్టించుకోని యజమాన్యం

**జడ్చర్ల సెప్టెంబర్ 14, పల్లె వెలుగు** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం గొల్లపల్లి దగ్గర ఉన్న శ్రీ సల్ల సార్ బాలాజీ టెక్స్టైల్ ప్రైవేట్ లిమిటెడ్ గిన్నింగ్, స్పిన్నింగ్,ఫాబ్రిక్ గొల్లపల్లి, కాటన్ మిల్ లో కార్మికులు శనివారం ఉదయం ధర్నా చేసి మాకు రావాల్సిన జీతాలు మాకు కావాల్సిన ఇన్సూరెన్సులు తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. బాత్రూంలో భోజన వసతులు ఈఎస్ఐ కార్డు లేక విలవిలలాడుతున్న కార్మికులు. ఎనిమిది గంటలు చేయవలసిన పనిని 12 గంటలు పని చేపిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కంపెనీ యజమాన్యం.యూపీకి చెందిన నీరజ్ కుమార్ అనే యువకుడు పనిచేస్తున్న సమయంలో మిషన్లో చేతుపడి నాలుగు వేలు కట్టడం జరిగింది. నామమాత్రంగా చికిత్స చేయించి గాలికి వదిలేసిన కంపెనీ యజమాన్యం.మిల్లులలో పనిచేసే కార్మికులు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటారు,వాటిలో ముఖ్యమైనవి:తక్కువ వేతనాలు,సుదీర్ఘ పని గంటలు,సురక్షితం కాని పని వాతావరణం,అనారోగ్యం, బీమా సౌకర్యం లేకపోవడం, సామాజిక భద్రత లేకపోవడం, యజమానుల దోపిడీ,చట్టాల అమలులో లోపాలు,కార్మికుల హక్కులను రక్షించే వ్యవస్థల వైఫల్యం.కార్మికులు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు:

**ఆర్థిక సమస్యలు (ఆర్థిక సమస్యలు):**

తక్కువ వేతనాలు: కార్మికులకు కనీస వేతనాలు అందకపోవడం లేదా పరిశ్రమలో ఉన్న వేతనాల కంటే తక్కువ చెల్లించడం.జీవితాంతం రుణగ్రస్తత: తక్కువ ఆదాయం వల్ల కార్మికులు అప్పుల్లో కూరుకుపోతారు,అది వారి జీవితాంతం ఒక భారంగా మారుతుంది.పని పరిస్థితులు (పని పరిస్థితులు):సుదీర్ఘ పని గంటలు: పని గంటలు ఎక్కువగా ఉండటం,ఇది కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.సురక్షితం కాని పని వాతావరణం: యంత్రాల వద్ద ప్రమాదాలు,కాలుష్యం, ధూళి వంటివి కార్మికుల ఆరోగ్యానికి హానికరం.సామాజిక భద్రత లేకపోవడం: కార్మికులకు సామాజిక భద్రత, ఆరోగ్య బీమా,పెన్షన్ వంటి సౌకర్యాలు ఉండవు.

**యజమానుల దోపిడీ (యజమానుల దోపిడీ):** యజమానులు కార్మికులను దోపిడీ చేయడం,వారి హక్కులను కాలరాయడం సాధారణం.బాల కార్మికులు, మహిళా కార్మికులపై వేధింపులు,దోపిడీ వంటివి జరుగుతుంటాయి.చట్టాల అమలులో లోపాలు (చట్టాల అమలులో లోపాలు):కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ, వాటిని సరిగా అమలు చేయకపోవడం వల్ల కార్మికులు ఇంకా సమస్యలుఎదుర్కొంటున్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే సంఘాలు బలహీనంగా ఉండటం కూడా ఒక కారణం.సంబంధిత అధికారులు పట్టించుకోని కార్మికుల బాధలను తీర్చాలని అలాగే జిల్లా కలెక్టర్ మా కంపెనీకి ఒకసారి రండి మా పరిస్థితులను చూడండి.మాకు న్యాయం చేయండి అంటూ కార్మికులందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






## ఫీజు రీయింబర్స్మెంట్ బాకీ 10 వేల కోట్లు.. ఎల్లుండి నుంచి కాలేజీలు బంద్.

### ఒక్క రూపాయి విడుదల చేయని కాంగ్రెస్ సర్కార్. ఈ నెలాఖరులోగా ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు. రాష్ట్ర ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఫతి) హెచ్చరిక. 15 నుంచి కళాశాలల నిరవధిక బంద్కు పిలుపు. 16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు కూడా బంద్లోకి

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 14, పల్లె వెలుగు** కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. ప్రొఫెషనల్ కళాశాలలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో వాటి యాజమాన్యాలు ఆందోళన బాటపట్టాయి. ఈ నెల 15 నుంచి కళాశాలల నిరవధిక బంద్కు పిలుపునిచ్చాయి. ఈ నెలాఖరులోగా ఫీజులు చెల్లించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించాయి. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్ (ఫతి) ప్రతినిధులు శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డిని కలిసి నోటీస్ను అందజేశాయి. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో విసిగి వేసారిన కాలేజీల యాజమాన్యాలు కళాశాలల మూసివేతకే నిర?యించాయి. విద్యాసంస్థలన్నింటికీ మూకుమ్మడిగా తాళాలు వేయాలని ఫతి ప్రతినిధులు నిర?యించారు. ఈ నెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్ పాటిస్తామని, కాలేజీలను తెరవబోమని, తరగతులు చెప్పబోమని ప్రకటించారు.

## అనుకోని మరణాలు కుటుంబాలకు తీరని లోటు

### - పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**భూపాలపల్లి సెప్టెంబర్14పల్లెవెలుగు ప్రతినిధి:** అనుకోని మరణాలు కుటుంబాలకు తీరని లోటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో కాటమ్ సాంబయ్య గారు, సుల్తాన్పూర్ లో గ్రామంలో కొండ ధర్మయ్య గారు ఇటీవల వివిధ కారణాలతో చనిపోగా, వారి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. చనిపోయిన వారి చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ఎమ్మెల్యే ధైర్యంగా చెప్పారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్యపడొద్దని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా, జగ్గయ్యపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లెల్ల రాజిరెడ్డి గారికి కంటి ఆపరేషన్ అయి, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమాలల్లో మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తా




### - కొప్పుల, కాట్రపల్లి గ్రామాలల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..
### - రూ.1044 లక్షలతో బీటీ రోడ్లు మరియు బ్రిడ్జి నిర్మాణ పనులు..

**భూపాలపల్లి సెప్టెంబర్14 పల్లెవెలుగు ప్రతినిధి:** గ్రామీణాభివృద్దే లక్ష్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం శాయంపేట మండలం లోని కొప్పుల, కాట్రపల్లి గ్రామాలల్లో రూ.1044 లక్షలతో బీటీ రోడ్లు మరియు బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ముందుగా కొప్పుల గ్రామంలో బీటీ రోడ్డు కొప్పుల నుండి పరకాల చలివాగు పై నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.574 లక్షలు, కొప్పుల నుండి పరకాల పట్టణం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు రూ.213 లక్షలు, అనంతరం కాట్రపల్లి గ్రామంలో కాట్రపల్లి నుండి రాజుపల్లి గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు రూ.257 లక్షలతో నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కాట్రపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలి



**భూపాలపల్లి సెప్టెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ లోని సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం 20 వేలకు పైగా మొక్కలు నాటిన తొలి సివిల్ సర్వీసెస్ అధికారిగా అరుదైన రికార్డ్ సృష్టించారు. భూపాలపల్లిలోని మిలీనియం క్వార్టర్స్ వెనక ఉన్న సింగరేణి నర్సరీ మైదానంలో ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మొక్క నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంలో బలరాం 370 మొక్కలు నాటి ఈ మైలురాయిని చేరుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే, సీఎండీ పిలుపునిచ్చారు. ఈ చరిత్రాత్మక సాధనపై ఎమ్మెల్యే జిఎస్ఆర్ బలరాం ను అభినందించారు. కార్యక్రమంలో భూపాలపల్లి సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




## గుండెనొప్పి బాధితునికి బీఆర్ఎస్ నాయకులు జోగయ్య ఆర్థిక సాయం



**వెల్దండ సెప్టెంబర్ 14 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కొప్పు నరసింహ ఇటీవల అనారోగ్యానికి గురై గుండె నొప్పి రావడం జరిగింది. హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి రావడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు , తెలంగాణ ఉద్యమకారుడు కానుగుల. జోగయ్య కొప్పు.నరసింహ కుటుంబాన్ని పరామర్శించి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ.5000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమం జోగయ్య మాట్లాడుతూ ఆపత్కాల సమయంలో ఒకరికి ఒకరు సహకరించుకోవాలని, ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున బాధ్యత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి. నిరంజన్, అంజయ్య, సిరసనగండ్ల శేఖర్, మట్ట పర్వతాలు గౌడ్, మల్లేష్, అనిల్, యాదగిరి, శివరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్

### జిల్లాలో 1466 కేసుల రాజీ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి సెప్టెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ లు ఎంతగానో తోడ్పడుతాయని జయశంకర్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. ఆదివారం జయశంకర్ జిల్లాలో జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో నమోదైన 1466 రాజి పడదగిన కేసులను సవ్యంగా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కేసుల్లో ఇరు వర్గాలను రాజీ కుదిరిచి సమస్యలను సత్వర పరిష్కారం చేశారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు న్యాయం చేయడం లోక్ అదాలత్ ప్రధాన ఫలితం 15 సైబర్ క్రైమ్ కేసులలో రూ 88000/బిమొత్తాన్ని తిరిగి సైబర్ బాధితుల ఖాతాల్లో జమ చేయడానికి సంబంధిత బ్యాంకు నోడల్ అధికారులకు ఆర్డర్ కాపీలు పంపించడం జరిగిందని తెలిపారు. బాధితులకు ఈ సహాయం ఒక పెద్ద ఉపశమనంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే అదుతేమైన వేదిక చిన్న గొడవలు వివాదాలు కోర్టులో సంవత్సరాల తరబడి నిలవకుండా ఇరు వర్గాల రాజీమార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది అన్నారు. రాజీమార్గమే రాజమార్గమని భావన ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. జిల్లాలో జరిగిన ఈ లోక్ అదాలత్ లో కృషి చేసిన పోలీసు అధికారులు కోర్టు సిబ్బంది సైబర్ క్రైమ్ యూనిట్ను మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. లోక్ అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి నెలకొల్పడంలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు.

## నూతన గనులు రక్షణ, హక్కులు, హామీల అమలకు ఏఐటియుసి ఐక్య ఉద్యమాలకు కలసి రావాలి.

### గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, ( జి ఎల్ బి కే ఎస్ - ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర గౌరవ సలహాదారు. టి శ్రీనివాస్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 14, పల్లె వెలుగు** ఈరోజు గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో ఐ. కృష? అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా (జి ఎల్ బి కే ఎస్ - ఐఎఫ్టియు) గౌరవ సలహాదారు టి. శ్రీనివాస్, మాట్లాడుతూ.....సింగరేణి ఎన్నికల సందర్భంగా ఏఐటియుసి,ఐఎన్టియుసి సంఘాలు కార్మికులకు ఆదాయ పన్ను రద్దు,పెర్క్స్,సొంత ఇంటి పథకం,నూతనగనులు,వారసత్వ ఉద్యోగాలు,కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు,డిస్మిస్ కార్మికులకు ఉద్యోగాలు,ఈపి ఆపరేటర్లు,ట్రేడ్స్ మెన్, సూపర్వైజర్ల ప్రమోషన్స్, మారుపేర్ల కార్మికుల సమస్య ఆప్సెంటిజం పేరున డిస్మిస్ అయిన కార్మికుల వన్ టైం సెటిల్మెంట్ తదితర హామీలేవి నేటికి అమలుకు నోచుకోలేదని అధికార%శీ%లో ఉన్న పార్టీలకు అనుచితమైన ప్రాధాన్యత నిస్తూ సింగరేణిలో కార్మిక సంఘాల చట్టబద్ధమైన హక్కులు,గుర్తింపు ప్రాధాన్యతను యాజమాన్యం విస్మరిస్తుందని కార్మికులు ఎన్నుకున్న గుర్తింపు సంఘానికి కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం ఇవ్వాల్సిన గుర్తింపును ఇవ్వకుండా స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన అంగీకారాలను అమలు చేయడానికి మొండిగా నిరాకరించటం కార్మిక వ్యతిరేక మైనదని,గుర్తింపు సంఘంగా తమ హామీలను అమలు చేయించాల్సిన బాధ్యత ఏఐటియుసిపై ఉందని కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయించడానికి ఇప్పటికైనా ఐక్య పోరాటాల నిర్మాణానికి ఏఐటియుసి ముందుకు రావాలని వారు అన్నారు. ఈ సమావేశంలో జిఎల్ బికేఎస్ ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య,ఏ.వెంకన్న,డి.బ్రహ్మానందం,ఎండి. రాసుద్దీన్,గౌని నాగేశ్వర రావు,ఈ.నరేశ్,, జి.మల్లేష్,ఎస్.నర్సింగం,ఐ. రాజేశం,ఎం.సిద్దయ్య, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి లో ఈద్ ఈ మిలాద్ ఉన్ నబి కార్యక్రమం

**మల్కాజిగిరి పల్లె వెలుగు 14:** ఈద్ ఈ మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఎం జె కాలనీ వద్ద మజీద్ ఈ మహమ్మదీయ బేగం ఆధ్వర్యంలో జులూస్ నిర్వహించబడి షర్బత్ పంపిణీ జరుపబడింది. ఈ కార్యక్రమాన్ని ఘనంగా మజీద్ నిర్వాహకులు జరిపించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ మైనారిటీ నాయకులు షకీల్ ని నిర్వాహకులు సయ్యద్ విక్వార్ అహ్మద్ మహ్మద్ అబ్దుల్ రఫీక్, హఫీజ్ మహమ్మద్, నాసిర్ షరీఫ్, మరియు మహమ్మద్ అమర్ షరీఫ్ మరియు ఈ కార్యక్రమానికి ఇతర స్థానికులు కూడా భారీ ఎత్తులో పాల్గొనడం జరిగింది.

# మేడారం అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి సీతక్క





## - మంత్రి సీతక్క ఎస్పీ బైక్ పై జాతర నలు వీధుల్లో ప్రయాణించి అధికారులకు పలు సూచనలు

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14( పల్లె వెలుగు** పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ఆదివారం మేడారంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 150 కోట్లతో మేడారం అభివృద్ధికి కేటాయించగా క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను జిల్లా ఎస్పీ శబరిష్, జిల్లా కలెక్టర్ దివాకరతో కలిసి పరిశీలించారు. మేడారం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా ఎస్పీతో కలిసి బుల్లెట్ పై పర్యటించి పరిశీలించారు. జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించేందుకు బైక్ పై తిరుగుతూ ఎస్పీ, కలెక్టర్ లకు సూచనలు చేశారు. నిండు జాతర సందర్భంగా భక్తుల రద్దీతో ఏర్పడే అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యేక మార్గాల ద్వారా సమస్య పరిష్కారం చేసేందుకు పోలీసు అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. జాతర సందర్భంగా ప్రముఖుల రాకపోకల వల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర సమయంలో భారీగా చేరుకునే వాహనాల కదలిక, పార్కింగ్ సదుపాయాలు సమగ్ర ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర విజయవంతం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. జాతర విజయవంతానికి తన హోదాను పక్కన పెట్టి మంత్రి సీతక్క ఎస్పీ బైక్ పై జాతర నలు వీధుల్లో ప్రయాణించి అధికారులకు సూచనలు చేయడం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్న సీతక్కను మేడారం ప్రజలు అభినందిస్తున్నారు.





# రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాలతో ఎస్, డి, ఆర్, ఫ్, బృందాలు గాలింపు

**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు మంత్రి కొలుసు పార్థసారధి**

**నీరజ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకుంటుంది మంత్రి పార్థసారధి**



**నూజివీడుచీఫ్ బ్యూరో:సెప్టెంబరు:14 పల్లె వెలుగు** నూజివీడు మండలం తుక్కులూరు శివారు రామిలేరు వాగులో ప్రార్ధనా మందిరానికి వెళ్ళివస్తూ ప్రమాదవశాత్తు పడిపోయిన విద్యార్థిని బడిపాటి నీరజ అసూకి తెలియకపోవడంతో గాలింపు చర్యల కోసం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో పోలీస్ శాఖ మరియు రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది (య స్ డి ఆ ర్ ఫ్) చిన్నారి నీరజ అచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి తో మాట్లాడి అవసరమైన చర్యలు త్వరతగతిన చెప్పటాలని ఆదేశించారు.చిన్నారి అసూకి కోసం అవసరమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించి త్వరలో చిన్నారి అసూకి కనుగొని తల్లిదండ్రులకు సాధ్యమైనంత త్వరగా అప్పగించాలని ఆదేశించిన మంత్రివర్యులు. మంత్రి వర్యులు ఎప్పటికప్పుడు తహశీల్దార్, సబ్ కలెక్టర్, ఇతర ప్రభుత్వ యంత్రాంగాన్ని నిరంతరం పర్యవేక్షించమని ఆదేశించారు. చిన్నారి నీరజ తల్లిదండ్రులు సర్వేస్వరరావు దంపతులు కూలి పనులు చేస్తూ ఇద్దరు ఆడ బిడ్డలను చదివిస్తున్నారు. నీరజకు ఒక అక్క డిగ్రీ చదువుకుంటుండగా, నీరజ బి ఫార్మసీ, చదువుతుంది.మంత్రి కార్యాలయ సిబ్బంది మరియు అధికారులు గాలింపు చర్యలు చేస్తున్నారు.



# లోక్ సభ ర్యాంకిగ్స్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి 11వ ర్యాక్



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 14 . పల్లె వెలుగు ):**లోక్ సభలో పార్లమెంట్ సభ్యుల పరామేన్స్ రిపోర్ట్ ను పార్లమెంట్ ఆదివారం ఢిల్లీలో విడుదల చేసింది. 2024 జూన్ 24 నుంచి 2025 ఏప్రిల్ 4వ తేదీ వరకు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్న డిబెట్లు, అడిగిన క్వశ్చన్స్, అటెండెన్స్ ఆధారంగా ఈ ర్యాంకులను పార్లమెంట్ ఇచ్చింది. ఈ నివేదికలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి 11వ స్థానంలో నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మొత్తం 78 ప్రశ్నలు అడగగా, 09 చర్చల్లో పాల్గొన్నారు. అదేవిధంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు శాతం 82.35గా ఉందని పార్లమెంట్ నివేదిక విడుదల చేసింది. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి లోక్ సభలో 11 వ ర్యాంక్ రావడం పట్ల నంద్యాల పార్లమెంట్ పరిధిలోని టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# 28న ఒంగోలులో గిరిజన ప్రజా చైతన్య యాత్ర

## -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ సిరిజనులకు పిలుపు



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 14 .పల్లె వెలుగు ):**గిరిజన ప్రజా చైతన్య యాత్ర ఈనెల సెప్టెంబర్ 28వ తేదీన ఆదివారం ఒంగోలు జిల్లాలో అన్ని గిరిజన సంఘాల నాయకులతో కలిసి జిపిఎస్ జిపిఎస్ సంగం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.ఆదివారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయంలో ఆయన మీడియా ద్వారా మాట్లాడారు.ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులు మేధావులు, టీచర్లు కర్షకులు ఉద్యమకారులు పాల్గొని చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఈ యాత్ర మొదలుపెట్టి మూడు జిల్లాలు పూర్తిచేసుకుని నాలుగో జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన గిరిజన బ్రతుకులు ఏమాత్రం మారలేదని, మన దేశ సంస్కృతిని నాగరికతను నేటికీ కాపాడుకుంటూ ఆ మహోన్నత సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి సాటుతున్న ఏకైకజాతి గిరిజన జాతి అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు మన జాతి పెంపొందించేందుకు అందరం ఏకమై సంకటితం కావడానికి మేధావులతో అభిప్రాయ సేకరణ భవిష్యత్ కార్యాచరణ కొరకై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి పార్టీతో సంబంధం లేకుండా, సంఘాలకు అతీతంగా అందరు పాల్గొని గిరిజన హక్కులను కాపాడుకొని భవిష్యత్తు తరానికి భావితరాలకు ఉపయోగపడేలా ఉద్యమించాలని కోరారు.

# హాస్టల్స్ పై కలెక్టర్ దృష్టి సారించాలి ...

## జాతీయ మానవ హక్కుల కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్స్ లో జరుగుతున్నఅవకాతవకలు పలు సంఘటనల పై జిల్లా కలెక్టర్ దృష్టి సరించడం లేదు అని జాతీయ మానవ హక్కుల కమిటి ( ఎన్ హెచ్ ఆర్ సి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య పేర్కొన్నారు. ఆదివారం రోజున జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా తొట రాజయ్య ముఖ్య అతిది గా విచ్చేసి మాట్లాడారు.జిల్లా లోని ప్రభుత్వం బీసీ, ఎస్ సి , ఎస్టీ , మైనార్టీ ఇతరాత్ర హాస్టల్ పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించడం లేదని హాస్టల్ లో పిల్లలు ఫుడ్ పాయిజన్ తో బాధ పడటం, విధ్యుత్ షాక్ కు గురికావడం, అదేవిధంగా అన్య మత బోధనాలకు హాస్టల్ విద్యార్థులు బలి అవుతున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం బాధాకరం.ఈ జిల్లా లలో ప్రభుత్వ యంత్రంగం నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరించడం, హాస్టల్ లో పూర్తి స్థాయి లో వార్డెన్స్ లేకపోవడం ఇంచార్జ్ లుగా ఉన్న వార్డెన్స్ అధికారులను తప్పు ద్రోవ పట్టిస్తూ స్వంత కార్యాకలపాలు చేసుకోవడం సరియినా పద్ధతి కాదన్నారు. జిల్లా లోని ప్రతి ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ తో పాటు సిబ్బందినిపూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలనీ కొరారు.లేని పక్షంలో జాతీయ మానవ హక్కుల కమిటి ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యం గా మానసికంగా వేదనకు గురి చేస్తున్న ప్రతి ఒక్క అధికారిని కోర్టు మెట్లు ఎక్కిస్తామని వారు హేచ్చరించారు. జాతీయ మానవ హక్కుల కమిటి ఆధ్వర్యంలో సరియైన బుద్ది చెప్పక తప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర శోషల్ మీడియా కమిటి సభ్యులు అమృత అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు సంగెం రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి శిలపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఇంటికీ హైజీన్ కిట్లు..

**- ప్రత్యేక కరపత్రాలతో డయేరియాపై అవగాహన కల్పిస్తున్నాం**

**- క్షేత్రస్థాయిలోనే ప్రత్యేక అధికారుల నేతృత్వంలో బృందాలు**

**- ట్రాకింగ్, ట్రీట్‌మెంట్ విషయంలో అప్రమత్తంగా ఉన్నాం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** రాజరాజేశ్వరి పేటలో డయేరియాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఇంటింటికీ మినరల్ వాటర్ సరఫరా చేస్తుండగా, ప్రతి ఇంటికీ హైజీన్ కిట్లు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 11 వార్డు సచివాలయాలు, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు సబ్బులు, హ్యాండ్ వాష్, పినాయిల్‌తో పాటు పది చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కరపత్రాలతో డయేరియాపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. వైద్య శిబిరంలో, ఆసుపత్రిలోనూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నటు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అయితే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది చేస్తున్న సూచనలను ప్రజలు తప్పకుండా పాటించాలన్నారు. ఎవరికైనా రోగ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా అధికారులు, సిబ్బంది సహాయంతో వెంటనే చికిత్స తీసుకోవాలని సూచించారు. కేసుల ట్రాకింగ్, ట్రీట్మెంట్ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోనూ ఎక్కడా డయేరియా వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఏ సహాయం కావాలన్నా, సమాచారం కావాలన్నా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (91549 70454) నంబరుకు కాల్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ఎన్‌టీఆర్ జిల్లా - ఎరువుల బులిటెన్ (2025, సెప్టెంబర్ 14, 6 పీఎం)

**విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** ప్రస్తుతం జిల్లాలో అందుబాటులో ఉన్న ఎరువులు:- యూరియా : 3,638మెట్రిక్ టన్నులు- డీఏపీ : 1,226 మెట్రిక్ టన్నులు- మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (ఎంవోపీ) : 1,028 మెట్రిక్ టన్నులు- ఎన్‌పీకే : 10,747 మెట్రిక్ టన్నులు- ఎస్ఎస్‌పీ : 2,084 మెట్రిక్ టన్నులు- కంపోస్ట్: 83.6 మెట్రిక్ టన్నులు- ఎఫ్‌వోఎం: 29.71 మెట్రిక్ టన్నులు- మొత్తం : 18,838 మెట్రిక్ టన్నులు

# ఎన్‌టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 14, 2025

**ప్రశాంతంగా ముగిసిన సీడీఎస్, ఎన్‌డీఏ-ఎన్ఏ పరీక్షలు**

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** ఆదివారం విజయవాడలోని ఆరు కేంద్రాల్లో నిర్వహించిన యూపీఎస్సీ - నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ (2), కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ (2) పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, ఎస్ఆర్ఆర్–సీవీఆర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అభ్యర్థులకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. సీడీఎస్ పరీక్షకు సంబంధించి 672 మందికి, ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ పరీక్షకు సంబంధించి 718 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు చేయగా.. సీడీఎస్ పరీక్ష మూడు షిఫ్ట్‌ల్లోనూ, ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ పరీక్ష రెండు షిఫ్ట్‌ల్లో జరిగింది. సీడీఎస్ పరీక్ష మొదటి షిఫ్ట్‌లో 52.7 శాతం, రెండో షిఫ్ట్‌లో 53.1 శాతం, మూడో షిఫ్ట్‌లో 53.6 శాతం హాజరు నమోదు కాగా ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ మొదటి షిఫ్ట్‌లో 62.8 శాతం, రెండో షిఫ్ట్‌లో 62.7 శాతం హాజరు నమోదైంది. పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన లైజనింగ్, సూపర్‌వైజింగ్ తదితర అధికారులతో పాటు రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ప్రజా రవాణా, పోస్టల్ తదితర శాఖల అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ కూడా నగరంలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

# సెప్టెంబర్ 15వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

సెప్టెంబర్ 15వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను %వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని ..

# మీలాద్ ఉన్ నబి సందర్భంగా అన్నదానం



**కడప చీఫ్ బ్యూరో సెప్టంబర్ 14, పల్లె వెలుగు** కడప నగరంలోని 28వ డివిజన్ లో శామీర్ ఆధ్వర్యంలో ఆదివారం మిలాద్ ఉన్ నబి సందరేగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ .అమీర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు అలంకాన్ పల్లె లక్ష్మిరెడ్డి లు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సహోదరులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాల తో సీసీ రోడ్ల పనులు వేగవంతం.

**బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 14 పల్లె వెలుగు** బ్రహ్మం గారి మఠం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ చీకటివారిపల్లె నందు ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో టీడీపీ మండల యువ నాయకులు కానాల మల్లి కార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించారు. దశాబ్దాలుగా తమ గ్రామంలో ఏ అభివృద్ధి పని జరగలేదని ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్ చొరవతో తమ గ్రామం అభివృద్ధి చెందుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలో ఆడపిల్లను సురక్షితమైన మరియు అనుకూలమైన వాతావరణంలో రక్షించడం





**విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు**

భారతదేశంలో ఒక ఆడపిల్లను సురక్షితమైన మరియు అనుకూలమైన వాతావరణంలో రక్షించడం అనే అంశంపై రాష్ట్ర స్థాయి భాగస్వాముల సంప్రదింపుల సమావేశం -2025, ను ఆదివారం నాడు విజయవాడ లోని తుమ్మలపల్లి కాలాకేత్రం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి . జస్టిస్ ధీరజ్ సింగ్ థాకూర్, ముఖ్య అతిధిగా బొంబాయి హైకోర్టు జడ్జ్ శ్రీమతి.జస్టిస్ రేవతి మోహితే దేరే, .జస్టిస్ సుజాత, జేజేసి సభ్యులు,.జస్టిస్ రావినాథ్ తిల్హారి, చైర్ పర్సన్, జువెనైల్ జస్టిస్ కమీటీ మరియు జస్టిస్ చల్ల గునరంజన్, జేజేసి సభ్యులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ థాకూర్ మాట్లాడుతూ ఈ సమావేశం ఒక బాలిక సంరక్షణకు సంబంధించినదన్నారు. చరిత్రలోకి వెళితే, మహిళలు ఎలా బాధపడ్డారో మనం చూశామని, ముఖ్యంగా ఈ దేశంలో ప్రారంభంలో సతి సహగమనం అనే ఆచారం ఉండేదని, సామాజిక సంస్కర్త రాజా రామ్ మోహన్ రాయ్ కృషి వల్ల ఆ ఆచారం నిషేధించబడిందన్నారు. అనేక సంవత్సరాలుగా మహిళల బాధలు మరియు వేదనలు తగ్గినప్పటికీ, మహిళాలపై వివక్ష పూర్తిగా తొలగించబడలేదన్నారు. సాధారణంగా సంవత్సరాలుగా ఒక మహిళను ఎవరైతే ఎక్కువ లేదా బాలికను కుటుంబానికి ఆస్తిగా కాకుండా భారంగా చూసారో ఆ సమాజానికి ఆపాదించబడుతుందన్నారు. చాలా కుటుంబాలలో ఒక బాలికను బాధ్యతగా కాకుండా ఒక భారంగా పరిగణిస్తారు. బాలికలు కుటుంబానికి సహకరించలేరని, అందువల్ల వీలైనంత త్వరగా ఆమెకు వివాహం చేయాలనే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. అందువలన బాల్య వివాహాలు చాలా ఎక్కువగా ఉన్నాయన్నారు. బాలికల రక్షణ గురించి చట్టపరమైన ఫ్రేమ్ వర్క్ ఉన్నప్పటికీ, నిజ జీవితంలో దానికి కార్యరూపం అనుకున్నంత స్థాయిలో జరగడం లేదన్నారు. ప్రపంచ జాబితా ప్రకారం నేడు 90 మిలియన్ల మంది పిల్లలు లైంగిక హింసను అనుభవిస్తున్నారన్నారు, మరియు ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది మహిళలు మరియు పురుషులు వారి బాల్యంలో అలాంటి హింసకు గురయ్యారన్నారు. 1.6 బిలియన్ల మంది పిల్లలు తప్పకుండా వారి ఇంట్లో సంరక్షకుల ద్వారా హింసాత్మక శిక్షను భరిస్తున్నారన్నారు. హింసాత్మక క్రమశిక్షణను అనుభవించే పిల్లలలో మూడింట రెండు వంతులు శారీరక శిక్షకు మరియు మానసిక దూషణకు గురవుతున్నారన్నారు. నలుగురు చిన్న పిల్లల్లో ముగ్గురు తమ సంరక్షకుల ద్వారా క్రమం తప్పకుండా హింసకు గురవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పాఠశాలలో హింస ఉందని, దాదాపు 130 మిలియన్లు, 13 నుండి 15 సంవత్సరాల వయస్సు గల ముగ్గురిలో ఒకరి కంటే ఎక్కువ మంది విద్యార్థులు బెదిరింపులకు గురవుతున్నారన్నారు.. ప్రపంచంలోని పిల్లలలో 86% మందిని చట్టం ద్వారా శారీరక శిక్ష నుండి పూర్తిగా రక్షించబడలేదన్నారు. ఇప్పుడు ఆన్లైన్ లో 30 దేశాల్లోని యువకులలో మూడింట ఒక వంతు మంది ఆన్లైన్ వేధింపులకు గురవుతున్నట్లు నివేదించారు. 2020లో 153,000 కంటే ఎక్కువ వెబ్‌సైట్‌లు బాల లైంగిక వేధింపుల చిత్రాలను కలిగి ఉన్నట్లు నివేదించబడ్డాయని , ఇది అంతకు ముందు సంవత్సరం కంటే 16% ఎక్కువని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా లైంగిక హింస విస్తృతంగా ఉందని, సుమారుగా 15 మిలియన్ల మంది కౌమార బాలికలు 15 నుండి 19 సంవత్సరాల మధ్య బలవంతపు లైంగిక సంబంధాన్ని లేదా ఇతర బలవంతపు లైంగిక చర్యలను వారి జీవితకాలంలో అనుభవించారని తెలిపారు. అంగవైకల్యాలు కలిగిన పిల్లలు వైకల్యం లేని పిల్లల కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ హింసకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక ప్రకారం వారిలో 90% మంది కుటుంబానికి తెలిసిన వారిచే దాడికి గురయ్యారని, ఇది చాలా భయంకరమైనదన్నారు.కాబట్టి సరైనది ఏమిటో, తప్పేమిటో తెలియని చిన్న పిల్లలు అర్థం చేసుకోలేని వారు కుటుంబానికి తెలిసిన వారిచే దాడి చేయబడతారు మరియు దోపిడీ చేయబడతారు. వారు దగ్గరి బంధువు కావచ్చు, ఇంట్లో పనిమనిషి కూడా కావచ్చు. కాబట్టి పిల్లలను బయటి వ్యక్తుల నుండి రక్షించడమే కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అంతే కాకుండా విద్యాశాఖ పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్యంగా తొమ్మిదవ మరియు 10వ తరగతిలోని బాలురకు పోక్సో చట్టంలోని నిబంధనల యొక్క తీవ్రమైన ప్రభావాల గురించి సున్నితంగా అవగాహనా కల్పించడం చాల అవసరమన్నారు. ఎందుకంటే పిల్లల్లో చాలా మంది ఆ యుక్తవయసు కాలంలో ఇష్టానికి లోనై, పోక్సో చట్టంలోని కఠినమైన నిబంధనలకి వ్యతిరేకంగా ప్రవర్తించి వాళ్ళ జీవితాన్ని పాడు చేసుకునే అవకాసం ఉందన్నారు. లింగ వివక్ష తగ్గాలని, ఒక బాలిక ఉంటే, ఆమె ఒక మగపిల్లవాడి కంటే ఎక్కువగా తల్లిదండ్రులకు సేవ చేయగలదని అన్నారు. 18 సంవత్సరాల వరకు ఉన్న బాలికలను వారి చదువులను కొనసాగించడానికి మరియు వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆడపిల్ల పాఠశాలలో కానీ, ఇంట్లో ఇరుగు పొరుగు వారి ద్వారా బాధపడుతుంటే, ఆమెను పోక్సో చట్టం కింద అనుసరిస్తున్న ఎవరైనా సరే, లైంగిక వేధింపులు జరిగితే, బాలికను రక్షించడానికి హెల్ప్ లైన్ నంబర్ 1981 లేదా 1098 ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. జస్టిస్ రేవతి మోహితే దరే, న్యాయమూర్తి, బాంబే హైకోర్టు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి వాటాదారుల సమావేశం 2025కి ఆహ్వానించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. మన రాజ్యాంగం, ఆర్టికల్ 39 ద్వారా ప్రతి పిల్లవాడికి జీవించే హక్కును కల్పించిందని, గౌరవం, సమానత్వం మరియు దోపిడీ నుండి రక్షణ మరియు ఆరోగ్యకరమైన వాతావరణంలో అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పించిందన్నారు. ఆర్టికల్ 15(3) ప్రత్యేకించి ఆడపిల్లలు మరియు మహిళల కోసం రుపొంచిందబడిందన్నారు. బాలికను రక్షించడానికి రాజ్యాంగపరమైన హామీలు మరియు చట్టాలు ఉన్నాయని, కానీ మనం నిజంగానే ఒక బాలికకు సురక్షితమైన మరియు ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని అందించగలిగామా అని ప్రశ్నించారు.లైంగిక దోపిడీతో సహా ఏ విధమైన హింసకు గురికాకుండా వృద్ధి చెందడానికి, ఒక బాలికను రక్షించడానికి ఉపయోగించగలిగే అనేక వ్యూహాలు ఉన్నాయని, మొదటి వ్యూహం పి ఓ సి ఎస్ ఓ చట్టం అమలు చేయడం, బాల్య వివాహాల నిషేధ చట్టం మరియు బాలికలను రక్షించడానికి రూపొందించబడిన ఇతర చట్టాలన్నీ, పోలీసు అధికారులు మరియు న్యాయ అధికారులకు ప్రత్యేక శిక్షణతో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రెండవ వ్యూహం విద్యను అందించడం, నైపుణ్యాల అభివృద్ధి మరియు బాలికలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా వారి హక్కులను నొక్కి చెప్పడానికి మరియు వారి కోసం నిలబడేలా చేయడానికి వీలు కల్పిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, విద్య ద్వారా బాలికలను శక్తివంతం చేయడమన్నారు. మూడవ వ్యూహం కమ్యూనిటీ నాయకులను నిమగ్నం చేయడం. బాలికలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడటానికి తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రభావశీలురు. లింగ సమానత్వాన్ని మరియు గౌరవాన్ని ప్రోత్సహించడానికి మరియు ప్రస్తుత పక్షపాతాలను సవాలు చేయడం అనేది అందరి సామూహిక బాధ్యత అన్నారు. మరొక వ్యూహం ఏమిటంటే, ప్రభుత్వ సంస్థలు, ఎన్జీవోలు మరియు ప్రైవేట్ రంగ సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని పెంపొందించడం, సురక్షితమైన మరియు అనుకూలమైన వాతావరణం యొక్క ప్రభావాన్ని పెంచాలన్నారు. ఈ వ్యూహాలన్నిటిని ముందుకు తీసుకెళ్లడానికి, భాగస్వాముల పాత్ర చాలా అవసరమన్నారు. బాలికకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు సమర్థవంతంగా అమలు చేయబడటం తప్పనిసరి అన్నారు. దీని కోసం వనరులు కేటాయింపు చాలా ముఖ్యమని అలాగే బాగస్వాములందరు ముఖ్యంగా లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరియు న్యాయాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని మరియు బాలికలకు సంబంధించిన సమస్యలపై వారికి అవగాహన కల్పించాలన్నారు. మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, ప్రభుత్వం యొక్క విద్యా శాఖ విద్య మరియు అవగాహన ద్వారా బాలికా సాధికారతను ప్రోత్సహించాలి. చట్టం గురించి తెలియకపోవడం ఎటువంటి మినహాయింపు కాదని మనందరికీ తెలుసు. కానీ జీవితంలో వాస్తవం ఏమిటంటే, చాలా మంది పిల్లలు, ముఖ్యంగా లైంగిక దాడికి పాల్పడే బాలురు, చట్టం గురించి మరియు వారి చర్యల పరిణామాల గురించి తెలియదన్నారు. రఅందువలన, విద్యా శాఖ భాగస్వాముల సమన్వయంతో పాఠశాలలు మరియు కళాశాలల్లో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో చట్టాలపై అవగాహన కల్పించడానికి నిర్మాణాత్మక అవగాహన కార్యక్రమాలను చేపట్టడం చాలా ముఖ్యమని తెలిపారు. తొమ్మిది మరియు పదో తరగతుల విద్యార్థులు మరియు కళాశాల విద్యార్థులకు పోక్సో చట్టం మరియు దాని పరిణామాలపై అవగాహన కల్పించాలని కోరారు. బాలికను కాపాడడం అనేది ఎంపిక కాదని, ఇది రాజ్యాంగపరమైన, నైతిక మరియు సామాజిక బాధ్యత అని తెలిపారు. బాలిక సురక్షితంగా లేకపోతే మనం పురోగతి గురించి మాట్లాడలేమని, ప్రతి బాలిక భవిష్యత్తు గౌరవం, సమానత్వం మరియు భద్రతతో కూడుకున్నదని తెలిపారు.. ప్రతి బాలిక సురక్షితమైన మరియు ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కలిగి ఉండేలా చూడటం మనకు, మన సమాజానికి మరియు మన దేశానికి చాల అవసరమన్నారు. శ్రీ.జస్టిస్ రావినాథ్ తిల్హారి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక సమావేశం యొక్క ఉనికి బాలికను సంరక్షించడం అనేది కుటుంబం లేదా ప్రభుత్వం యొక్క బాధ్యత మాత్రమే కాదు, మనందరికి సంబంధించిన సామూహిక నైతిక మరియు రాజ్యాంగ పరమైన కర్తవ్యం అని తెలిపారు. చట్టం, విధానం మరియు సామాజిక అవగాహనలో మన దేశం అసాధారణమైన పురోగతిని సాధించినప్పటికీ, బాలికలు ఇంకా ప్రత్యేకమైన దుర్బలత్వాలను ఎదుర్కొంటున్నారన్నారు. ఎవరికీ కూడా నిరాకరించకూడని భద్రత, విద్య, ఆరోగ్యం మరియు అవకాశాలను చాలా మందికి దూరం చేస్తున్నారు. అనేకసార్లు, వారి కలలు ఎగిరే అవకాశం రావడానికి ముందే ఆగిపోతాయని, ఈ సంప్రదింపుల సమావేశం కేవలం ఒక అధికారిక వ్యాయామం మాత్రమే కాదు ఇది మన భాగస్వామ్య స్పృహకు ఒక రిమైండర్ అని అన్నారు. ప్రతి బాలిక తన సామర్థ్యాన్ని చేరుకోవడానికి సురక్షితంగా, సాధికారతతో ఉన్న ప్రపంచాన్ని మనం ఇవ్వగలుగుతున్నామా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బాల న్యాయ కమిటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రాష్ట్ర న్యాయ సేవల అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా మనం బాలికల రక్షణను బలోపేతం చేయవచ్చున్నారు. చట్టాలు మరియు విధానాలు బాలిక రక్షణకు వెన్నుముక లాంటివన్నారు. ఒక బాలికను రక్షించడంలో మనం విఫలమైనప్పుడు, మనం ఇక్కడ మాత్రమే విఫలం కాము, మన రాజ్యాంగం సమర్థించే న్యాయం మరియు సమానత్వం యొక్క వాగ్దానాన్ని కూడా మనం విఫలం చేసినట్లేనన్నారు. ఒక సురక్షితమైన విద్యావంతురాలైన బాలిక ఒక శక్తివంతమైన స్త్రీగా ఎదుగుతుంది మరియు ఒక శక్తివంతమైన మహిళ కుటుంబాలను, సమాజాలను మరియు దేశాన్ని మారుస్తుంది. ఆమెను రక్షించడం అందువల్ల ఒక దాతృత్వం కాదు, కానీ మన సమాజం మరియు దేశం యొక్క పురోగతి మరియు గౌరవంలో పెట్టుబడి అని తెలిపారు. న్యాయవ్యవస్థ, ప్రభుత్వం, పౌర సమాజం మరియు సంఘంలోని వాటాదారులు కలిసికట్టుగా పనిచేయడం ద్వారా ప్రతి బాలిక సురక్షితంగా, గౌరవంగా మరియు కలలు కనే స్వేఛను అనుభవిస్తున్న భారతదేశాన్ని సృష్టించగలమని అన్నారు. జస్టిస్ వి సుజాత మాట్లాడుతూ ఆడపిల్ల లేని ప్రపంచం నీరు లేని ప్రపంచం వంటిదన్నారు. ఈ కార్యక్రమం ఒక అవగాహనకు పిలుపు, ఒక చర్యకు పిలుపు మరియు అన్నింటికంటే ఆడ పిల్లల ప్రాముఖ్యతను చాటి చెప్పే ఒక వేడుక అని తెలిపారు. ఒక అమ్మాయి కొంతమంది కుమార్తె మాత్రమే కాదు, ఆమె ఒక సృష్టికర్త మరియు ఒక ఆవిష్కర్త. మనం ఒక అమ్మాయికి విద్యను అందించినస్తే ఒక తరానికి విద్యను అందించినట్లు, ఒక అమ్మాయిని శక్తివంతం చేస్తే ఒక దేశాన్ని శక్తివంతం చేసినట్లన్నారు. బాలికలు తమ చుట్టూ ఉన్న ప్రపంచానికి సమతుల్యతను తీసుకువస్తారు. ఇటువంటి అపారమైన విలువలు ఉన్నప్పటికీ చాలా మంది బాలికలు వివక్ష మరియు నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు ప్రతి ఆడపిల్లలను రక్షించడానికి, శక్తివంతం చేయడానికి మరియు ఉద్ధరించడానికి చట్టం, సమాజం మరియు వ్యక్తిగత భాగస్వాములు అందరూ కలిసి ఒక బాధ్యత వహించాలన్నారు. ఒక అమ్మాయిని సురక్షితంగా కాపాడుకోవడం అంటే హానికర సమయాల నుండి రక్షణ గురించి మాత్రమే కాదు, ఎదగడానికి కలలు కనే స్వేఛను ఇస్తూ, వాటిని చేరుకోవడానికి సహకరించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఆడపిల్లలను గౌరవంగా చూసుకోవడం,

సమాన అవకాశాలు ఇవ్వడం మరియు సురక్షితమైన మరియు సహాయక వాతావరణంలో పెంచడం మన సామూహిక కర్తవ్యం అని గుర్తు చేసారు.లింగ వివక్ష, హింసకు గురిచేయడం, బాల్య వివాహాలు, విద్యను తిరస్కరించడం మరియు ఇతర రకాల అసమానతల నుండి మాత్రమే కాకుండా ప్రతి అమ్మాయిని రక్షించడానికి, శక్తివంతం చేయడానికి మరియు ఉద్ధరించడానికి సామూహిక బాధ్యత వహించాలన్నారు. ఆడపిల్లని గౌరవించడం ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు, ఎందుకంటే ఇల్లు అనేది ప్రతి బిడ్డ యొక్క మొదటి పాఠశాల, తల్లిదండ్రులు మొదటి ఉపాధ్యాయులు కాబట్టి, వారు బాలురుకు ప్రతి అమ్మాయిని గౌరవంగా మరియు దయతో చూసుకోవాలని మార్గనిర్దేశం చేయాలి. తల్లిదండ్రులు బాలురు మరియు బాలికలను సమాన ప్రేమ, గౌరవం మరియు అవకాశాలతో చూడడం కూడా చాలా అవసరం అని, ఆడపిల్లకుసరైన మార్గాన్ని చూపించి నట్లయితే ఆమె ప్రపంచాన్ని జయించగలదన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలిక సంరక్షణ కొరకు కావాల్సిన నాయపరమైన సేవలు మరియు వివిధ అంశాలపై పలువురు ఐఏఎస్ మరియు జువైనెల్ జస్టిస్ కమిటీ సభ్యులు చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ ప్రభుత్వ శాఖల అధిపతులు, ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తులు మరియు ఇతర న్యాయాధికారులు, ఎన్జీవోలు మరియు బాలికలతో సహా వివిధ విభాగాల సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.












# తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణం




## రోజుకు లక్ష మంది రాకపోకలు సాగించేలా బస్ స్టేషన్ కమర్షియల్ కాంప్లెక్స్, ఈవీ చార్జింగ్ స్టేషన్లతో డిజైన్లు నమూనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు

రోజురోజుకు పెరుగుతున్న యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలని, అన్ని సౌకర్యాలతో ఆకట్టుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా బస్ బే ఉండాలని, హెలిపాడ్ సౌకర్యంతో పాటు, రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీ ప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు 2 ఏర్పాటు చేయాలని, సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలు తీర్చుకునేలా చూడాలన్నారు. మొత్తం 13 ఎకరాల విస్తీర?ంలో నిర్మించ తలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది నిత్యం రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేయాలన్నారు. భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రికల్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతీ బస్సుకు చార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. దీనికి సంబంధించి మొత్తం 5 మోడల్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. వాటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. దీనికోసం స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని బస్ స్టేషన్లు ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచనలు చేశారు.

# చంద్రగిరి కోటలో జాతీయ సదస్సుకు హాజరైన వారికి ఆతిథ్యం




తిరుపతి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు

తిరుపతి జిల్లా, తిరుపతి లో నిర్వహిస్తున్న "మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" లో భాగంగా ఆదివారం రాత్రి చంద్రగిరి మండల కేంద్రం లోని చంద్రగిరి కోట నందు సదస్సుకు విచ్చేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన డెలిగేట్లకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఆతిధ్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి కోట విశేషాలను తెలుపు సౌండ్ అండ్ లైట్ కార్యక్రమాన్ని సభ్యులకు ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి.పురందేశ్వరి, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ కు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ సి. అయ్యన్నపాత్రుడు,ఉప సభాపతి రఘురామ క ృష?ంరాజు,ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర లకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్, ,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను సతీ సమేతంగా ఆహ్వానిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి, చిత్తూరు ఎమ్మెల్యే లు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, గురజాల జగన్మోహన్ ,తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి.తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య,తిరుపతి, అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువంశీ,గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి,శ్రీకాళహస్తి ఆర్డిఓలు రామ్మోహన్ ,భాను ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ రీజన్ డైరెక్టర్ రమణ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధికారులు మరియు సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు తదితరులు.




# రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్



## 4వ కానారేన్సులో అంశాల వారీగా శాఖలపై సమీక్ష వృద్ధిరేటు, పౌర సేవలు, ప్రభుత్వ పథకాలపై దిశానిర్దేశం చేయనున్న సీఎం చంద్రబాబు

అమరావతి, చీఫ్ బ్యూరో సెప్టెంబరు 14 పల్లె వెలుగు ఈ నెల 15,16 తేదీల్లో రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 4వ కలెక్టర్ల కానారేన్సు జరుగనుంది. సచివాలయం ఐదో బ్లాక్ లో ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ల కానారేన్సు ప్రారంభం కానుంది. పౌరసేవలు, పథకాల అమలుపై జిల్లాల వారీగా జవాబుదారీతనం ఉండేలా ఈ కానారేన్సు నిర్వహించాలని సీఎం ఇప్పటికే ఆదేశించారు. ఆమేరకు అధికారులు కలెక్టర్ల కానారేన్సులో సమీక్ష చేసేందుకు అంశాల వారీగా శాఖలను విభజించి ప్రజెంటేషన్లు రూపొందించారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 15 తేదీన జీఎస్డీపీపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ప్రాథమిక రంగం నుంచి వ్యవసాయం అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవల రంగంలో భాగంగా పర్యాటకం, హౌసింగ్ తదితర శాఖల పురోగతి ఆయా జిల్లాల్లో ఎలా ఉందన్న అంశాన్ని కలెక్టర్ల నుంచి తెలుసుకోనున్నారు. రెండో అంశంగా సంక్షేమం, సూపర్ సిక్స్ పథకాలు, అన్నా క్యాంటీన్లు, పీ4 తదితర అంశాల అమలు ఎలా ఉందన్న దానిపై సమీక్ష జరుగనుంది. మూడో అంశంగా లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగంగా రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, సాగునీటి ప్రాజెక్టులు, ఇంధనం తదితర అంశాల పురోగతిపై వివరాలను తెలుసుకోనున్నారు. నాలుగో అంశంగా స్వర్ణాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, పంచాయితీరాజ్, మున్సిపల్ తదితర అంశాలపై ప్రజెంటేషన్ తో పాటు జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి ఏమిటన్న దానిపై కలెక్టర్ల నుంచి సీఎం వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ఇక రెండో రోజు 16 తేదీన ఐదో అంశంగా మానవ వనరుల అభివృద్ధి, వైద్యారోగ్యం, విద్య, స్కిల్ డెవలప్మెంట్ పై ప్రజెంటేషన్ తో పాటు కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ఆరో అంశంగా ఐటీ, క్వాంటం వ్యాలీ, ఆర్టీజిహెచ్, వాట్సప్ లో పౌరసేవలు, డేటా లేక్, ఏఐ తదితర అంశాలను చర్చించనున్నారు. ఏడో కేటగిరీలో ఆదాయార్జన శాఖలైన రెవెన్యూ, భూములు, స్టాంపులు రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, అటవీ, ట్రాన్స్ పోర్టు, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖలపై జిల్లాల వారీగా వివరాలు తెలుసుకోనున్నారు. ఇక 8 వ అంశంగా రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్షించి సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం ప్రభుత్వ విభాగాలు అందించే పౌర సేవలపై ప్రజల్లో సంతృప్త స్థాయిపైనా చర్చించనున్నారు.

### హైదరాబాద్‌లో కుండపోత వాన... ఇద్దరి గల్లంతు

భాగ్యనగరాన్ని ఆదివారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. గంటల వ్యవధిలోనే కురిసిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది. ఈ వర్షం కారణంగా వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న విషాద ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు నాలాల్లో కొట్టుకుపోగా, వారిలో ఒకరు మరణించారు. మరో ఇద్దరి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. వివరాల్లోకి వెళితే, హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అఫ్జల్‌సాగర్ నాలా ఉద్ధృతంగా ప్రవహించడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ప్రమాదవశాత్తు నాలాలో పడిపోయిన తన మామను రక్షించేందుకు ప్రయత్నించిన అల్లుడు కూడా వరద ప్రవాహానికి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, విపత్తు స్పందన బృందాలు గల్లంతైన మామాఅల్లుళ్ల కోసం గాలింపు చర్యలు

# మీ ఫోన్‌కీ ఇలాంటి మెసేజ్ వచ్చిందా? ఫేక్ లింక్‌లతో జాగ్రత్త!: కేంద్రం.

ఇంటర్నెట్ డెస్క్:చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకీ మితిమీరిపోతున్నాయి. అమాయకులకు సైబర్ వల విసిరి వారి బ్యాంకు ఖాతాలను గుల్ల చేసేస్తున్న ఘటనలు(%జఎఎవతీ ఎతీఱఎవ%) నిత్యకృత్యంగా మారిపోయాయి. ఫోన్లకు నకిలీ సందేశాలతో పాటు ఫిషింగ్ లింక్‌లను పంపడం ద్వారా సైబర్ కేటుగాళ్లు సరికొత్త మోసాలకు తెగబడుతున్నారు. తాజాగా 'ఇండియా పోస్ట్' (%×అఎఱఎ్రాశీర్%) పేరిట ఫేక్ మెసేజ్‌లు పంపి దోపిడీకి ప్రయత్నిస్తుండటంపై కేంద్రం అప్రమత్తమైంది. పార్శిల్ వచ్చిందని ఆశచూపి.. అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకోవాలంటూ పంపిస్తోన్న మోసపూరిత లింక్‌లపై క్లిక్ చేయొద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. (%ఖీఝషఔ జష్ట్రవఛఎ).'మీ ప్యాకేజీ గోదాంకు చేరుకుంది. రెండుసార్లు మీకు డెలివరీ చేసేందుకు ప్రయత్నించినా అడ్రస్ సమాచారం అసంపూర?ంగా ఉండటం వల్ల కుదరలేదు. ఈ కింద ఇచ్చిన లింక్‌పై క్లిక్ చేసి మీ వివరాలను 48గంటల్లోగా అప్‌డేట్ చేసుకోండి. లేదంటే మీ ప్యాకేజీ తిరిగి వెళ్లిపోతుంది. మీ అడ్రస్‌ని అప్‌డేట్ చేసిన 24గంటల్లోగా మీ ప్యాకేజీ రీ-డెలివరీ అవుతుంది" అని 'ఇండియా పోస్ట్' పేర్కొన్నట్లుగా అమాయకులన్ని మోసం చేసే ప్రయత్నంతో సైబర్ నేరగాళ్లు నకిలీ సందేశాలను పంపుతున్నారని పీఐబీ తెలిపింది. అయితే, ఇది పూర్తిగా నకిలీ మెసేజ్ అని స్పష్టం చేసింది. వస్తువులను డెలివరీ చేసేందుకు ఇండియా పోస్టు ఇంటి అడ్రస్‌ను అప్‌డేట్ చేయాలని ఎప్పుడూ మెసేజ్‌లు పంపదని గుర్తుంచుకోవాలని ప్రజలకు సూచించింది. ఇలాంటి మోసపూరిత లింక్‌లపై క్లిక్ చేయొద్దని కోరింది.

# ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్ గా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ అందుకున్న నారా దేవాన్ష్

## లండన్ లోని వెస్ట్ మినిస్టర్ హాల్ లో అవార్డ్ అందుకున్న దేవాన్ష్ అవార్డ్ ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ చాలా గర్వంగా ఉందని, ఇదో ప్రత్యేకమైన ఘనతని వ్యాఖ్య



అమరావతి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తనయుడు, పదేళ్ల యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ చదరంగంలో అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్ ను వేగంగా పరిష్కరించడం ద్వారా ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్ గా ప్రపంచ రికార్డ్ సాధించినందుకు గాను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్స్-2025 అందుకున్నాడు. లండన్ లోని వెస్ట్ మినిస్టర్ హాల్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని "ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్-175 పజిల్స్" అవార్డ్ అందుకున్నాడు. ఈ కార్యక్రమానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ ఘనతను సాధించేందుకు నారా దేవాన్ష్ గతేడాది చెక్ మేట్ మారథాన్ లో లాస్లో పోల్గార్ ప్రసిద్ధ చెస్ సంకలనం '5334 ప్రాబ్లమ్స్ అండ్ గేమ్స్' పుస్తకం నుంచి తీసుకున్న 175 సంక్లిష్టమైన చెక్ మేట్ పజిల్స్ ను వేగవంతంగా పరిష్కరించాడు. ఈ పజిల్స్ ఒకటి తర్వాత ఒకటి కష్టంగా మారుతూ వేగం, కచ్చితత్వం, ఆలోచనా నైపుణ్యాలను పరీక్షిస్తుంది. దేవాన్ష్ వీటన్నిటినీ అత్యంత తక్కువ సమయంలో పరిష్కరించడం ద్వారా రికార్డు సృష్టించారు. ప్రపంచ చెస్ రంగంలో అత్యుత్తమ యువ ప్రతిభావంతుల్లో ఒకరుగా దేవాన్ష్ కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించింది. ఈ విజయానికి దేవాన్ష్ అకుంఠిత శ్రమతో పాటు, తల్లి నారా బ్రాహ్మణి, తండ్రి నారా లోకేష్, కోచ్ కే. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహం అందించారు. ఈ విజయం గురించి మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "ఈ రోజు వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో దేవాన్ష్ ఈ గౌరవాన్ని అందుకోవడం ప్రత్యేకమైంది. అతని ముందుచూపు, ఆలోచనాశక్తి, ఒత్తిడిలో ప్రదర్శించిన సమయస్ఫూర్తి, చిన్న వయస్సులోనే పూర్తిగా ఆటకు అంకితం కావడం వంటి విభిన్న శైలి వల్ల ఈ విజయం సాధ్యమైంది. తండ్రిగా దేవాన్ష్ అవిశ్రాంత శ్రమని నేను దగ్గరగా చూశాను. ఈ గుర్తింపు అతని కృషికి నిజమైన బహుమతి. మేమంతా అతను సాధించిన ఈ ఘనతకు ఎంతో గర్వపడుతున్నాం" అని అన్నారు. దీంతోపాటు దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా గతంలో సొంతం చేసుకున్నాడు. 7-డిస్క్ టవర్ ఆఫ్ హనోయ్‌ను కేవలం 1 నిమిషం 43 సెకన్లలో పూర్తి చేయడం, 9 చెస్ బోర్డ్స్ పై 32 పావులను సరైన పద్ధతి ద్వారా 5 నిమిషాల్లో అమర్చడంలో ప్రపంచ రికార్డులు సాధించాడు. ఈ రోజు లండన్‌లో జరిగిన అవార్డ్స్ కార్యక్రమంలో ఆయనకు లభించిన గుర్తింపు ఆయన కుటుంబానికి, అలాగే ప్రపంచ చెస్ రంగంలో భారత్ తరపున పెరుగుతున్న ఖ్యాతికి గర్వకారణంగా నిలిచింది.

# తిరుమల నుండి యాచకులు అనధికార వ్యాపారులు తరలింపు

తిరుమల,చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 14 పల్లె వెలుగు యాచకులు, అనధికారిక వ్యాపారులు తిరుమల నుండి తరలింపుశ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రతను దృష్టిలో ఉంచుకుని యాచకులు, అనధికార వ్యాపారులను తిరుమల నుండి తరలిచేందుకు టిటిడి ముఖ్య నిఘా మరియు భద్రతాధికారి మురళీకృష? మరియు తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టీటీడీ విజిలెన్స్, హెల్త్ %డ% శానిటేషన్ మరియు తిరుమల పోలీసులసంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కళ్యాణకట్ట, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఉన్న 82 మంది యాచకులు, అనధికార వ్యాపారులను గుర్తించి కిందకు పంపించారు. అనుమానితుల వేలిముద్రలు కూడా పరిశీలించారు. స్థానిక హోటళ్లు, టీ దుకాణాలు, చిల్లర దుకాణాల యజమానులు, తిరుమలలో పని ముగించిన తర్వాత, తమ వద్ద పనిచేసే వారికి తగిన వసతిని తిరుపతిలో కల్పించాలని పోలీసులు సూచించారు. గత నెలలో కూడా ఇలాంటి డ్రైవ్‌లో 75 మందిని తరలించగా, ఇకపై కూడా నిరంతరం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు, టీటీడీ విజిలెన్స్, హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి సీతక్క

## - మంత్రి సీతక్క ఎస్పీ బైక్ పై జాతర నలు వీధుల్లో ప్రయాణించి అధికారులకు పలు సూచనలు

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14( పల్లె వెలుగు

పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ఆదివారం మేడారంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 150 కోట్లతో మేడారం అభివృద్ధికి కేటాయించగా క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను జిల్లా ఎస్పీ శబరిష్, జిల్లా కలెక్టర్ దివాకరతో కలిసి పరిశీలించారు. మేడారం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా ఎస్పీతో కలిసి బుల్లెట్ పై పర్యటించి పరిశీలించారు. జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించేందుకు బైక్ పై తిరుగుతూ ఎస్పీ, కలెక్టర్ లకు సూచనలు చేశారు. నిండు జాతర సందరరేగా భక్తుల రద్దీతో ఏర్పడే అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యేక మార్గాల ద్వారా సమస్య పరిష్కారం చేసేందుకు పోలీసు అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. జాతర సందరరేగా ప్రముఖుల రాకపోకల వల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

జాతర సమయంలో భారీగా చేరుకునే వాహనాల కదలిక, పార్కింగ్ సదుపాయాలు సమగ్ర ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర విజయవంతం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. జాతర విజయవంతానికి తన హోదాను పక్కన పెట్టి మంత్రి సీతక్క ఎస్పీ బైక్ పై జాతర నలు వీధుల్లో ప్రయాణించి అధికారులకు సూచనలు చేయడం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్న సీతక్కను మేడారం ప్రజలు అభినందిస్తున్నారు.

# బీజేపీలో జోష్

భారతీయ జనతా పార్టీ నగరంలోని రైల్వే మైదానంలో ఆదివారం నిర్వహించిన 'సారథ్యం యాత్ర' ముగింపు సభ విజయవంతమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 50 రోజులపాటు యాత్ర నిర్వహించారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు వివిధ వర్గాలతో మమేకమయ్యారు. ఈ యాత్ర ఆదివారం ముగిసింది. ఈ నేపథ్యంలో రైల్వే మైదానంలో బహిరంగసభను నిర్వహించారు. సభకు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా హాజరై శ్రేణులనుద్దేశించి మాట్లాడారు. దేశం, రాష్ట్రం అభివ ృద్ధికి ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంత అభివ ృద్ధి కోసం తెచ్చిన పరిశ్రమలు, ప్రాజెక్టుల గురించి వెల్లడించారు. రాష్ట్రాభివ ృద్ధికి ప్రధాని మోదీ నేత ృత్వం లోని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో క ృషిచేస్తున్నదని, ఇందుకు అవసరమైన నిధులను ఇస్తోందన్నారు. భవిష్యత్తులో మరింత చేయూత అందిస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు నేత ృత్వంలో రాష్ట్రం అభివ ృద్ధి పథంలో దూసుకుపోయేందుకు మోదీ ఇతోధికంగా సాయపడుతున్నారన్నారు.

**అభివ ృద్ధి పథంలో రాష్ట్రం** డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వివరించారు. స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకునేం దుకు గతంలో వాజపేయి, ఇప్పుడు మోదీ సర్కారు అందించిన సహాయా న్ని ప్రజలు గుర్తించాలని కోరారు. సుమారు రూ.11,500 కోట్ల గ్రాంట్‌ను ప్రధాని మోదీ స్టీల్‌ప్లాంటుకు అందించి ఆదుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, దేశాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించే బాధ్యత బీజేపీ తీసుకుందన్నారు. అగ్ర నాయకుల ప్రసంగాలకు పార్టీ శ్రేణుల నుంచి మంచి స్పందన వచ్చింది. అంతకుముందు పార్టీ నాయకులకు శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఓపెన్ టాప్ వాహనంపై నడ్డా, మాధవ్ తదితర నేతలు ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను సందర్శించారు. అరకు కాఫీ, ఏటికొప్పాక బొమ్మలు, కొబ్బరిపీచుతో తయారుచేసిన వస్తువులు, పొందూరు ఖాదీ ఉత్పత్తులను పరిశీలించారు. నడ్డాతో పాటు ఇతర ప్రముఖులకు జీసీసీ అధికారులు బహుమతులను అందించారు. అనంతరం వేదికపైకి చేరుకున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్‌కు రాష్ట్ర నేతలు స్వాగతం పలికారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు ఆధ్వర్యంలో జేపీ నడ్డా, మాధవ్‌లను గజమాలతో సత్కరించారు. అంతకుముందు సభా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, విష?కుమార్ రాజు, కామినేని శ్రీనివాస్, నడుకుదిటి ఈశ్వరరావు, నల్లమిల్లి రామక ృష?రెడ్డి, నియోజకవ ర్గాల ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**భారీగా హాజరైన శ్రేణులు..** సభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే సభా ప్రాంగణానికి రావడం మొదలుపెట్టారు. 11 గంటలకు ముఖ్య నాయకులు వేదికపైకి వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు సభ సాగింది. వర్షం వచ్చినా ఆటంకం లేకుండా భారీ రెయిన్ ప్రూఫ్ టెంట్లు వేశారు.

**నూరు శాతం హామీల అమలు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. సారథ్యం ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రభివ ృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. సారథ్యం పేరుతో మలి విడత యాత్ర ప్రారంభిస్తామన్నారు. జీఎస్టీ సరళీకరణతో నిత్యావసర సరకుల ధరలు తగ్గుముఖం పడుతున్నా యన్నారు. దేశం నుంచి పేదరికం తొలగేలా కేంద్రం పథకాలు రూపొందిస్తోందన్నారు. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఇచ్చి ఈ ప్రాంత ప్రజల కలను మోదీ సాకారం చేశారన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను కల్పించనున్నారన్నారు.

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ నినాదంతో విశ్వగురు స్థానానికి చేరుకోవడమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. ఐదేళ్ల వైసీపీ విధ్వం సం నుంచి బయటపడేందుకు చర్యలు చేపడుతున్నా మన్నారు. బీజేపీని సంస్థాగతంగా విస్తరించాల్సిన అవ సరం ఉందని, ఇందుకు కార్యకర్తలు బాధ్యత తీసుకోవాల న్నారు. బీజేపీ ఫ్లోర్‌లీడర్ విష? కుమార్‌రాజు మాట్లాడు తూ ఏ రాష్ట్రానికి ఇవ్వనన్ని నిధులు రాష్ట్రానికి కేంద్రం అందిస్తోందన్నారు. 2019లో ఏపీ ప్రజలు తప్పు చేసి జగన్‌ను గెలిపించడంతో ఐదేళ్లు రాష్ట్రం సర్వనాశనమైంద న్నారు. భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దే దిశగా ముం దుకు వెళుతున్నామన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కలయికతో రాష్ట్రం వికసిత్ ఏపీగా రూపాంతరం చెందుతోదన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... స్వయంగా రంగంలోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి

కోసం అనుసరించాల్సిన ప్రణాళికలపై ఆయన పార్టీ ముఖ్య నేతలతో నేడు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ఇన్‌ఛార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ చేర్చాలని, బూత్ స్థాయి నుంచి పటిష్టంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. "నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందనే భరోసాను ప్రజలకు కల్పించాలి. అభ్యర్థి ఎవరనేది ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నిర?యిస్తుంది. కానీ, అభ్యర్థి ఎవరైనా పార్టీని గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కూడా ఆయన సూచించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా సమీక్ష నిర్వహించడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో ద ృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

## కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ కు వంతపాడింది: ప్రధాని మోదీ

పార్టీ పాకిస్థాన్‌కు కొమ్ముకాసిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని మోదీ ఆరోపించారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం పెట్రేగిపోయింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, మన సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీసేలా పాకిస్థాన్ వాదనలకు కాంగ్రెస్ వంత పాడింది. మన సైన్యానికి అండగా నిలవాల్సింది పోయి, పాక్ సైన్యానికి మద్దతుగా నిలిచింది" అని ప్రధాని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారి గొంతును కాంగ్రెస్ బలోపేతం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అసోంలోని మరో ప్రాంతమైన గోలాఘాట్‌లో జరిగిన సభలో చొరబాట్ల అంశాన్ని మోదీ ప్రస్తావించారు. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు రక్షణ కల్పించిందని విమర్శించారు. దీనివల్ల అసోం జనాభా స్వరూపంలో పెను మార్పులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యతిరేక శక్తులను కాపాడటమే కాంగ్రెస్ విధానమని ఆయన ఆరోపించారు. 1962 చైనా యుద్ధం నాటి పరిస్థితులను కూడా మోదీ గుర్తుచేశారు. "అప్పటి ప్రధాని నెహ్రూ అనుసరించిన విధానాల వల్ల చైనా సైనికులు దూసుకువస్తున్నప్పుడు అసోంను, ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది. ఆనాటి నిర్లక్ష్యం మిగిల్చిన గాయాలు అసోం ప్రజల మనసుల్లో ఇంకా పచ్చిగానే ఉన్నాయి" అని మోదీ అన్నారు. అయితే, తమ బీజేపీ ప్రభుత్వం అసోంను చొరబాటుదారుల నుంచి విముక్తం చేసేందుకు కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. స్థానిక గిరిజనుల హక్కులను కాపాడేందుకు వారికి భూమి పట్టాలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివ ృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన వివరించారు.


# వంశధార ప్రాజెక్టు రూపకర్త జిల్లావాసే

### సిక్కోలు కాటన్‌గా సీఆర్‌ఎం పట్నాయక్‌కు గుర్తింపు

### మోక్షగుండం సూర్తితో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి..

### నేడు ఇంజనీర్ల దినోత్సవం

సముద్రంలో వ ృథాగా కలిసిపోతున్న వంశధార నదీ జలాలను సాంకేతిక నైపుణ్యంతో అడ్డుకట్ట వేసి.. జిల్లాను సస్యశ్యామలం చేసి సిక్కోలు కాటన్‌గా సీఆర్‌ఎం(చిక్కాలవలస రాధామోహన్) పట్నాయక్ గుర్తింపు పొందారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు ప్రజలకు తాగునీటిని అందిస్తున్న వంశధార ప్రాజెక్టు(గొట్టాబ్యారేజీ) రూపకర్త అయిన సీఆర్‌ఎం పట్నాయక్ మన జిల్లాకు చెందిన ఇంజనీరే కావడం గర్వించదగ్గ విషయం. ఇంజనీరింగ్ దిగ్గజం.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూర్తితో ప్రాజెక్టు రూపకల్పనలో ఆయన కీలకపాత్ర పోషించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో ప్రాజెక్టులు, బ్యారేజీల నిర్మాణాలకు సూచనలు అందిస్తూ.. ఎంతోమంది ఇంజనీర్లకు ఆదర్శంగా నిలిచారు. సోమవారం ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా వంశధార ప్రాజెక్టు ప్రత్యేకతలో ఆయన క ృషిని గుర్తుచేసుకుందాం. నరసన్నపేట మండలం చిక్కాలవలసకు చెందిన సీఆర్‌ఎం పట్నాయక్ వంశధార నదిపై ప్రాజెక్ట్‌ను రూపకల్పన చేసి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. 1924 అక్టోబరు 2న పర్లాకిమిడిలో జన్మించారు. విజయనగరంలో విద్యాభ్యాసం చేసి, మద్రాసు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రులయ్యారు. కొద్దికాలం తాను చదువుకున్న గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పాఠాలు చెప్పారు. తర్వాత ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఇంజనీర్ ఉద్యోగాన్ని పొంది మాంచ్‌ఖండ్‌లో పనిచేశారు. 1953లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలో ఆంధ్ర ఇంజనీరింగ్‌శాఖకు బదిలీపై వచ్చారు. మాంచ్‌ఖండ్ ప్రాజెక్ట్‌లో పట్నాయక్ పనిచేస్తున్న సమయంలో.. ప్రాజెక్ట్ ఎత్తును 50 నుంచి 25అడుగులకు దించడం అతని సూచన మేరకే జరిగింది. ఆ తర్వాత ఈయన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లో 1960-66 వరకు పనిచేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ స్థల సేకరణ సమయంలో కీలకపాత్ర పోషించారు. ఇతని ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం జిల్లాలో నీటి పారుదలకు అభివ ృద్ధికి 1966 జూన్‌లో శ్రీకాకుళం బదిలీ చేసింది. 1970లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా వంశధార ప్రాజెక్ట్(గొట్టాబ్యారేజీ)కి శంకుస్థాపన చేయించారు. అలాగే ఓనిగడ్డ ఆనకట్ట, నాగావళి కుడి కాలువ పథకం, నారాయణపురం ఆనకట్ట కుడి కాలువ పనులను స్వల్పవ్యవధిలో పూర్తిచేసి ప్రభుత్వ ప్రశంసలు అందుకున్నారు. జిల్లాలో వంశధార ప్రాజెక్ట్ జఠిల సమస్యను పరిష్కరించి ప్రాజెక్ట్‌కు వెలుగు చూపించారు. అందుకు అనుగుణంగా నూతన విధానాలతో జలాశయాల ఏర్పాటును రూపొందించి, సెంట్రల్ వాటర్ కమిషన్ నుంచి అనుమతి సాధించి వంశధార ప్రాజెక్ట్‌కు ప్రభుత్వంతో మంజూరు చేయించారు. అప్పటినుంచి వంశధార ప్రాజెక్ట్ రూపశిల్పిగా పేరొందారు. అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు సూచనల మేరకు విశాఖపట్నం సర్కిల్‌లో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న పట్నాయక్ నాగావళి, వంశధార నదుల అనుసంధానానికి ఒక పథకం తయారుచేసి ప్రభుత్వానికి అందజేశారు. దీని ఆధారంగానే నాగావళి నదిపై పలు ప్రాజెక్ట్‌ల రూపకల్పనకు అవకాశం ఏర్పడింది. అప్పటి రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి వాసిరెడ్డి క ృష?మూర్తినాయుడు సహకారంతో వివిధ సాగునీటి ప్రాజెక్ట్‌లను మంజూరు చేయించారు. నెల్లూరు సర్కిల్‌లో ఎస్‌ఈగా పనిచేస్తూ పట్నాయక్ ఉద్యోగ విరమణ చేశారు. భారత స్వర?త్సవాల్లో భాగంగా 1997లో ప్రభుత్వం స్వర?భారతి పురస్కారాన్ని ఈయనకు అందజేసింది. వంశధార సర్కిల్ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్యతోపాటు సీఆర్‌ఎం పట్నాయక్ విగ్రహాలను గతేడాది ఆవిష్కరించారు. 93ఏళ్ల వయసులో ఈయన 2017లో శ్రీకాకుళంలోని స్వగృహంలో మ ృతిచెందారు.



**ఆ రోజుల్లో...** ప్రస్తుతం బ్యారేజీ కట్టాలంటే.. ఆధునిక యంత్రాలను ఉపయోగించి సుమారు నాలుగైదేళ్లలో పూర్తిచేస్తున్నారు. కానీ మూడున్నర దశాబ్దాల కిందట చిన్నచిన్న యంత్రాలు, కూలీలు, గాడిదల సహాయంతో కేవలం ఏడేళ్లలో వంశధార నదిపై గొట్టాబ్యారేజీ నిర్మించారు. తొలుత 1954లో హిరమండలంలోని గొట్ట దగ్గర 16 టీఎంసీలు నిల్వ ఉంచేలా రిజర్వాయర్ నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. దీని ప్రకారం 32వేల ఎకరాల వ్యవసాయ భూమి, 30గ్రామాలు పూర్తిగా, 32గ్రామాలు పాక్షికంగా ముంపునకు గురికానున్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో తుంగతంపర శాస్త్రి తన 400 ఎకరాల భూమి మునిగిపోతుందనే తలంపుతో రాష్ట్రపతి వి.వి.గిరి అండతో రిజర్వాయర్ నిర్మాణానికి అడ్డంకులు వేశారు. దీంతో ప్రభుత్వం 1966లో సీఆర్‌ఎం పట్నాయక్‌కు వంశధార ప్రాజెక్టుకు నమూనాలు తయారు చేయాలని సూచించింది. రాజకీయంగా, సాంకేతిక అడ్డంకులు తొలగించేలా ఆయన రిజర్వాయర్ నిర్మాణానికి రూపకల్పన చేశారు. రిజర్వాయర్‌లో 19టీఎంసీలు నిల్వ చేయడమే కాకుండా కేవలం 10వేల ఎకరాలు మాత్రమే ముంపునకు గురయ్యాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా నది పక్కన రిజర్వాయర్ నిర్మాణానికి నాంది పలికారు. 1970లో గొట్టాబ్యారేజీకి పునాది వేసి.. 1977లో పూర్తిచేశారు. 2.90 లక్షల క్యూసెక్కుల నీటిప్రవాహం వచ్చినా తట్టుకునేలా బ్యారేజీ నిర్మించారు. అయితే 1980లో భారీ వర్షాలకు 6లక్షల క్యూసెక్కులకుపైగా వరద నీరు వచ్చినా బ్యారేజీ నిర్మాణం చెక్కుచెదరలేదంటే నిర్మాణంలో ఎలాంటి నాణ్యత పాటించారో అర్థమవుతోంది. అప్పట్లో ఆయన గొట్టాబ్యారేజీ వద్దకు వచ్చి వరద పరిస్థితిని పరిశీలించారు. తిరిగి వెళ్లేందుకు దారిలేక పక్కనే కొండలపై నుంచి నడుచుకుని నరసన్నపేట చేరుకున్నారు. ఈ సంఘటన ఆయన కార్యదీక్షకు అద్దం పడుతోంది. ప్రస్తుతం నిర్మిస్తున్న వంశధార ఫేజ్-2, స్టేజ్-2 ఆలోచన ఆయనదే. 15ఏళ్ల క్రితం ప్రకాశం బ్యారేజీలో క్లిష్టమైన సాంకేతిక సమస్యను ఈయన పరిశీలించారు. ప్రకాశం బ్యారేజీ భద్రతకు పలు సూచనలిచ్చారు. అనకాపల్లి వద్ద తాండవ ప్రాజెక్టులో సాంకేతిక సమస్యలకు ఈయన సూచనలు పరిష్కారాన్ని చూపాయి. ఇలా ఎంతోమంది యువ ఇంజనీర్లకు మెలకువలు నేర్పి ఆదర్శంగా నిలిచారు. నీటిపారుదల విభాగంలో అనేక ప్రాజెక్టులను సమగ్రంగా పరిశీలించి, వాటి లోపాలను సరిదిద్దేందుకు సాంకేతిక అంశాలపై పుస్తకాలు రచించారు. ఆయన కుమారుడు కూడా ఒడిశా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. ఆంధ్రా-ఒడిశాకు సంబంధించి వంశధార జలవివాదంలో కొడుకు వాదనను కూడా కాదని, జిల్లా ప్రగతికి ఎనలేని క ృషి చేశారు. పదవీ విరమణ చేసి ఏళ్లు గడిచినా.. ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల మరమ్మతుల విషయంలో ఈయన సూచనలు, సలహాలు తీసుకోవడం గర్వించదగ్గ విషయం.

**చూడాలని కోరికతో ..**

సీఆర్‌ఎం పట్నాయక్ 2016 ఆగస్టు 30న గొట్టాబ్యారేజీని చూడాలని.. అక్కడకు తనను తీసుకెళ్లాలని వంశధార అధికారులను కోరారు. 31న అప్పటి ఎస్‌ఈ బి.అప్పలనాయుడు ఆయనను బ్యారేజీ వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వంశధార రిజర్వాయర్ మధ్యలో శివాలయం నిర్మించాలని అధికారులకు సూచించారు. నీటిలో మునగనంత ఎత్తులో దీనిని నిర్మించి రాకపోకలకు మార్గం ఏర్పాటు చేయాలన్నారు. ముంపు గ్రామాల్లో పురాతన శివాలయాన్ని గుర్తించి రిజర్వాయర్ నీటి మధ్యలో ఏర్పాటు చేస్తే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివ ృద్ధి చెందుతుందని తెలిపారు. 93 ఏళ్ల వయసులో కూడా గొట్టాబ్యారేజీ అభివృద్ధికి పాటు పడటం ఆయనలో నిబద్ధతకు నిదర్శనం.

## గుంటూరు జలమయం

### నీట మునిగిన రోడ్లు, కాలనీలు

### రైల్వేస్టేషన్‌లోకీ నీరు.. రైళ్లు ఆలస్యం





వరుసగా రెండో రోజూ(ఆదివారం) గుంటూరులో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3.30 నుంచి సుమారు గంటన్నరపాటు కుండపోతగా వాన కురవడంతో నగరమంతా నీట మునిగింది. శనివారం కురిసిన భారీ వర్షానికే చాలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఆదివారం కూడా కుండపోతగా వర్షం కురవడంతో జనజీవనంపై మరింత ప్రభావం పడింది. ప్రధాన రహదారులతో పాటు కాలనీలు నీట మునిగాయి. సెల్లార్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లోకి డ్రెయిన్లలోని నీరు ఉధ ృతంగా ప్రవహించడంతో కార్లు, ద్విచక్ర వాహనాలు నీట మునిగాయి. బ్రాడీపేట, లక్ష్మీపురం ప్రాంతాల్లో చెట్లు కూలి కార్లపై పడ్డాయి. కంకరగుంట, మూడొంతెనల ఆర్‌యూబీల కింద భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గుంటూరు రైల్వేస్టేషన్‌లోకి కూడా వరద నీరు చేరడంతో కొన్ని రైళ్లను ఆలస్యంగా నడిపారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, మెడికల్ కాలేజ్, జీజీహెచ్, కలెక్టర్ నివాసంలోకి కూడా వరదనీరు ప్రవహించింది. వర్షం ఆగిన తర్వాత ఒక్కసారిగా వాహన చోదకులు రోడ్లపైకి రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది.

## మొదలైన నైరుతి నిష్క్రమణ

ఈ ఏడాది అంచనాలకు మించి వర్షాన్ని ఇచ్చిన నైరుతి రుతుపవనాలు ఆదివారం పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల నుంచి నిష్క్రమించాయి. సాధారణంగా సెప్టెంబరు 17న ఆ ప్రాంతం నుంచి నిష్క్రమించాల్సి ఉంది. అక్కడ అధికపీడనం ఏర్పడడం, గడచిన ఐదు రోజుల నుంచి అక్కడ వర్షాలు లేకపోవడం, గాలిలో తేమ శాతం తగ్గడం తదితరాలను పరిగణనలోకి తీసుకొని 3 రోజులు ముందే నిష్క్రమించాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. గతేడాది సెప్టెంబరు 23న రుతుపవనాలు నిష్క్రమణ ప్రారంభమై అక్టోబరు 15 నాటికి దేశం నుంచి పూర్తిగా వైదొలిగాయి. 2015లో సెప్టెంబరు 4న, 2016లో సెప్టెంబరు 15న నిష్క్రమణ ప్రారంభమైంది. ఈ ఏడాది మే 24న కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు.. జూన్ 29వ తేదీకల్లా దేశవ్యాప్తంగా విస్తరించాయి. నాలుగు నెలల రుతుపవనాల సీజన్‌లో భాగంగా జూన్ 1 నుంచి సెప్టెంబరు 14 వరకు 790.1 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 846.4 మి.మీ.(7 శాతం ఎక్కువ) వర్షపాతం నమోదైంది.

**నేడు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఆదివారం పశ్చిమ వాయవ్యంగా పయనించి ఉత్తర తెలంగాణ, విదర్భ పరిసరాల్లో కేంద్రీక ృతమై ఉంది. దీని ప్రభావంతో ఆదివారం కోస్తాలో పలుచోట్ల, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు, మధ్యకోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి. మరోవైపు ఆదివారం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. కొన్ని మోడళ్ల మేరకు ఇది 20వ తేదీకి అల్పపీడనంగా మారనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## కొండపల్లి సీమలోకాకతీయం

కాకతీయుల మూలం ఎక్కడుంది? ఓరుగల్లు కేంద్రంగా తిరుగులేని పాలన సాగించిన రుద్రదేవుడు, గణపతి దేవుడు, రుద్రమదేవి, ప్రతాపరుద్ర వంటి పరాక్రముల పూర్వీకుల అడుగు జాడలు ఎక్కడ మొదలయ్యాయి? కాకతీయులకు ఆదిగా నిర్ధారించిన 'కాకతీయ గుండన' ఎక్కడివాడు? ఈ ప్రశ్నలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి. ఇటీవల లభించిన రాగి ఫలకాలపై లిఖించిన శాసనాలు, వాటిని పరిశోధించిన చరిత్రకారులు... దీనికి సమాధానం కనుగొన్నారు. విజయవాడ సమీపంలోని కొండపల్లి ప్రాంతంలోని 'కాకర్తి' అనే గ్రామంలోనే 'కాకతీయ గుండన' మూలాలు ఉన్నట్లు నిర్ధారించారు. ఇటీవల తెలంగాణలోని నేలకొండపల్లిలో బయటపడిన రాగిఫలకాల శాసనాలను విశ్లేషించి ఈ నిర్ధారణకు వచ్చారు. అయితే... 'కాకర్తి' పేరుతో ప్రస్తుతం ఈ ప్రాంతంలో గ్రామమేదీ లేదు. కాలక్రమంలో దాని పేరు మారి ఉండొచ్చు. లేదా...

ఏదైనా కారణాలవల్ల ఆ గ్రామం కాలగర్భంలో కలిసిపోయి ఉండొచ్చుననే అనుమానాలున్నాయి. ఇప్పుడు చరిత్రకారులు 'కాకర్తి' క్షేత్రస్థాయిలో గుర్తించడంపైనా ద ృష్టి సారించారు. ఒకప్పుడు 'కొండపల్లి సీమ'లో భాగమైన నందిగామ మండలం మాగల్లు సమీపంలో కాకర్తి (కాకతిపురం, కాకర్త్యపురం) గ్రామం ఉండొచ్చునని పురావస్తు శాస్త్రవేత్త, స్థపతి ఈమని శివనాగిరెడ్డి తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal

printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1

EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com